ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 106, పేజీలు : 10+6 వెల : 6.50

**ఆర్జేడి ఎమ్మెల్యే, ఎంపి ఇళ్లలో సిబిఐ సోదాలు** 13లో

**బెంగాల్‌ను త్యాగం చేస్తే కాంగ్రెస్‌కు మద్దతు: మమత**

## జూన్ 15 లోగా ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

### -మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,మే16, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్‌ల కోసం దరఖాస్తులన్నింటిని పరిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు అందిన అభ్యర్థనలన్నింటిని పరిశీలిస్తున్నామన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు అందివ్వాలనే ఉద్దేశానికి అనుగుణంగా కరెంటు కనెక్షనులను జూన్ 15లోగా మంజూరు చేస్తామన్నారు. ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంగళవారం ఇంధనశాఖ నుంచి విడుదలైన ప్రకటనలో సీఎం జగన్ తీసుకుంటున్న పకడ్బంది చర్యలతో రైతులకు వ్యవసాయానికి పగటిపూట విద్యుత్తును తొమ్మిది గంటలపాటు నిరాటకంగా అందిస్తోందన్నారు. రైతులకు పగటిపూటఅందించే విద్యుత్తు విషయంలో ఇబ్బందులుండకూడదన్నారు. ≫2



## వడగాడ్పులతో విలవిల

### నిప్పుల కొలిమిలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

48⁰లకు చేరిన ఉష్ణోగ్రతలు
వడదెబ్బకు ఎపిలో ఆరుగురు, తెలంగాణలో ముగ్గురు మృతి
పోలవరంలో వంద ఎకరాల్లో వరికుప్పలకు మంటలు
మరో 3 రోజులు ఇదే పరిస్థితి

**న్యూస్‌నెట్ వర్క్ / ప్రభాతవార్త**

వాయువ్య భారతదేశం నుంచి వీస్తున్న ఉష్ణగాలుల ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు స్థాయిని మించి గరిష్టానికి చేరుకున్నాయి. ఏకంగా 45 నుంచి 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు రోడ్లపైకి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర తీరంలోని ప్రాంతాల్లో తేమతో కూడిన వాతావరణం కొనసాగడంతో ఉక్కపోతలు అధికంగాఉన్నాయి. రాత్రివేళల ఉష్ణోగ్రత్లల్లో కూడా స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్రప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తెలంగాణలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ ప్రాంతాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంది. మంచిర్యాలలో ≫2



## నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

### జూన్ 4న కేరళలోకి ప్రవేశం?

ఈ యేడు సగటున సాధారణ వర్షపాతమే
సీజన్ ద్వితీయార్థంలో 67% వర్షపాతం ఉండొచ్చని అంచనా
కొన్నిచోట్ల అధిక వర్షపాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కేరళలోకి కొంచెం ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. జూన్ 4వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించింది. సాధారణంగా ఏటా జూన్ 1నకేరళలోకి రుతుపవనాలుప్రవేశిస్తాయి. ఈఏడాది మాత్రం కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్1న కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ≫2

# ప్రతి అడుగులోనూ మంచి చేస్తున్నాం



మంగళవారం బాపట్ల జిల్లా నిజాంపట్నంలో 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' సాయం లబ్దిదారుల ఖాతాల్లో జమచేసిన సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి

వైఎస్సార్ మత్స్యకార భరోసా సభలో సిఎం జగన్
ఐదో విడత నిధులు విడుదల
చంద్రబాబు అంటే గుర్తుకొచ్చేది వెన్నుపోటే

**గుంటూరు- ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష నేత చంద్రబాబు పొత్తులు, ఎత్తులు,కుయుక్తులనే నమ్ముకున్నారని, ఆయనకు ఒంటరిగా 175 స్థానాల్లో పోటీ చేసే దమ్ములేదని సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉంటే అమరావతి, అధికారంపోతే జూబ్లీహిల్స్‌లో ఉంటారన్నారు. ఎపిలో దోచుకుని హైదరాబాద్‌లో ఉండటం వీరిపని అని విమర్శించారు. ఎపిలోనే నా శాశ్వత నివాసం ఉంది.. ప్రతిపక్షంలో ఉన్నపుడే తాడేపల్లిలో ఇళ్లుకట్టుకుని ఉంటున్నానని ఆయన గుర్తుచేశారు. ప్రధానులు, రాష్ట్రపతులను చేశానన్న పెద్ద మనిషి, ఒంటరిగా బరిలోకి దిగే దమ్ముందా? అని సవాలు విసిరారు. 175 స్థానాల్లో పోటీ చేసే సత్తా చంద్రబాబుకు లేదని, ఆయనకు మైదానాల్లో సభలు పెట్టే ధైర్యం కూడా లేదన్నారు. చంద్రబాబు, ఆయన పార్టీ వెంటిలేటర్‌పై ఉందని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్లు ప్రజలకు మంచి చేయగలరా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా నిజాంపట్నం వేదికగా ఐదో విడత వైఎస్సార్ మత్స్యకార భరోసా నిధులను సిఎం జగన్ విడుదల చేశారు. కంప్యూటర్‌లో బటన్ నొక్కి 1,23,519 మత్స్యకార కుటుంబాల ఖాతాల్లో రూ.231 కోట్లు జమచేశారు. నిజాంపట్నం బహిరంగ సభలో సిఎం జగన్ ప్రజల నుద్దేశించి మాట్లాడారు. దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం నిజాంపట్నం నుంచి చేస్తున్నామన్నారు. చేపల వేట నిషేధ సమయంలో సముద్రాన్నే నమ్ముకున్న మత్స్యకార అన్నదమ్ముల కుటుంబాలన్నింటికీ కూడా ఎలాంటి ఇబ్బంది రాకూడదని, వారికి అన్నిరకాలుగా తోడుగా ఉండాలని, సముద్రానికి వెళ్లే పరిస్థితి వారికి ఉండదు కాబట్టి ≫2



## నిరుద్యోగ రహితం చేయడమే ప్రధాని లక్ష్యం

### కేంద్రమంత్రి కౌశల్ కిశోర్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో నిరుద్యోగంలేకుండా చేయాలనే లక్ష్యంతోనే ప్రధాని నరేంద్రమోడీ సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి కౌశల్ కిశోర్ అన్నారు. విజయవాడ రైల్వే డీఆర్ఎం కార్యాలయంలో 5వ రోజ్‌గార్(జాబ్) మేళాకు ముఖ్యఅతిధి ఆయన హాజరయ్యారు. విజయవాడ డివిజన్ పరిధిలో వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో 300మందికి నియామక పత్రాలు కౌశల్ కిశోర్ అందజేసారు. రోజ్‌గార్ కింద దేశ వ్యాప్తంగా 10లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారన్నారు. అందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక నియామక పత్రాలు అందజేస్తున్నారన్నారు. రోజ్‌గార్‌మేళాలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా నియమితులైన సుమారు 71,000 మంది యువతకు ఆన్‌లైన్ ద్వారా నియామక పత్రాలు ఇచ్చారని తెలిపారు. ఆత్మనిర్భర భారతదేశాన్ని తయారు చేయడమే లక్ష్యం అన్నారు. 5కోట్ల మందికి గృహనిర్మాణం చేయడం, ప్రతి ఇంటికి నీటి వసతి ఉండేలా పైప్ లైన్లు వేయడం లక్ష్యంగా వెల్లడించారు. నియామక పత్రాలు తీసుకునే వాళ్ళు మాదక ద్రవ్యాలు తీసుకోకుండా సంబరాలు చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళ 45 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ≫2



# ప్రతి అడుగులోనూ మంచి చేస్తున్నాం



మంగళవారం నిజాంపట్నంలో జరిగిన మత్స్యకార భరోసా సభలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

≫ వారి కోసం మంచి ఆలోచన చేసి వైఎస్సార్ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నాలుగేళ్లు గడవక ముందే వరుసగా ఇవాళ ఇచ్చే ఈ సొమ్ముతో ప్రతి మత్స్యకార కుటుంబానికి కేవలం మత్స్యకార భరోసా కార్యక్రమం ద్వారా రూ.50వేలు వారి చేతిలోపెట్టామన్నారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలోకి వెళ్లేపరిస్థితి ఉండదని, వేట నిషేధ సమయ పరిస్థితుల్లో ఎవరూ ఇబ్బందిపడకూడదని, ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఇస్తున్నామన్నారు.. ఇవాళ అదే కార్యక్రమంలో భాగంగా 1,23,519 మంది మత్స్యకార సోదరులకు, ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.123 కోట్లు వారి ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు.

**ఇప్పటి వరకు గంగపుత్రులకు రూ.538 కోట్ల సాయం:** ఇవాళ జమ చేస్తున్న ఈ రూ.123 కోట్లతో కలుపుకుని ఇప్పటి వరకు కేవలం ఒక్కపథకానికి రూ.538 కోట్లు నేరుగా వారి ఖతాల్లోకే జమ చేశామని అన్నారు. కడలిని నమ్ముకున్న కుటుంబాల కోసం ఇంతమంచి కార్యక్రమం దేవుడి దయతో ఈ రోజు మీ బిడ్డ చేయగలుగుతున్నాడని అన్నారు. ఇంత మంచి అవకాశం నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటానని అన్నారు.

**మత్స్యకార భరోసా నాడు-నేడు తేడా:** గతంలో కేవలం రూ.4వేలు ముష్టివేసినట్టు ఇస్తూ..దాన్ని కూడ కొద్దిమందికే ఇవ్వటంతోపాటు ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి ఉండేదని సిఎం జగన్ అన్నారు. నేడు ఎలా ఉందోగమనించాలని కోరుతున్నానని అన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు చేసినసాయం కేవలం రూ.104కోట్లు అది సగటున 60వేల మంది మత్స్యకారులకు ఇస్తే..ఈరోజు మీ బిడ్డ ప్రభుత్వం 1.23లక్షల మందికి ఇస్తోందని అన్నారు. అప్పుడిచ్చిన రూ.4వేలకు ఇప్పుడిస్తున్నరూ.10వేలకుతేడా మీరే చూడండి అని అన్నారు. అప్పుడు చంద్రబాబు హయాంలో ఐదేళ్లకు రూ.104 కోట్లు ఇస్తుంటే. ఇపుడు ఏడాదికేరేళ్ల రూ.123 కోట్లు ఇస్తున్నామని తెలిపారు.

**బాబు పరిపాలనలో పరిహాసం:** గతంలో చంద్రబాబు హయాంలో సముద్రంలో వేటకువెళ్లిన మత్స్యకారులు ఎవరైనా ప్రమాదవశాత్తూ చనిపోతే వారి కుటుంబానికి పేరుకు రూ.5లక్షలు ఇస్తామని చెప్పే వారని, అది ఎప్పుడందే దురదృష్టవశాత్తూ సముద్రంలో గల్లంతైన ఆ మత్స్యకార సోదరుడి మృతదేహం కన్పిస్తే తప్ప పరిహారం ఇవ్వని పరిస్థితి అన్నారు. కానీ ఈరోజున వైయస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఎక్కడ ప్రమాదం వచ్చినా కుటుంబం తల్లడిల్లకూడదని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉం దన్న ఉద్దేశ్యంతో ఆ కుటుంబాలకు తోడుగా ఉండేందుకు పరిహారాన్ని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని కాకుండా, దుర్ఘటన జరిగిన వారం రోజుల్లోపు రూ.5లక్షలు ఇస్తున్నాం, ఆరు నెలలు తిరక్కముందే మరో రూ.5లక్షలు కలిసి రూ.10లక్షలు ఇస్తున్నామన్నారు. ఇలా ప్రతి మత్స్యకార కుటుంబాన్ని ఆదుకుంటూ ఇప్పటి వరకు ఈ ఒక్క దానికే రూ.13.50 కోట్లు ఖర్చుపెట్టామని సిఎం జగన్ వివరించారు.

**రూ.400 కోట్లతో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్:** పక్కనే నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ రూ.400 కోట్లతో పనులు వాయువేగంతో జరుగుతున్నాయని సిఎం జగన్ తెలిపారు. ఎక్కడెక్కడికో పోవాల్సిన అవసరం లేకుండా మనబోట్లతో మనం ఇక్కడే వ్యాపారం చేసుకునే పరిస్థితుల్లోకి ఆలోచనలు ఎపుడూ జరగలే దన్నారు. ఇవాళ అలాంటి వాటిపై ఏంచేస్తే ఈపరిస్థితులు మారుతాయని మనసు పెట్టి ఆలోచన చేశామని అన్నారు.

**రూ.16వేల కోట్లతో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు:** సముద్రంలో వేటకువేటకు వెళ్లే మత్స్యకారులకు అందరికీ మంచి జరగాలని , ఈ సమస్యలన్నింటికీ కూడ శాశ్వత పరిష్కారం చూపాలని ఇవాళ రాష్ట్రంలో ఎప్పుడు కనీవిని ఎరుగని విధంగా ఇవాళ్ల ప్రపంచస్థాయిలో 4 కొత్తపోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. వీటి కోసం రూ.16వేల కోట్లు ఖర్చుపెడుతున్నట్లు సిఎం తెలిపారు. అందులోకేవలం 10 ఫిషింగ్ హార్బర్లకు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లకు మాత్రమే చూసుకుంటే రూ.3,800 కోట్లు ఖర్చుచేసి మత్స్యకార కుటుంబాలకు మంచి జరగాలని తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్నామన్నారు.

**నైపుణ్యం కోసం ఫిషరీస్ యూనివర్శిటీ:** మన మత్స్యకారులందరూ ఇక్కడే ఫిషింగ్ హార్బర్లువస్తున్నాయని ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు రాబోతున్నాయని తెలిపారు. ఉన్న 6పోర్టులకు అదనంగా మరో 4 పోర్టులు కొత్తగా వస్తున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో మన వాళ్లకు చదువులు నేర్పాలని, మన మత్స్యకారుల నైపుణ్యాలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా వారి నైపుణ్యాన్ని మత్స్యకార కుటుంబాలకు మెరుగైన జీతాలతో ఈ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లలో ఉపాధి లభించేటట్లు కాకుండా , వాళ్ల స్వయం, ఉపాధితో బోటులు కొనుగోలుచేసి అదుగులు ముందుకు వేయగలుగుతారని అన్నారు. విశ్లం దరికీ శాశ్వతంగా మంచి జరగాలని ఫిషరీస్ యూనివర్శిటీ నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు.

**ఆక్వా పార్కుకు శంకుస్థాపన:** ఆక్వా కల్చర్ అభివృద్ధిలో భాగంగా ఇక్కడ నుంచి 5 కి.మీ దూరంలో దిండి గ్రామం, వలసవారి పాలెంలో 280 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి రూ.185 కోట్లు ఖర్చుచేస్తూ ఆక్వాపార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు.దీనివల్ల ఆక్వా రైతులకు నాణ్యమైన ఫీడ్, సీడ్అందించటం జరుగుతుందన్నారు.



మంగళవారం నిజాంపట్నంలో అక్వా పార్కుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు

## నిరుద్యోగ రహితం చేయడమే ప్రధాని లక్ష్యం

≫ ఈ సంకల్పానికి మద్దతిస్తూ కేంద్ర ప్రభుత్వ విభాగాలు ప్రభుత్వరంగ సంస్థలలో నియామకాలు చేసారని తెలిపారు.ఉపాధి కల్పనకు ఉన్నత ప్రాధాన్యతను ఇవ్వాలనదే ప్రధాని నరేంద్రమోడీ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు.భవిష్యత్తులో ఉద్యోగకల్పనకు ఈ ఉద్యోగ మేళా ఆదర్శ కార్యక్రమంగా నిలుస్తుం దన్నారు. దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావడానికి ఇదొక మంచి అవకాశంగా తెలిపారు.విబిన్న ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా నియమితులైన వారు ఆన్‌లైన్ ఓరిమెంటేషన్ కోర్సు కర్మయోగి ప్రారంభ్ ద్వారా శిక్షణ తీసుకుని వస్తారని తెలిపారు.భారత దేశాన్ని మరింతగా ప్రగతి దిశలో ముందుకు తీసుకుని వెళ్ళేందు నరేంద్రమోడీ స్థిరచిత్తంతో ఆయన పనిచేస్తున్నారన్నారు.భారత్ ప్రధాని మోడీ ఉండటం ప్రతి ఒక్కరికి గర్వకారణమన్నారు.ప్రపంచదేశాల్లో భారత్ ఇప్పుడు శాస్త్ర సాంకేతికరంగాల్లో అగ్రదేశాల పాటుగా నిలిచిందన్నారు.పేదలకు,మధ్యతరగతి వర్గాలకు మోడీ అనేక పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలన్ని ప్రధాని నరేంద్రమోడీ ఏర్పాటు చేసినవన్నారు.దేశాన్నిపూర్తిగా సమర్ధవంతంగా,నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దాలన్నదే ప్రధాని లక్ష్యమన్నారు.



ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటి వద్ద సీబీఐ అధికారులు

## వైఎస్ అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

**పులివెందుల, మే 15, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసుకు సంబంధించి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మరోమారు సీబీఐ అధికారులు నోటీసులు జారీచేశారు. మంగళవారం హైదరాబాదులోని సీబీఐ కార్యాలయానికి హాజరు కావాలని ఇదివరకే నోటీసులు జారీచేశారు. కానీ వైఎస్ అవినాష్‌రెడ్డి నాలుగురోజుల వరకు పలు కార్యక్రమాలు ఉన్నాయని, తరువాత హాజరవుతానని సీబీఐకి తెలపడంతో మోమారు మంగళవారం మధ్యాహ్నం సీబీఐ అధికాఉలు పులివెందులలోని వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. అవినాష్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి డ్రైవరు నాగ రాజుకు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసులో ఈనెల 19న మధ్యాహ్నం 3.00గంటలకు హైదరాబాదులోని సీబీఐ కార్యాలయానికి హాజరు కావాలని తెలిపారు.

## యువగళం సందర్బంగా భూమా అఖిల ప్రియ, ఏవి వర్గాల మధ్య ఘర్షణ

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త:** నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా నంద్యాల నియోజకవర్గానికి ప్రారంభమై అందరు ఘనస్వాగతం పలికారు. కొన్ని మీటర్ల దూరం రాగానే భూమా అఖీల ప్రియ, ఏవి సుబ్బారెడ్డి వర్గాల మధ్య ఘర్షణ వాతవరణం చోటుచేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు బాహాబాహీగా తపడ్డారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈఘర్షణలో ఏవి సుబ్బారెడ్డిపై కొందరు వ్యక్తులు దాడిచేశారు. చొక్కా చీనిగిపోయి పోలీసులు జోక్యంచేసుకొని ఏవి సుబ్బారెడ్డిని ఆప్రాంతం నుంచి కారులో తరలించారు. పట్టణంలో టిడిపి పార్టీ బలోపేతానికి నారా లోకేష్ ప్రయత్నం చేస్తున్నప్పటికి స్థానిక నాయకుల మధ్య ఐకమత్యం లేకపోవడంతో బుధవారం జరిగే పాదయాత్రలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 31నుంచి రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, మే 16:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈనెల 31వ తేదీ అమెరికా పర్యటనకువెళుతున్నారు. పదిరోజులపాటు ఆయన అక్కడే ఉంటారు. జూన్‌నాల్గవ తేదీ న్యూయార్క్‌లోని మ్యాడిసన్ స్క్వేర్‌గార్డెన్‌లో జరిగే ర్యాలీలో సుమారు ఐదువేల మంది ఎన్ఆర్ఐలు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది. రాహుల్ తన పర్యటనలో వాషింగ్టన్, కాలిఫోర్నియాలో జరిగే ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొంటారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ప్రసంగిస్తారు. అలాగే పలువురు రాజకీయ నేతలు పారిశ్రామికవేత్తలను కలుసుకుంటారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్22న అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అద్యక్షుడు జోబైడెన్ ప్రథమ మహిళ జిల్ బైడెన్‌లు శ్వేతసౌధంలో ఇచ్చే విందులో కూడా పాల్గొంటారు. ప్రధాని పర్యటనకు కొన్ని రోజులముందు రాహుల్ అమెరికాకు వెళుతుండటం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.

## అమెరికాలో మళ్లీ కాల్పుల మోత..
## ముగ్గురు మృతి..ఇద్దరు పోలీసులకు గాయాలు

**వాషింగ్టన్, మే 16:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, తొమ్మిది మందికిగాయాలయ్యాయి. ఇందులో ఇద్దరు పోలీసులున్నారు. ఈ ఘటన న్యూ మెక్సికో పట్టణం లోని పాఠశాలలో జరిగింది. కాల్పులు జరిగిన వ్యక్తిని సంఘటనా స్థలంలోనే పోలీసులు కాల్చిచంపారు. వాయువ్య న్యూ మెక్సికోలో సోమవారం నాడు భయంకరమైన కాల్పులు జరిగాయి.ఈ ఘటనలో కనీసం ముగ్గురు మరణించారు. ఈ దాడిలో ప్రజలే కాకుండా పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ఇంతలో పోలీసులు వెంటనే మేల్కొని నేరస్థుడిని కాల్చి చంపారు. దాదాపు 50వేల మంది జనాభా ఉన్న ఫార్మింగ్‌టన్‌లో ఉదయం 11 గంటల ప్రాంతంలో సాయుధుడు కాల్పులు జరిపాడు. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కాల్పులుజరిపిన నిందితుడిని హతమార్చారు. ఈ దాడిలో ఓ పోలీస్ అధికారి సహా ఇద్దరు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరంతా క్షేమంగా ఉన్నారని న్యూమెక్సికో పోలీసులు తెలిపారు. అనుమానిత దుండగుడు ఎవరనేది తెలియరాలేదు. కాల్పులకు కారణం ఏంటో ఇంత వరకు తెలియరాలేదు. కాల్పుల్లో పోలీసులు ఇంకా మరణించిన లేదా గాయపడిన వారి పేర్లు తెలియలేదు. కాల్పులకు గల కారణాల గురించి ఇంకా వివరాలు అందుబాటులో లేవు. దాడి గురించి స్కూల్ టీచర్ నిక్ అక్సిన్స్ మాట్లాడుతూ, దాడి జరిగిన ప్రదేశం స్కూల్ ఉన్న ప్రాంతమని చెప్పారు. ఇది అపార్ట్‌మెంట్‌లతో సహా జనసాంద్రత కలిగిన ప్రాంతం అని ఆయన తెలియచేశారు. ఫార్మింగ్టన్ నగరం న్యూ మెక్సికో, కొలరాడో, ఉటా, అరిజోనా సరిహద్దులో ఉంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 847435
2nd Prize Rs.7000/- 81741
3rd Prize Rs.3500/-
25824 26349 30108 38047 42868
50556 67993 76170 77987 89254
4th Prize Rs.200/-
0458 2453 2697 5563 5676 5765 5780
6749 7055 8468
5th Prize Rs.100/-
0256 0343 0427 0970 3802 3849 7457
8716 8835 9519
6th Prize Rs.50/-
0195 1546 2547 4307 5863 6949 9150
0307 1561 2674 4363 5905 6968 9163
0395 1624 2718 4540 5932 7133 9333
0574 1731 2904 4699 5957 7140 9450
0583 1796 2982 4728 6034 7340 9489
0666 1802 3087 4995 6104 7378 9528
0714 2072 3112 5096 6300 7748 9562
0747 2088 3285 5375 6372 7802 9601
0758 2109 3427 5541 6387 7914 9668
0875 2211 3451 5565 6407 7960 9675
0974 2298 3860 5575 6421 8096
0977 2412 3923 5647 6432 8444
1230 2457 3941 5721 6643 8450
1323 2481 4257 5737 6715 8900
1443 2504 4295 5810 6938 9112

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 512756
2nd Prize Rs.7000/- 11396
3rd Prize Rs.3500/-
06814 23215 33436 58993 61086
75616 76895 77283 85104 92989
4th Prize Rs.200/-
0778 1964 2410 3566 5569 5733 6662
7033 8225 8524
5th Prize Rs.100/-
2141 2960 3413 5614 6152 7674 8004
8079 8440 8475
6th Prize Rs.50/-
0336 1405 3143 4690 6220 7407 9291
0456 1508 3145 4744 6384 7422 9365
0492 1775 3189 4981 6479 7444 9505
0643 1821 3259 5137 6504 7726 9584
0667 2073 3431 5293 6713 8035 9635
0824 2292 3440 5300 6755 8255 9692
0870 2420 3650 5686 6942 8326 9699
0874 2459 4207 5751 6987 8348 9752
0943 2815 4227 5816 7175 8596 9756
1020 2849 4272 5846 7176 8690 9846
1049 2873 4282 5936 7231 8922
1116 2975 4335 5991 7329 8949
1144 2997 4380 6017 7355 9064
1291 3029 4400 6034 7365 9086
1375 3137 4606 6054 7373 9265

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:16/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 267182
2nd Prize Rs.7000/- 85455
3rd Prize Rs.3500/-
07482 26987 28498 30299 47925
55141 76707 76972 81370 82292
4th Prize Rs.200/-
0020 0203 0379 1810 2341 4596 4677
4952 7593 7995
5th Prize Rs.100/-
0060 0682 1746 2654 2811 4569 4761
7665 7708 8239
6th Prize Rs.50/-
0025 0997 2314 3614 5453 6741 8792
0052 1181 2344 3743 5592 6860 8950
0089 1206 2432 3803 5607 6988 9026
0145 1392 2451 4380 5650 7113 9195
0167 1530 2452 4425 5774 7322 9221
0240 1612 2532 4699 5926 7514 9244
0262 1683 2564 4713 6001 7528 9422
0304 1843 2578 4758 6111 7540 9453
0315 1867 2586 4918 6309 7784 9607
0348 1892 2699 5041 6421 8062 9861
0456 2009 3049 5084 6487 8145
0513 2046 3142 5087 6612 8270
0701 2050 3263 5212 6643 8422
0746 2109 3532 5259 6686 8549
0868 2234 3613 5383 6705 8615

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 518785
2nd Prize Rs.7000/- 08930
3rd Prize Rs.3500/-
16464 17206 25305 47485 50005
59629 66712 69768 85121 89630
4th Prize Rs.200/-
1774 3355 6443 6820 7394 7608 7780
8057 8401 9242
5th Prize Rs.100/-
0504 0988 1704 3548 5007 5036 5875
6771 7034 7261
6th Prize Rs.50/-
0037 1390 2745 5003 6293 7859 9174
0042 1497 2778 5177 6297 7885 9201
0121 1543 2819 5383 6361 7910 9306
0210 1567 2880 5420 6397 7956 9357
0294 1763 2950 5449 6420 8205 9391
0339 1815 3327 5497 6589 8252 9591
0485 1901 3626 5512 6713 8374 9615
0794 2029 3687 5520 6890 8404 9650
0836 2164 3750 5582 6937 8545 9673
0881 2320 3926 5652 6979 8576 9952
1002 2343 4010 5852 6997 8591
1084 2434 4036 5872 7186 8660
1088 2645 4228 5944 7187 9070
1182 2732 4498 6078 7532 9097
1287 2733 4734 6280 7815 9107

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 614999
2nd Prize Rs.7000/- 61755
3rd Prize Rs.3500/-
15946 17390 23294 25642 36985
54785 55688 62179 95846 97763
4th Prize Rs.200/-
0782 0807 1624 1940 2846 4853 5249
5790 6101 9790
5th Prize Rs.100/-
1054 1545 1595 2847 4210 4992 5262
9014 9074 9269
6th Prize Rs.50/-
0149 1862 3051 4355 5591 7550 9077
0232 1902 3142 4377 5673 7631 9142
0344 1983 3164 4441 5815 7851 9145
0587 2116 3211 4693 5932 7973 9403
0683 2143 3221 4842 6058 8010 9452
0740 2195 3379 4928 6201 8112 9576
1059 2324 3489 4969 6220 8308 9655
1076 2387 3500 5141 6290 8390 9769
1174 2447 3843 5219 6376 8466 9802
1189 2516 3897 5251 6558 8472 9808
1235 2578 4139 5352 6706 8536
1407 2708 4160 5480 6771 8678
1444 2804 4183 5505 6907 8695
1706 2884 4213 5509 6986 8829
1804 2925 4352 5542 7064 8897

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 822528
2nd Prize Rs.7000/- 95270
3rd Prize Rs.3500/-
29664 30777 35833 40393 42011
71693 86072 87685 94295 97515
4th Prize Rs.200/-
1644 2893 3673 3761 4382 4686 5121
7493 7818 9970
5th Prize Rs.100/-
0369 2176 2614 5918 6115 7553 8205
9340 9679 9742
6th Prize Rs.50/-
0068 1495 3144 4984 6034 7613 8736
0165 1621 3243 5003 6188 7664 8961
0180 1679 3260 5084 6234 7674 9001
0258 1776 3575 5282 6252 7745 9090
0271 1806 3604 5374 6455 7792 9208
0281 1997 4064 5415 6646 7799 9291
0338 2086 4269 5477 6779 7828 9327
0444 2242 4354 5604 6906 7856 9352
0536 2368 4484 5683 6945 7959 9672
0990 2451 4517 5723 6962 8139 9868
1023 2510 4611 5735 7109 8158
1076 2742 4621 5749 7129 8403
1087 2753 4634 5859 7312 8432
1138 3036 4779 5872 7416 8660
1160 3108 4876 5897 7471 8734

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 441981
2nd Prize Rs.7000/- 45179
3rd Prize Rs.3500/-
05601 13824 17536 19869 32997
38531 42805 57170 62026 72904
4th Prize Rs.200/-
0524 1057 2796 2893 5070 5225 5504
8571 8979 9025
5th Prize Rs.100/-
0393 0676 1013 2259 4348 5250 5277
6798 9414 9590
6th Prize Rs.50/-
0462 1415 3609 5296 6383 8371 9530
0500 1499 3646 5322 6427 8397 9556
0587 1920 3697 5383 6474 8453 9674
0664 1973 3982 5389 6498 8513 9735
0717 2232 4007 5497 6517 8763 9762
0726 2256 4126 5540 7066 8787 9901
0925 2304 4385 5617 7122 8833 9919
1052 2432 4393 5655 7175 8844 9938
1063 2534 4438 5723 7185 9102 9968
1090 2817 4443 5862 7295 9105 9969
1137 2988 4575 5866 7346 9129
1225 3229 4598 5888 7374 9131
1243 3353 4761 6038 7393 9190
1272 3387 4833 6223 8021 9337
1309 3547 5054 6373 8149 9474

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 235101
2nd Prize Rs.7000/- 55221
3rd Prize Rs.3500/-
01954 31477 53351 53593 67875
74697 78295 80868 82661 95245
4th Prize Rs.200/-
0557 1996 2972 5241 6660 6944 8355
8535 9035 9289
5th Prize Rs.100/-
0310 1572 2357 2622 3417 6610 6693
7306 8063 9532
6th Prize Rs.50/-
0003 1476 2923 4186 5601 7192 9133
0030 1502 2947 4313 5642 7372 9135
0240 1633 2998 4314 5816 7562 9223
0383 1756 3032 4414 5825 7764 9429
0455 1827 3039 4591 5840 7805 9617
0505 1911 3077 4596 5866 7889 9648
0508 2059 3123 4891 5964 7914 9834
0664 2080 3392 4931 6036 8043 9840
0672 2138 3501 4943 6116 8226 9954
0841 2475 3525 4955 6166 8231 9964
0940 2593 3669 5006 6670 8441
0985 2596 3671 5052 6702 8576
1138 2782 3783 5351 6784 8588
1154 2830 3804 5515 6949 8917
1430 2876 4025 5540 7147 9059

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 652837
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
06520 11972 16233 21839 32289
34752 43332 49025 72033 95640
4th Prize Rs.200/-
0173 0384 0695 1868 1897 2029 4829
4953 5385 8063
5th Prize Rs.100/-
3897 4601 4657 4962 5215 5474 6085
8638 9715 9897
6th Prize Rs.50/-
0279 1731 3368 4414 5415 7101 9197
0404 1753 3416 4456 5504 7106 9216
0469 1783 3513 4558 5637 7182 9248
0543 1789 3600 4621 5649 7350 9253
0552 1818 3611 4780 5717 7371 9258
0701 1954 3613 4814 5781 7408 9564
0884 2100 3680 4895 6033 7567 9587
0955 2134 3777 4934 6052 7598 9712
0967 2207 3834 5025 6151 7734 9935
1221 2348 3874 5060 6450 8318 9960
1308 2353 3945 5107 6860 8360
1411 2383 3968 5122 6983 8411
1432 2921 4055 5194 7020 8778
1500 3186 4176 5272 7028 8972
1556 3318 4366 5308 7040 9183

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 138410
2nd Prize Rs.7000/- 54221
3rd Prize Rs.3500/-
00133 08484 14016 48526 69780
75918 81132 81146 89201 97373
4th Prize Rs.200/-
0068 1147 4250 4335 7028 7128 7145
7751 9041 9351
5th Prize Rs.100/-
0482 1420 3644 3727 3743 4339 4763
7864 8547 9409
6th Prize Rs.50/-
0111 1506 2961 4243 6043 7621 9046
0125 1627 3057 4323 6176 7794 9239
0169 2013 3069 4377 6191 8056 9252
0421 2029 3077 4544 6249 8112 9447
0532 2039 3269 4615 6432 8167 9465
0622 2066 3508 4860 6565 8329 9565
0692 2069 3602 4861 6569 8342 9623
0711 2227 3714 4979 6640 8345 9645
0913 2242 3730 5102 6752 8378 9702
0992 2479 3771 5216 6876 8668 9785
1051 2503 3839 5361 6918 8828
1054 2578 3886 5516 7404 8901
1062 2660 3888 5670 7571 8926
1271 2733 3971 5937 7577 8946
1372 2908 4020 6001 7607 9033

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 859926
2nd Prize Rs.7000/- 72112
3rd Prize Rs.3500/-
15922 26739 37538 48534 59240
61434 72437 83301 94131 94848
4th Prize Rs.200/-
0104 1179 1828 2092 2151 2798 4799
6653 8157 8922
5th Prize Rs.100/-
0059 2077 3259 3703 4611 5321 6099
6349 6809 8347
6th Prize Rs.50/-
0010 1619 4034 5104 6605 7797 9222
0100 2108 4138 5385 6622 8034 9224
0171 2214 4173 5729 6734 8064 9255
0181 2400 4270 5960 6790 8105 9337
0413 2435 4330 5974 6869 8140 9455
0524 2473 4416 5984 6901 8296 9456
0628 2783 4426 6026 7069 8342 9719
0842 2909 4430 6034 7134 8381 9813
0843 3034 4593 6148 7274 8415 9850
1161 3226 4631 6237 7296 8463 9980
1207 3366 4647 6346 7401 8802
1311 3490 4659 6473 7484 8821
1520 3636 4661 6482 7494 8904
1559 3743 4923 6489 7573 9039
1618 4000 4979 6563 7765 9218

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 558707
2nd Prize Rs.7000/- 82576
3rd Prize Rs.3500/-
14395 14878 25674 36112 47123
58359 69125 69709 71829 93141
4th Prize Rs.200/-
0925 2903 3457 6168 6711 8415 8525
8535 8646 9528
5th Prize Rs.100/-
1004 1050 1073 1832 2994 3038 3640
5894 5900 7403
6th Prize Rs.50/-
0240 0935 2456 4116 5540 7283 9151
0338 0957 2480 4166 5627 7320 9276
0379 1081 2525 4428 5755 7622 9282
0463 1224 2892 4648 5844 7697 9445
0534 1649 2900 4689 6063 7950 9458
0546 1710 3121 4747 6113 7973 9644
0608 1787 3246 4797 6310 8074 9662
0674 1903 3377 4807 6524 8124 9788
0720 1912 3530 4912 6564 8164 9837
0783 1921 3578 4958 6859 8581 9955
0813 1996 3600 4968 6862 8617
0854 2008 3629 5058 6985 8649
0869 2023 3756 5155 7083 8933
0883 2115 3941 5290 7172 9022
0917 2297 3995 5451 7205 9076

# వడగాడ్పులతో విలవిల

≫ సోమవారం కానిస్టేబుల్ మృతి చెందగా, మంగళవారం అదే జిల్లా జాఫర్‌నగర్‌లో సలీం అనే యువకుడు, హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్‌లో ఒక మహిళ వడదెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. వడదెబ్బ కారణంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడలో 20 మంది ఆసుపత్రిలో చేరారు. ఉష్ణోగ్రతల పరంగా పరిశీలిస్తే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 45 నుంచి 48 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. గుంటూరు, చిలకలూరిపేటలలో 47, తిరుపతిలో 46, కొత్తగూడెం, మిర్యాలగూడలలో 47 డిగ్రీలు, పాల్వంచలో 46 డిగ్రీలు, నల్గొండ, ములుగు ప్రాంతాల్లో 46, వరంగల్‌లో 43 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లా పోలవరం మండలంలో సుమారు వంద ఎకరాల్లో వరికుప్పలు మంటల బారిన పడ్డాయి. ఎండల వేడిమికి మంటలు వ్యాపించాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా రాంపూర్‌లో వరికోత మిషన్ మంటలబారిన పడింది. అదేసమయంలో ఆ మార్గంలో అగ్నిమాపక శకటం వెళుతూ మంటలు గమనించి అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే వరికోత యంత్రం 60 శాతం తగలబడిపోయింది. రెండు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు తొమ్మిది మంది వరకు మృతి చెందారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదేస్థాయిలో ఎండలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 19వ తేదీ నుంచి ఉష్ణోగ్రత్తలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ప్రకటించారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఎండల్లో తిరగరాదని, వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని హెచ్చరించారు. వేసవి సెలవులు ఇచ్చిన కారణంగా పిల్లల్లో మైదానాల్లో ఆటలకు వెళ్లడానికి ఆసక్తి చూపుతారని, వీరిని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. మధ్యాహ్నం సమయంలో సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తగినంత మోతాదులో మంచినీరు తీసుకోవాలని, ఎండ నేరుగా తలపై పడకుండా టోపీలుగాని, గొడుగులు కాని ఉపయోగించాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన సూచనలు కనిపించిన వెంటనే నీడ ఉన్న స్థలానికి చేరుకుని సుమారు అరగంట వరకు సేదతీరాలని, ఆ సమయంలో నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. నీటిని గాని, కొబ్బరిబొండంగాని, పండ్ల రసాలు కాని సేవించాలని, ఎట్టిపరిస్థితుల్లో కూల్‌డ్రింక్స్ తీసుకోకూడదని వారు హెచ్చరిస్తున్నారు. ఓఆర్ఎస్ డ్రింక్‌లు కాని, ఓఆర్ఎస్ కలిపిన నీటిని కాని తీసుకోవడం ద్వారా వడదెబ్బ ప్రభావం నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఎండలో వచ్చిన వెంటనే నీరు తాగడం చేయకూడదని, పది నిమిషాలు ఆగిన తరువాతే నీటిని సేవించాలని సూచించారు.

## నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

≫ భారత్‌లోకి భూభాగంపై తొలుత కేరళలో ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవనాల రాకతో వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి. అందుకే నైరుతి రుతుపవనాల రాకకోసం రైతులు ఆశగా ఎదురు చూస్తుంటారు. ఇదిలా ఉండగా, 2023లో నైరుతి రుతుపవనాల కారణంగా సాధారణ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. హిందూ మహాసముద్ర ద్విధ్రువ,ఉత్తర అర్ధగోళంలోని పరిస్థితుల కారణంగా ఎల్‌నినో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించవచ్చని వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత వాతావరణ శాఖ ఈ వివరాలను తెలియజేసింది. ఈ ఏడాది లోటు వర్షపాతం ఉంటుందని,కరువు ఏర్పడే అవకాశాలు కూడా ఉన్నాయని ప్రైవేటు వాతావరణ సంస్థ అయిన స్కైమెట్ వెల్లడించిన మరుసటి రోజే ఐఎండీ ఈ మేరకు ప్రకటన చేసింది. ఐఎండి అంచనాల ప్రకారం: భారత్‌లోని వాయవ్య,పశ్చిమ,మధ్య,ఈశాన్య ప్రాంతాల్లో సాధారణం నుంచి లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. తూర్పు భారతం, ఈశాన్య,వాయవ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం ఉంటుంది. వర్షాకాలంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడవచ్చు. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించవచ్చు. సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం 67శాతం ఉందని ఐఎండీ వాతావరణ శాస్త్ర డైరెక్టర్ జనరల్ ఎం.మోహపాత్ర వెల్లడించారు. ఉత్తరార్థగోళంలో యురేషియాపై హిమపాతం ఉండే ప్రాంతం.. డిసెంబర్ 2022 నుంచి మార్చి 2023 వరకు సాధారణ కంటే తక్కువగా ఉందన్నారు. ఇది భారత్‌లో నైరుతి రుతుపవనాల వర్షపాతానికి అనుకూలమైనదిగా పరిగణించవచ్చని ఆయన వివరించారు.

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

≫ఈ విషయంలో ఇందన శాఖ అన్ని విధాలుగా కార్యచరణ చేపడుతుందన్నారు.ఈ అంశానికి సంబంధించి సీపీడీసీఎల్ పరిధిలో సమీక్షను నిర్వహించి అధికారులకు కీలకాదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వంకట్టించే ప్రతి ఇంటికి ఉచితంగా విద్యుత్తును అందించాలన్నారు.జగనన్న హౌసింగ్ కాలనీలకు విద్యుద్దీకరణ నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.ఇందుకోసం కార్యచరణ వేగవంతంగా జరుగుతుందన్నారు.జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటికి ఉచితంగానే విద్యుత్తును అందిస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని కరెంటు కోతలు లేకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నామన్నారు. కోర్టు కేసుల కారణంగా దీర్ఘకాలం నుంచి ఉన్న పెండింగ్ బకాయిల వసూలుపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.టెండర్ల ప్రక్రియ పూర్తయిన సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలన్నారు.33 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలో జవాబుదారీ తనాన్ని పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులతో సబ్‌స్టేషన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.మెరుగైన విద్యుత్తు సరఫరా చేసేలా కమిటీలు సహకరిస్తాయన్నారు.మార్చి నెలాఖరు నాటికి 1.20లక్షల కొత్త వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు అందించినట్లు అధికారులందించిన సమాచారమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివరించారు.

### వారం - వర్జ్యం

17-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
త్రయోదశి రా.10-06; రేవతి ఉ.07-46
వర్జ్యం తె.03-19 ల 04-52
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** ఖర్చులధికం. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**మిథునం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు. ఓర్పు అవసరం.

**సింహం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**ధనస్సు:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. సంయమనంతో వుండండి.

**కుంభం:** ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి. సామాన్య ధన లాభం.

**మీనం:** ముఖ్యమైన సమస్యలు పరిష్కారం. అకారణంగా ఆందోళనకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కరీంనగర్ వాసుల చెంతకు ఏడుకొండలవాడి ఆలయం

**తిరుమల ఆలయం తరహాలో నిర్మాణం**

**31న శాస్త్రోక్తంగా భూమిపూజ**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సేవలను, నిత్యకైంకర్యాలను తెలంగాణరాష్ట్రం కరీంనగర్ వాసులకు చేరువ చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించింది. అక్కడ ఆలయం నిర్మాణం కోసం తెలంగాణప్రభుత్వం అవసరమైన 10 ఎకరాల భూమిని కేటాయించింది. ఆ స్థలంలో ఈనెల 31వతేదీ ఏడుకొండల వాడి ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించనున్నారు. ఇందుకు 31వతేదీ బుధవారం ఉదయం 7.26గంటలకు ముహూర్తం ఖరారుచేశారు. ఆ రోజు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆ రాష్ట్ర మంత్రులు, తిరుమల తిరుపతిదేవస్థానం పాలకమండలి పెద్దలు కూడా హాజరుకానున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర పోషించిన కెసిఆర్ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేపట్టడం, ఆ సమయంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి విశ్వాసంతో కొన్ని కోరికలతో మొక్కారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొక్కులు తీర్చుకునేందుకు కెసిఆర్ తిరుమలకు వచ్చిన సందర్భంలోనూ ఏడుకొండల వెంకటేశ్వరస్వామి పట్ల భక్తివిశ్వాసం ఉందని వెల్లడించారు. ఇదే భక్తితో



కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని తెలంగాణప్రభుత్వం కోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కూడా ఆలయ నిర్మాణానికి ఆమోదించింది. ఆ మేరకు ఆ ప్రభుత్వం 10ఎకరాల స్థలాన్ని టిటిడికి కేటాయించింది. ఆ స్థలాన్ని ఇప్పటికే టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. అన్ని విధాలా అనువైన ప్రాంతంగా గుర్తించి ఈనెల 31న ఉదయం భూమిపూజ చేపట్టనున్నారు. కరీంనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఆ రాష్ట్రమంత్రి కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ తమవంతుగా ప్రయత్నాలు చేశారు. ఆలయ నిర్మాణానికి వేదపండితులు, స్థపతులతో చర్చించారు. ఆలయ నిర్మాణానికి తిరుమల ఆలయ నమూనాను పరిశీలించేందుకు తెలంగాణ ప్రతినిధులు రానున్నారు. తిరుమలలో ఏడుకొండలదేవుని ఆలయానికి ఉన్న గోపుర నమూనాలను, బాహ్యప్రాకారం, అంతరాలయం, పోటు తదితరాలను పరిశీలించనున్నారు. పిదపనంతరం ఆలయ నిర్మాణపనులు పూర్తిచేసి కరీంనగర్ వాసులకు ఆపదమొక్కులవాడి ఆలయాన్ని దగ్గరచేసి సేవలను ప్రారంభించాలని ఆ ప్రభుత్వం యోచిస్తోంది. తిరుమలకు రోజువారీగా ఏడుకొండలస్వామి దర్శనానికి లక్షమంది వరకు తరలివస్తున్న భక్తుల్లో తెలుగురాష్ట్రాల నుండేగాక తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు అధికంగానే ఉంటున్నారు. అన్ని ప్రాంతాల భక్తులకు తిరుమల లేకుని ఆలయాలను మరింతగా దగ్గరగా చేయాలనేది టిటిడి ఆలోచన. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్ లోని ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17వతేదీ నుంచి 22వరకు మహాసం ప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. జమ్మూలోని మజీన్‌గ్రామంలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ మహాసంప్రోక్షణ జూన్8న నిర్వహిస్తున్నారు. తర్వాత అహమ్మదాబాద్, రాయిపూర్‌లలో ఆలయాల నిర్మాణ పనులు చేపడుతున్నారు. ముంబైక్షేత్రంలో ఆలయనిర్మాణానికి భూమిపూజకు సిద్ధమవుతున్నారు.



## వెంకన్న చెల్లి గంగమ్మకు భక్తితో టిటిడి ఉద్యోగుల సారె

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి చెల్లెలయిన తిరుపతి నగరంలో కొలువైన తాతయ్యగుంట గంగమ్మకు తిరుమలతిరుపతి దేవస్థానం అధికారులు భక్తితో సారెను తీసుకువచ్చి సమర్పించారు. గంగమ్మ ఆలయంలో జాతర చివరరోజు మంగళవారం ఉదయం టిటిడి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల కిరణ్, ఉపాధ్యక్షుడు రంగనాయక్, సునీల్‌కుమార్,కోశాధికారి రేఖ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంకీపురం పవన్ తదితరులు తమతమ కుటుంబంతో కలిసి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారెను తీసుకువచ్చి సమర్పించారు.సాంప్రదాయంగా టిటిడి ఉద్యోగులు గంగమ్మకు పసుపు,కుంకుమ,పూలు,పళ్ళు,రవికె, పట్టుచీరల సారెను సమర్పించడం ఆనవాయితీ.గంధంబొట్టుపెట్టుకుని వేషాలు వేతబాని వివిధవేషధారణలతో కోళా యాత్రగాసారెను సమర్పించారు.అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# పొన్నాలమ్మకు పొంగళ్లు: భక్తుల సంబరాలు

**శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రంలో జాతర సంబరాలు**

**శ్రీకాళహస్తి, మే 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వేసవి సమయంలో జాతర్లు, పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి.ఈ నేపధ్యంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరతో పాటు శ్రీకాళహస్తిలోని బాబూ అగ్రహారంలో జాతర నిర్వహించటం ఆనవాయితి.ఈనేపధ్యంలో ఆదివారం రాత్రి చాటింపుతో జాతరసంబరాలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ జాతరను యువకులు నిర్వహిస్తున్నారు.వారం రోజుల నుంచి అగ్రహారం జాతర సన్నాహాల్లో నిర్వహణ కమిటి తలమునకలై ఉన్నారు. ఓ వైపు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించటంతో పానగల్ అగ్రహారం ప్రాంతాలు ఫ్లెక్సీల మయమయ్యాయి.మంగళవారం ఉదయం నుంచి అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి.ఓ వైపు వేషాలు,మరో వైపుఅమ్మవారికి అలంకారాలు చోటు చేసుకున్నాయి.

**పొన్నాలమ్మకు పొంగళ్ళు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన గ్రామదేవతగా 'పానగల్‌లోని పొన్నాలమ్మ' ఆలయంలో పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి. పొన్నాలమ్మ ఆలయం చుట్టుపక్కల ఏడు గ్రామాలకు ఈ ఆలయం వేదికగా ఉంది.పానగల్,అగ్రహారంలలో జాతర సందర్బంగా ఇక్కడ పొంగళ్ళు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఆలయ నిర్వాహకులు పొంగళ్ళు నిర్వహించుటకు చక్కటి ఏర్పాట్లు చేసారు. గతంలో నిరాదరణకు గురైన ఈ ఆలయం ప్రస్తుత చైర్మెన్ పుదూరు లక్ష్మణరెడ్డి సారధ్యంలో చక్కగా అభివృద్ధి చెందింది. ఇక్కడ నిరుపేదలు వివాహాలు జరిపించుకోవటానికి కళ్యాణ మండపాలు నిర్మించారు.అవి ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆలయం అభివృద్దిని పరిశీలించిన దాతలు భూరి విరాళాలు,



నగలు అందిస్తున్నారు.ఈ నేపధ్యంలో జాతర్ల సందర్బంగా పొంగళ్ళు పెట్టుకోవటానికి వేల సంఖ్యలో మహిళలు కదలి వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీటి సదుపాయం స్థలం కేటాయించారు.

**మంగళవారం కిట కిట లాడిన పొన్నాలమ్మ ఆలయం:** శ్రీకాళహస్తి బిపి అగ్రహారంలో జాతర సందర్బంగా మంగళవారం ఉదయంయం నుంచి పొన్నాలమ్మ ఆలయం మహిళ భక్తులతో కిటకిట లాడింది. వందలాది మంది మహిళలు ఇక్కడ పొంగళ్లు పెట్టుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.దాంతో అగ్రహారంలో జాతర సంబరాలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది అగ్రహారం జాతరను భారీ ఎత్తున నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. జాతరకు సంబంధించి తమిళనాడునుంచి ప్రత్యేక నిపుణులను రప్పించారు. అగ్రహారం మొత్తం విద్యుత్ దీపాల తోరణాలతో దేదీప్యమానంగా తీర్చిది ద్దారు. పొన్నాలమ్మ ఆలయం వద్ద పొంగళ్ళ సంబరాలు చోటు చేసుకున్నాయి.



## 2,872 శ్లోకాలు..16గంటలు

**నిరంతరాయంగా ఏడుకొండల్లో సుందరకాండ అఖండపారాయణం**

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** హనుమత్‌జయంతి వేడుకల్లో భాగంగా మూడవరోజు మంగళవారం ఉదయం తిరుమలక్షేత్రం ధర్మగిరి వేదపాఠశాలలో 16 గంటల పాటు 2,872శ్లోకాలను 67మంది వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. ఉదయం 6గంటలకు మొదలైన సుందరకాండ అఖండపారాయణం శ్లోకాలు రాత్రి 10.30గంటల పండితులు పారాయణం చేశారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్ళి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నాలుగుబృందాలు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం మొదట సంక్షిప్త రామాయణం నుండి 100శ్లోకాలను తరువాత సుందరకాండలోని శ్లోకాలనుపారాయణం చేసి ప్రపంచంలోని ప్రజల నుంచి అభినందనలు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రాంగణంలో వివిధచోట్ల ఆంజనేయుడి దివ్యరూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈకార్యక్రమంలో పాలొన్నారు.టిటిడి ఇఒఎవి ధర్మారెడ్డి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్యరాణి సదాశివమూర్తి, ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ విభీషణశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, వేదపండితులు భక్తిపారాయణంలో పాల్గొన్నారు.

# బుడ్డల బియ్యం ధరలకు రెక్కలు: కిలో రూ.34లు



ఇడ్లికి వాడే ఎడిటి 37 బియ్యం(బుడ్డలు)

**శ్రీకాళహస్తి,మే 16 ప్రభాతవార్త:** పంటలకు రక రకాల తెగుళ్ళు. దిగుబడి తగ్గటంతో మార్కెట్లో కొన్ని రకాల బియ్యానికి డిమాండ్‌తో పాటు ధరలు పెరుగుతున్నాయి. అయితే స్థానికంగా పండించే బుడ్డల బియ్యం ధరలు పెరుగుతున్నాయి. నెల రోజుల క్రితంతం మార్కెట్‌లో కిలోరూ.27లుఅమ్మిన బుడ్డలునేడు రూ.34కి పెరిగాయి. గతంలో వాల్‌సంబావ బియ్యానికి ఎంతో గిరాకి ఉండేది. ఈ బియ్యంతో తయారు చేసిన అన్నంను సద్దిగా చాలా బాగుండేదని' ఉపయోగించే వారు. గత కొన్ని సంవత్సరాలుగా 'బుడ్డల బియ్యానికి' అంత గిరాకి వచ్చింది. మార్కెట్లో డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది దిగుబడి లేకపోవటంతో ధరలు పెరుగుతాయని రైతులు ఆశించారు. కానీ వారి ఆశకు నిరాశ కల్గింది. ఈ ఏడాది ఈ ప్రాంతాల్లో అధికంగా లెవి ఇచ్చే 1010లు పండించారు. ఇడ్లి,దోసెలకు వాడే బుడ్డలకు గిరాకి వచ్చింది.కానీ రైతు చేతికి పంట వచ్చే సమయానికి కొనుగోలు చేసే మాఫియా ధరలను తగ్గించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించుటకు నార్లు పోసుకుంటున్నారు. మరి ఆ పంటకు నీటి మాటేమిటో భగవంతునికే ఎరుక.

**తగ్గుతున్న ధరలు: రైతులు బెంబేలు:** ఇడ్లి తయారికి వాడే మేలైన రకం బియ్యం ఎడిటి 37 బుడ్డలు. నెల క్రితం కిలో బుడ్డలబియ్యం రూ.26లకు విక్రయిస్తుండగా క్రమేపి నేడు రూ.34నుంచి 35లు పలుకుతుంది. దాంతో పండించిన రైతులు బెంబేలెత్తున్నాడు. రైతుల వద్ద పంట ఉన్నపుడు మార్కెట్‌లో బియ్యం ధరలు పడిపోవటం ఈ సారి పంట చేతికొచ్చిన దశలో వరి ధాన్యం ధరలు పడిపోవటంతో రైతుల్లో నిరాశ నిస్రృహలు చోటు చేసుకున్నాయి. ధరలు తగ్గటంతో వ్యాపారులు తూకాల్లో తమ హస్తలాఘం చూపుతున్నారు. ధరలు తగ్గటంతో పాటు 25 కిలోల బస్తాను కొన్ని చోట్ల 21 కిలోలకు మరి కొన్ని చోట్ల 22కు పరిమితం చేసి వినియోగదారుల్ని ఆకట్టుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.

**జనంలో ఆదరణ పెరిగిన బుడ్డలు:** పదేళ్ళ క్రితం ఈ బియ్యం రకం వరి ధాన్యాన్ని ఎపిసీడ్స్ రైతులకు అందించినపుడు తీసుకోలేదు. కారణం కొత్త రకం దిగుబడి ఎలా ఉంటుందో మార్కెట్‌లో ధరలు ఎలా ఉంటాయో ఏమో అని రైతులు చొరవ చూపలేదు. అప్పటిలో బిపిటి 5204లకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే క్రమేపి మార్కెట్‌లో ఎడిటి 37రకం ధాన్యంకు ఎనలేని డిమాండ్ వచ్చింది. నేడు మార్కెట్లో ఈ బియ్యానికి మంచి గిరాకి ఉంది.ఈ బియ్యాన్ని ప్రతి ఒక్కరు ఇడ్లి తయారికి ఉపయోగిస్తున్నారు. నిరుపేదలు అ బియ్యాన్నే అన్నంగా తయారు చేసుకుంటున్నారు.సాధారణంగా దీనిని స్వల్ప కాలిక పంటగా పండిస్తారు. 90రోజుల్లో పంట చేతికొస్తుంది. ఎకరాకు 40 నుంచి 50 బస్తాలు పండిచే రైతులున్నారు. ముఖ్యంగా చెర్లోపల్లి, టిఎంవికండ్రిగ, ఊరందూరు, తొండమనాడు పరిసరాల్లో ఈ వరిని అత్యధికంగా పండిస్తున్నారు. ముందస్తు ఖరీఫ్‌లో ఈ వరిని పండించి తరువాత రబీ సీజన్‌లో వేరుశెనగ పంటను పండిస్తున్నారు. మొదట అనాశక్తి చూపిన అన్నదాతలు ఈ రకానికి మార్కెట్లో మంచి గిరాకి రావటంతో పోలోమని పండించుటకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది ఎపిసీడ్స్ కార్పొరేషన్ చేసిన ఉత్పత్తి వరిలో అత్యధిక శాతం ఎడిటి 37ను రైతులు తీసుకున్నారు. ఈ రకాన్ని తమిళనాడు లోని ఆంధ్ర బోర్డ్‌లో కూడా విస్తారంగా పండిస్తున్నారు.

**కొనబోతే కొరికి అమ్మబోతే అడవి:** మార్కెట్లో నేడు అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు రూపొందించి అమలు చేస్తున్నా వ్యవసాయమే ప్రధాన జీవనంగా గడుపుతున్న రైతన్నకు మాత్రం గిట్టుబాటు ధరలు లేకుండా తల్లడిల్లుతున్నారు. ఈ ప్రాంతాల్లో బుడ్డల వడ్లు విస్తారంగా పండించటం జరుగుతుంది. రెండేళ్ళుగా వాన చుక్క జాడలేదు.దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారింది. అన్నదాతలు ఆకాశం వైపు చూడటం తప్ప వరుణుని కరుణ లభించటం లేదు. దాంతో దుక్కులు దున్నుకొని దిక్కులు చూస్తున్నారు. ఎడిటి 37 రకం వరి పండించటానికి సన్నాహాలు చేసుకున్న రైతులు మాత్రం మార్కెట్‌లో బియ్యం ధరలు చూసి తీవ్ర మనస్థాపానికి గురౌతున్నారు. తాము పండించినపుడు కల్లాల్లోనే 75కిలోల బస్తా వారి తూకాల ప్రకారం రూ.700 నుంచి 800ల లోపల తీసుకెళ్ళిన వ్యాపారస్తులు నేడు రెట్టింపు రేట్లు విక్రయించటం గమనిస్తే తామూ కొనబోతే కొరివిగాను అమ్మబోతే అడవి'గా మారిందని వాపోతున్నారు. కిలో 5-6 రూపాయలకు కూడా పలకని ధరనేడు మార్కెట్లో కిలో రూ.35ల ధరల పరిస్థితి అర్థమౌతుంది. అంతేకాక మార్కెట్లో ప్రతి ఒక్క ధర స్వల్పంగా పెరుగుతున్నాయి.కానీ రైతులు పండించిన బుడ్డలు బియ్యానికి మాత్రం ధరలు పడిపోవడం మార్కెట్ మాయాజాలం అని రైతులు వాపోతున్నారు.పామోలిన్ ధరలు తగ్గుతుంది. శెనగనూనె ధర. కిలో రూ.200లు అయ్యిందికానీ తరువాత తగ్గలేదు. ఉల్లిపాయలు పూన రకాలు కిలో రూ.20లకు పడిపోయింది.

## ఎండల్లో శిలాతోరణం చేరిన భక్తులలైన్లు

**వేసవి సెలవులతో ఏడుకొండలు కిటకిట: సర్వదర్శనానికి 24గంటలు**

**తిరుమల, మే16 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లో విద్యాసంస్థలకు వేసవి సెలవులు మొదలై రెండువారాలు కావస్తుండటం, పది,ఇంటర్ ఫలితాలు వెలువడ టంతో శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు



చేరుకుంటున్న భక్తుల సంఖ్య విపరీతంగా ఉంది. వేసవిసెలవులతో భక్తుల రద్దీ మోస్తరుగా ఉంటూ వచ్చినా సోమ వారంనుంచి విపరీతంగా పెరిగింది. మంగళవారం ఉదయం 6గంటలకే తిరుమలలో లక్షమందికిపైగా భక్తులు చేరారు. సాధారణ సర్వదర్శనానికి సామాన్యభక్తులు శిలా తోరణం వరకు అదనపు వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్నారు. వైకుంఠమ్ 1,2 లోని అన్నికంపార్టుమెంట్లు నిండిపోయాయి.తిరుమల కొండ భక్తజనసంద్రంగామారింది. ఉదయానికి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. 300 రూపా యలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు ఆరుగంటలు సమయం పైగానే వెంకన్న దర్శనానికి పడుతుంది.అదనపు వెలుపల క్యూలైన్లలో వేచివున్న భక్తులకు టిటిడి శ్రీవారిసేవకులు మంచినీరు. అన్నప్రసాదాలు, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు.మంగళవారం సాయంత్రం వరకు 53 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. తిరుమలకు వచ్చి కష్టాలు పడి వెంకన్న దర్శనం ముగించుకున్న భక్తులు తిరుగుప్రయాణమవడానికి కూడా బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది.బస్టాండ్‌లకు వచ్చిన బస్సుల్లో వచ్చినట్లే భక్తులు ఎగబడేందుకు పరుగులు తీస్తున్నారు.

# కన్నకొడుకు కష్టాన్ని చూసి చలించిన నారా భువనేశ్వరి

## మీ రుణం ఎలా తీర్చుకోవాలో! అని వాలంటీర్లకు పరామర్శ

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ పాలన పట్ల ప్రజల్లో వచ్చిన విసుగు వ్యతిరేకతతో టిడిపిజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారు. 100రోజులు పూర్తి అయిన సందర్భంగా నందమూరి నారాకుటుంబ సభ్యులు సోమవారం పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి నారా లోకేష్ తల్లి నారా భువనేశ్వరీ పాదయాత్ర చేసిన తీరును తెలుసుకొని నడిచే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని గత వందరోజులుగా సుమారుగా 1200 కిలోమీటర్ల పాదయాత్ర చేసి అలసినప్పటికి, కాళ్ళు వాసినప్పటికి తల్లి కష్టాన్ని చూసి చలించిపోయింది. అతనితో పాటు వాలంటీర్లగా వ్యవహారిస్తున్న వారిని అప్యా యంగా పలకరించి నా బిడ్డతో పాటు మీరు నడుస్తున్నారని మీ రుణంఎలా తీర్చుకోవాలో అర్థం కావడం లేదని యువగళం పాదయాత్రలో లోకేష్‌తో కలిసి నడుస్తు కంటికి రెప్పలా చూసుకుంటున్న యువగళంవాలంటరీ బృందానికి ప్రత్యేకధన్యవాదాలుచెప్పిన భువనేశ్వరీ, నేను ఒక అరపూట నడిస్తేనే చుక్కలు కనబడ్డాయి. అలాంటిది మీరు 100 రోజులుగా ఎండను, వర్షాన్ని లెక్కచేయకుండా రాత్రి, పగలు కష్టపడి మీబాధ్యతలు నిర్వహిస్తున్నారు. యవగళం కోసం మీ కుటుంబాలను కూడ వదలిపెట్టారు. అది చాల పెద్ద విషయం ఈ పాదయాత్రకు మీ కుటుంబ సభ్యులు కూడ ఒప్పుకొని ఇక్కడికి పంపినందుకు మీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భువనేశ్వరీ తెలిపారు. రాత్రి వాలంటీర్లలందరికి సమావేశమై స్వయంగా యోగ క్షేమాలు తెలుసుకొని వారందరికి తనే భోజనం వడ్డించి అప్యాయంగా పలకరించడం వాలంటీర్లు ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు. బండిఆత్మకూరు శిబిరంలో జిల్లాలోని ఎన్ఎంఆర్, టైంస్కేల్ ఉద్యోగులు యువనేత లోకేష్‌తో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో 10 వేలు ఉండగా కొందరు అనారోగ్యానికి గురై మరణించారని మరికొందరు పదవి వీరమణ చేశారని ప్రస్తుతం 4,365 మంది పుల్‌టైం, 380 మంది పార్ట్‌టైంగా సేవలు అందిస్తున్నామన్నారు. లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అన్ని రకాల ప్రభుత్వ ఉదో ్యగులను దారుణంగా మోసగించారని అధికారం కోసం రక రకాల హామిలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత అందరిని నట్టేట ముంచారన్నారు. మా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరి స్తామని తెలిపారు. పార్నపల్లె గ్రామంలో పాదయాత్రలో భాగంగా రోడ్డుపై వస్తుండగా 60 సంవత్సరాల ముస్లీం మహిళ షేక్ హుస్సేన్‌బేగ్ సైకిళ్ళకు పంక్షర్‌వేస్తు కనిపించింది. ఆమెతో లోకేష్ మాటమంతి కలిపి ఆమె వివరాలు సేకరించి చలించిపోయారు. ఈవృద్ధ ముస్లీం మహిళను ఆదర్శంగా తీసుకోవాలని ఈమె చిరకాల కోరిక అయిన హాజ్‌యాత్రకు పంపేందుకు నేను నావంతు సహా యం కృషిచేస్తానని హామి ఇచ్చారు.అవ్వాతాతలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నంద్యాల నియోజకవర్గంలోని కొత్లపల్లె గ్రామంలో నంద్యాల నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు క్రెయిన్‌తో గజమాలతో స్వాగతం పలికారు. నియోజకవర్గ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, రాష్ట్ర ముస్లీం మైనా ర్టీ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహమ్మద్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, ఎవిఆర్ ప్రసాద్, ప్రముఖ న్యాయవాది మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతి రెడ్డి తులసిరెడ్డి, అడ్వకేట్ బొమ్మిరెడ్డి రాంమోహన్‌రెడ్డితో పాటు వేలాది మంది కార్యకర్తలు జై లోకేష్, జై చంద్ర బాబు, జై తెలుగుదేశం అనే నినాదాలతో ఆప్రాంతమంతా మారుమోగిపోయింది. కొత్లపల్లెలో స్థానికులతో మాటమంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నంద్యాల శివారులోని టిడిపి హయాంలో రూ.3 కోట్ల నిధులతో కాపు భవన్ ఏర్పాటు చేశారు. ఆ భవన నిర్మాణం ఈ ప్రభుత్వంలో పూర్తిగా పట్టించుకోక అలాగే ఉండిపోయింది. దానిని బాగుచేసే బాధ్యతను టిడిపి తీసుకుంటుందని తెలిపారు. అనంతరం మూలమఠం సమీపంలో ఏర్పాటు చేసిన

## రైళ్ల హోల్డింగులు యధాతథం

**ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు**

**గుంతకల్లు రైల్వే, మే 16 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా నడుపుతున్న వివిధ రైలు సర్వీసులకు కల్పించిన హోల్డింగ్ (స్టాపింగ్) సదుపాయాన్ని తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు యధాతధంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొంటూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో రైల్వేశాఖ దేశ వ్యాప్తంగా రైలు సర్వీసులను రద్దు చేయడం, అనంతరం వాటిని దశలవారీగా స్వల్ప మార్పులు, చేర్పులతో పునరుద్ధరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రయాణికుల డిమాండ్‌ను, స్థానిక అవసరాల దృష్టిలో ఉంచుకుని పలు రైలు సర్వీసులకు ప్రయోగాత్మకంగా కల్పించిన హోల్డింగ్/స్టాపింగ్‌లను తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు యధావిధిగా కొనసాగిస్తున్నట్లు రైల్వే బోర్డు తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## నేడు మహాయజ్ఞానికి పూర్ణాహుతి: హాజరు కానున్న సిఎం జగన్



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడనగరంలోని ఇందిరా గాంధీ క్రీడామైదానంలో జరుగుతున్న చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం గత అయిదు రోజులు హైందవ సనాతన సంప్రదాయాలను అనుసరించి ఘనంగా జరుగుతుంది.యాగంలో భాగంగా సప్త నదులు, మూడు సముద్రాలు, ప్రత్యేకించి మానస సరోవరం నుంచి తెప్పించిన పవిత్ర జలాలతో, కశ్మీర్ నుంచి తెప్పించిన సుగంధ ద్రవ్యాలతో, కుంకుమ పువ్వును, ప్రత్యేకించి కస్తూరి జలంతో అంగరంగ వైభవంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారికి విశేష అభిషేకాలు చేసారు. ఆద్యంతం ఈ మహాక్రతువును కన్నుల పండువగా, అత్యంత వైభవోపే తంగా రుత్వికులు నిర్వహించారు.వైఖానసం, పాం చరాత్రం, శైవం,వైదిక స్మార్థం అనే చతురాగమశాలనందు ప్రత్యేకంగా రుత్వికులచే శాస్త్రోక్తంగా 108 కుండాలలో విశేష పూజలు,అర్చనలు, హోమాలు నిర్వహించారు. సుదర్శన హోమం, నరసింహ్మాస్వామికి పాంచరాత్రంలో భాగంగా నిర్వహించారు.మంత్రి ధర్మాన ప్రసాదరావు,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ(నాని) సందర్శించారు. సాయంత్రం జరిగిన అర్చక శిక్షణ అకాడమీ సంచాలకులు డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి ధారి ్మక ప్రవచనం ఆకట్టుకుంది. యల్లా జోశ్యుల అనురాధ నృత్యదర్శకత్వంలో వెంకటేశ్వరవైభవం, అన్నమయ్య సంకీర్తనం నృత్య రూపకం ఆలరించింది.ఈ యాగం పూర్ణాహుతి ఈ నెల 17న ఉదయం 11.38గంటలకు జరుగుతుందని దేవాదాయ,ధర్మదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.యాగంను మహా యజుసంకల్పం తీసుకుని ప్రారంభానికి నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్ణాహుతిలో పాల్గొ ్ంటారని తెలిపారు.సీఎం జగన్ మహాయజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరవుతున్న విషయాన్ని సీఎంవో కార్యాలయం వెల్లడించింది. సీఎం జగన్ రేపు ఉదయం 8.50 గంటలకు తాడేపల్లిలోని నివాసగృహం నుంచి బయలుదేరి యాగశాలకు చేరుకుంటారు. పూర్ణాహుతి ముగిసిన అనంతరం ఆయన తిరిగి తన ఇంటికి చేరుకుంటారు.

## లక్ష్యాలకు చేరని బ్యాంకర్లు

**ముఖ్య అతిధిగా హాజరైన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగత్‌కిషన్‌రావు కరాడ్**

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త:** ప్రాధాన్యత రంగానికి బ్యాంకర్స్ ఇవ్వాల్సిన రుణాలు వాటి లక్ష్యాల కంటే తక్కువగా ఉన్నాయని ప్రైవేట్ బ్యాంకులు రుణాలు తక్కువగా ఇస్తున్నాయని కౌలు రైతులకు లోన్ పెంపు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికి ఇంకాఆశించిన స్థాయిలో ఫలితాలు ప్రైవేట్ బ్యాంకులు చూపించడంలేదని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అన్నారు. విశాఖలోని దసపల్లా హోటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



కేంద్ర ఆర్థిక శాఖసహాయ మంత్రి భగత్‌కిషన్ రావు కరాడ్ అధ్యక్షతన నిర్వ హించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకి ఇస్తున్న రుణాలు, టిడ్కో హౌసింగ్‌కి ఇచ్చే లోన్లు మ రింత పెంపుదలచేయాలని గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధ న్‌రెడ్డి ఫైనాన్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శంషేర్ సింగ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.

## యువ శాస్త్రవేత్తల తయారీపై ఇస్రో దృష్టి

**దేశ వ్యాప్తంగా యువికా శిక్షణా తరగతులు ప్రారంభం**

**శ్రీహరికోట (తడ), మే 16 ప్రభాతవార్త:** చిన్నతనం నుంచే విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి పెంచడానికి ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) చేపట్టింది. ఇందులో భాగంగా దేశంలోని ఏడు ప్రాంతాల్లో యువికా 2023 ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఇందులో రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోట కూడా ఉంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ బెంగళూరు నుంచి వర్చువల్ విధానం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారం భించగా, ఆయా కేంద్రాల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు ఈ నెల 27వ తేదీ వరకు దీన్ని కొనసాగించనున్నారు. అంతరిక్ష విజ్ఞానంపై శిక్షణతో పాటు మరిన్ని విధానాలలో వీరికి అవగాహన కల్పిస్తారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తల ప్రసంగాలు, రాకెట్ ప్రయోగాలపై అవగాహన, ఉపగ్రహాల ఉపయోగాలు వంటి వాటి గురించి ఆయా కేంద్రాల్లో అవగాహన కల్పిస్తారు. ప్రతి ఏటా యువికా కార్యక్రమాన్ని జరిపినట్లే ఈ సారి కూడా ప్రస్తుతం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శ్రీహరికోట లోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో 56 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుండగా, షార్‌డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు


VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Rc.No. 11021/38/2023 (E-2072854), తేది. 09-05-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయునదేమనగా శ్రీ బండ్ల విష్ణు సాయి దీప్ (స్మార్ట్ ల్యాండ్ రియాల్టీ) మరియు ఆనెపు రాంజీ, గుల్లిపల్లి గ్రామం, విశాఖపట్నం జిల్లా, సబ్బవరం మండలం, నందలి సర్వే సంఖ్య 95/7P, 95/9, 96/1, 96/2, 96/3, 96/4, 96/5,96/6, 96/7, 96/8P మొత్తం ఎకరములు 3.8743 సెంట్లు గల భూమిని లేఅవుట్ నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ నెం.1167/0036/LP/VMRDA/2022 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లే అవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

17-5Pg4 :Layout 1 5/17/23 1:05 AM Page 1



వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్‌రోగర్స్

# పంచాయతీలను పటిష్టం చేయాలి!


జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేస్తున్నట్లు ఎప్పటికప్పుడు అధికారంలో ఉన్న నాయకులు చెప్తున్నా, నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉన్నది. రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానికసంస్థల ప్రతినిధులకు పూర్తిగా అప్పగించని దురదృష్ట పరిస్థితులు కొనసాగుతూనేఉన్నాయి. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు చెప్తూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ వారి మాటలకు, చేతలకు పొంతన లేకుండాపోతున్నది. గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తూనే ఉన్నారు. అధికారంలేని ఉత్సవ విగ్రహాలుగా మార్చే ప్రయత్నం నిరంతరం కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఒకనాడు సర్పంచులకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ అది నేడు కానరావడం లేదు. ఇందుకు కారణాలు వారూవీరూ అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగుదేశంకాలంలో గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచుల ప్రాధాన్యత తగ్గించారు. వారి ప్రమేయం లేకుండానే ఎన్నో కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. దీంతో సర్పంచులకు అంతకుముందు ఉన్న ప్రాధాన్యత కూడా తగ్గడం ప్రారంభమైంది. కానీ భారతదేశంలో స్థానికసంస్థలకు ప్రాచీన చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందునుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపువ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చింది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో భారతదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తికల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్య లక్ష్యంలో స్థానిక సంస్థలను పరిపుష్టి చేయాలన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిసూచించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్య క్రమాన్ని ప్రారంభించింది. గ్రామాలనుపటిష్టం చేసి వాటిని నిర్మాణాత్మకంగా అభివృద్ధిచేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష జనాభాతో ఒక యూనిట్ ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలంసాగిన తర్వాత అవి ఏమేరకు ప్రజలకుఉపయోగపడుతున్నాయి? అసలుఅవిప్రజలకు చేరి, ఉపయోగపడుతున్నాయా? లేవా? వాటిని మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో ఒక కమిటీనివేశారు. బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ఈబృందం దేశంలోని అనేకప్రాంతాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి 1958లో ఒక సమగ్రమైన నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునేఅధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకుఉండాలని స్పష్టంగా సూచించింది. అవి మూడంచెల విధానం ఉంటే బాగుంటుందని కూడా తమ నివేదికలో పేర్కొన్నారు. ఆ నివేదిక సూచనల మేరకేదేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మొదటిగా రాజస్థాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టం, ఎం.పి పాయ్ కమిటీ నివేదికను అనుసరించి బ్లాక్‌ల కుదింపు, 1985లోసమితుల రద్దు, 1986లో మండలప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు ఇలా ప్రభుత్వాలు మారినప్పుడు వారి ఆలోచనావిధానాలు మారినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నోమార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోఉండాలని ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి 1994 మే 30వ తేదీ నుంచి ఈ శాసనం అమలులోకి వచ్చింది. ఈచట్టం ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజక వర్గాలను ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు అని కొత్తపదవులు సృష్టించారు. ఒకపక్క సర్పంచ్, మండలాధ్యక్షుడుఉండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో?, అసలు వారు ఏం చేయాలో? ప్రజలకే కాదువారికి కూడా తెలియకుండాపోయింది. ఇది ఓవర్‌లాపింగ్ అవుతుందని, ఎంతో మంది ఎన్నిసార్లు, ఎన్ని విధాలుగా చెప్పినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఏదిఏమైనా రానురాను పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీ ర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు చేపడుతున్న ఎన్నో పథకాలకు స్థానిక సంస్థల భాగస్వామ్యమే లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో సర్పంచ్‌ల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఎసెన్‌బర్గ్

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.



జోసెఫ్ కన్రాడ్

## ప్రజావాక్కు



### విద్యాశాఖలో ఇన్‌ఛార్జీలే చిక్కు

తెలంగాణ రాష్ట్రంలో 33జిల్లాలుంటే 12మందే రెగ్యులర్ డిఈవోలు పనిచేస్తున్నారు. మిగిలిన 21 జిల్లాలకు ఇంఛార్జీలే దిక్కు. తెలంగాణలో 66 డిప్యూటీఈవో పోస్టులుంటే ఇద్దరే రెగ్యులర్ డిప్యూటీ ఈవోలుఉన్నారంటే పరిస్థితిఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలోని 596 మండలాలుంటే 20 మందే రెగ్యులర్ ఎంఈవోలున్నారు. మిగిలినచోట్ల ఉన్నత పాఠశాలల్లో పనిచేసే సీనియర్ హెచ్‌ఎంలకు ఇంఛార్జీ ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. వీరిలో ఒక్కొక్కరికీ రెండు నుంచి 12 మండలాల బాధ్యతలు ఉన్నాయి. ఏకీకృత సర్వీస్ రూల్స్ ఉండటంతో ఎంఈవోల నియామకం జరగడం లేదు. మరోవైపు టీచర్ పోస్టులు రాష్ట్రంలో 16,122 ఖాళీగా ఉన్నట్లు సమగ్ర శిక్షా అభియాన్ పిఏబి సమావేశంలో కేంద్రం తెలిపింది. టీచర్ సంఘాలు మాత్రం సుమారు 21వేల వరకు టీచర్ పోస్టులురాష్ట్రంలో ఖాళీగా ఉన్నాయని పేర్కొంటున్నాయి. పండిట్, పీఈటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పెండింగ్‌లోనే ఉంది. 5571ప్రాథమిక పాఠశాలహెచ్‌ఎంపోస్టులనూ ప్రభుత్వం మంజూరు చేయాల్సిన ప్రతిపాదన ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ప్రజాస్వామ్యం గెలిచింది!

కర్ణాటక రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కర్ణాటక ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడం సంతోషకరం. ప్రజాబలం లేకపోయినా దురాశ, పదవీ వ్యామోహంతో పెత్తనం చేద్దామనుకున్న వారికి ఈ తీర్పు కనువిప్పు. ఇదే సందర్భంలో ప్రజాస్వామ్య విలువలకుపాతరవేసి, ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ సంస్కృతిని అమలు చేస్తున్న బిజెపికి గట్టిగా బుద్ధి చెప్పినవైనం రాజకీయ పార్టీలకు గుణపాఠం కావాలి. ప్రజలు కూడా ప్రలోభాలకు, ఉచితాలకు తలొగ్గక ప్రగతికాముకలకు అవకాశం ఇవ్వాలి. తద్వారా సమాజానికి, భావితరాలకు మేలు కలగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సజ్జల భాష అభ్యంతరకరం!

ప్రభుత్వ సలహాదారు సజ్జల ప్రతిపక్షాలను తోడేళ్ల మంద అని వ్యాఖ్యానించడం వారి దురహంకారానికి అద్దంపడుతున్నది. ప్రభుత్వ వైఫల్యంతో రైతులు, గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర కీలకం. పాలకపక్షం వారి సలహాలను, సూచనలను, విమర్శలను హుందాగా స్వీకరించాలి. దురదృష్టవశాత్తు పాలకపక్షంలో పరిపక్వత లోపించింది. ఈ కాలంలో కూడా ఇలాంటి అనాగరికులు ఉన్నారా అన్న భావన ప్రతి ఒక్కరిలో కలుగుతుంది.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### కమలానికి పాఠం, కాంగ్రెస్‌కు ఊతం

కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యాన్ని కట్టబెట్టారు అక్కడి ప్రజానీకం. రాష్ట్ర పాలనా పగ్గాలు చేతికి అందించి కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ మీద నమ్మకం నిలిపారు. బిజెపి జైత్రయాత్రకు బ్రేక్‌వేశారు. తొలుత నుండి అక్కడి ఫలితాలు కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా రానున్నట్లు అంచనాలు ఎక్కువే ఉన్నప్పటికీ ఈ తరహా ఘనవిజయం మాత్రం ఎవరూ ఊహించలేదు. అక్కడి రాష్ట్రప్రభుత్వం పగ్గాల్ని ప్రతి ఎన్నికలకీ మార్చి ఇవ్వడం 1985 నుండి ఆనవాయితీ. ఈసారి ఆ ఆనవాయితీని తిరగరాసేలా అధికారంలో ఉన్న బిజెపి ఏమీ అద్భుతాలు సృష్టించలేదు. పైగా అవినీతి ముద్ర, భావోద్వేగాల అంశాలపై అతిగా ఆధారపడే ధోరణి, బలహీనమైన రాష్ట్ర నాయకత్వం ఆ అవకాశాన్ని మరింత క్లిష్టతరం చేశాయి. కనుకనే జాతీయ నాయకత్వం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. జెడిఎస్ ఐదు శాతం ఓట్లు గతం కన్నా కోల్పోగా, అంతే శాతం ఓట్లు కాంగ్రెస్‌కి కలపడం విశేషం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### జనరిక్ మందులనే రాయండి!

కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వంహెచ్చరిక జారీచేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలన రోగులపై ఆర్థికభారం తగ్గుతుంది. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాకుండా దేశం మొత్తం మీద ఉన్న అన్ని ఆస్పత్రులకు కూడా వర్తించే విధంగా పేదలకు వైద్య ఖర్చులు తగ్గుతాయి. దీనిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### బాలకార్మికులకు విముక్తి కల్పించాలి

బాల కార్మికులను వారికి ఆ శ్రమ నుండి విముక్తి కలిగిస్తున్నాం అని చెబుతున్నా కూడా ఇంకా వారు షాపుల్లో, వేరే దుకాణాల్లో పనిచేస్తూనే ఉన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలు వారి బంధువుల నిరాదరణకు గురై షాపుల్లో చేరి పనిచేస్తున్నారు. ఇలాంటి వారినిగుర్తించి పాఠశాలలో చేర్పించి వారిని విద్యావం తులుగా తీర్చిదిద్దాలి. కొంతమందికి తల్లిదండ్రులు ఉన్నా కూడా వారే జీతం డబ్బులకోసం తమ పిల్లలజీవితాన్ని పాడు చేస్తు న్నారు. అధికారులు బాలకార్మికుల్ని గుర్తించి వారికి ముక్తి కలిగించాలి. వారిని పనిలో చేర్చుకున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్.కె. యాకూబ్, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతులు 'కాడి' వదిలితే ఆహార సంక్షోభమే!

**ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవుపరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు. ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతుభరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా? అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజంఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు.**

డాక్టర్ రిక్కిరెడ్డిఆదిరెడ్డి

వాతావరణ మార్పుల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు, వడగండ్ల వానకు, ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి రైతులను నిండా ముంచుతున్నాయి. కళ్లాల్లో ఉన్న ధాన్యం. పొలాల్లో ఉన్న వరి, మొక్కజొన్న, వేరుశనగ మామిడితోటలు, మిరప, కూరగాయలు తోటలు ఒక్కమాటలో చెప్పాలంటే రైతు పండించే ప్రతి పంట మట్టిపాలు అయిందని చెప్పాలి. మార్చి 16 నుంచి 19వ తేదీ వరకు కురిసిన అకాల వర్షాల వల్ల 2.28 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారికంగా ప్రకటించింది. గతంలో ఎన్నడూ రైతులకు నష్టపరిహారం చెల్లించని ప్రభుత్వం మార్చినెలలో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో జరిగిన పంట నష్టం స్వయంగా ముఖ్యమంత్రి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల గోడును చూసి తాను స్వయంగా రైతుని రైతు నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ నష్టంగా భావిస్తూ పంట నష్టపోయిన ప్రతిరైతుకు ఎకరానికి పదివేల రూపాయలు చెల్లిస్తున్నట్లు ఈమొత్తం వెంటనే రైతుఖాతాలో జమ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తం రాష్ట్రంలోని 22 జిల్లాల్లో పంటలు కోల్పోయారని ప్రభుత్వం సూచాయగా అంగీకరించింది. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. 2.28 లక్షల ఎకరాలలో 1.51 లక్షల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించే విధంగా అంగీకారం కుదిరింది. ఇందులో 77 ఎకరాలకు కోతపడింది. కానీ ఇప్పటివరకు పంట నష్టపోయినరైతులకు రైతుల ఖాతాల్లో ఒకపైసా కూడా జమ కాలేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందకుండాపోతుందని, దంచికొట్టిన వానలకు వానల్లో కొట్టుకుపోయిన ధాన్యాన్ని చూసి, పంటలను చూసి రైతు గుండెలు బాదుకున్నాడు. రాష్ట్రంలో రైతుల కోసం పల్లెల్లో 572 కోట్ల ఖర్చుతో 2601 రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించి రెండు సంవత్సరాలు దాటినా వీటిలో ఎటువంటి కార్యక్రమాలు జరగక నిరుపయోగంగా ఉన్నాయి. అదేవిధంగా పనికిరాని పనులపై ప్రభుత్వం డబ్బులు కుమ్మరిస్తుందని విమర్శలు ఉన్నాయి. ఎల్‌నీనో వాతావరణ పరిస్థితులు కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు. ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతు భరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా? అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజం ఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు. సమాజం ఆలోచన ఎప్పటికప్పుడు తాజా పరిస్థితులను బట్టి ఉండాలి. లేకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాజకీయ నాయకుల మాటలకు మోసకపోకతప్పదు. ముఖ్యంగా అత్యధికంగా ఈ సమాజంలో ఎక్కువ మోసపోతున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే కేవలం వ్యవసాయదారుడు మాత్రమే అని చెప్పాలి. ఇటువంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వ్యవసాయరంగానికి ప్రస్తుత పాలకులు ఏమాత్రం స్పందించక నష్టపోయిన రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ఆలోచన లేకపోవడం దురదృష్టకరం. కేవలం నామమాత్రపు మాటలు, నామమాత్రపు పర్యటనలు తప్ప రైతుకు భరోసా ఇచ్చి ఆదుకునే నాధుడు లేకపోవడం ఈ దేశంలో రైతులు



చేసుకున్న పాపం అనేచెప్పాలి. వేదికలెక్కి రైతే రాజు దేశానికి అన్నం పెట్టే వ్యక్తి అనిచెప్పగానే చప్పట్లు కొట్టడమే తప్ప చప్పట్లు కొట్టిన చేతితో మనం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేస్తున్న ఓటును గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఈ దేశాన్ని ఏలుతున్నవారు ఎవరు? లాభపడుతున్నవారెవరు? ముందు చూపు లేకపోతే మనం ఆలోచన చేయకపోతే ఈ సమాజంలో నెలకొన్న పరిస్థితులు మరింత పెరిగిపోయే ప్రమాదం లేకపోలేదు. సమాజంలో అట్టడుగువర్గాల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకొని ప్రభుత్వాలు ప్రస్తుతం పరిపాలిస్తున్న నాయకులలో రైతుల పట్ల సానుభూతితో పరిపాలించే వ్యక్తులు ఎవరు లేరు. ఎందుకంటే గడిచిన 75 సంవత్సరాల కాలంగా రైతును రోజూ పొగుడుతున్నారే తప్ప రైతుకు చేయూత అందించడంలో విఫలమవుతున్నారు. ఎందుకంటేరైతుల పరిస్థితులు దేశంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రైతులు తీవ్రంగా వ్యతిరేకించి చట్టాలు రద్దు చేసే వరకు ఉద్యమించిన విషయాన్ని మనం ఒక్కసారి ఆ స్ఫూర్తిని నెమరవేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం, పండించిన పంట అమ్ముకోవడానికి పోతే కొనేవారు లేక, సరైన ధర లేక తెచ్చిన అప్పులు తీర్చలేక రైతు తన పొలంలోని తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకుపాల్పడుతున్నారు.

ఇది గమనించనంత కాలం రైతుల పరిస్థితులు ఈ విధంగానే కొట్టుమిట్టాడుతాయి. అటవిక సమాజం నుండి నాగరిక సమాజానికి నాంది పలికిన వ్యవసాయ రంగం లాభసాటిగా ఉంటుందా అన్న ప్రశ్న తలెత్తక మానదు. ఎందుకంటే ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు అంగట్లో రైతు పడుతున్న కష్టాలు, ఒక్కసారి నెమరవేసుకుంటే స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయరంగం అంత అనుకున్నంత సులువుగా ఉండదు. మట్టిలో పుట్టి, మట్టిలోపెరగాలి. అప్పుడే వ్యవసాయరంగం అనే పేరు దానికి సరిపోతుంది. ఈ దేశంలో చాలా అమాయకంగా మోసపోతున్నది ఎవరు అనుకుంటే అది రైతే. కాబట్టి రైతును మనం గౌరవించాలి. సహాయపడాలి. రైతుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగాప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో 85 శాతం చిన్న, సన్నకారు రైతులు పంటలు సాగు విషయంలో వెనుక ముందు ఆలోచించవలసి వస్తుంది. ఎందుకంటే ఆరుగాలం కష్టపడితే చేతికి అనేది ఎంత అన్న విషయాన్ని రైతు ఆలోచన చేయాల్సిన రోజులున్నాయి. పంటలు సాగు విషయంలో రైతులు అనుసరిస్తున్న విధానం తరతరాలుగా వస్తున్న విధానాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఆధునిక కాలంలో యంత్రాల వినియోగం పెరిగిపోయిందని చెప్పవచ్చు. చాలా మంది రైతులు అమాయకులని, నిరక్షరాస్యులని మోసం చేసే వారు ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వపరంగా రైతులకు అందుతున్నది ఒక వెంట్రుక శాతంమాత్రమే అనిచెప్పాలి. ఎందుకంటే రైతులకు భరోసా కల్పించడంలో సాగు విధానంలో ఆధునిక పద్ధతుల వివరాలను రోజు మనం పత్రికల్లో మీడియాలో ఊకదంపుడు ఉపన్యాసాలు చూస్తున్నవే, చదువుతున్నవే. 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతింటే ఈ పథకం కిందరైతులకు నష్టపరిహారం అందిస్తారు. ఈ పథకం వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం కలగడం లేదని మెరుగైన బీమా పథకాన్ని తెస్తామని 2019లో దీని నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలిగింది. 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రైతుల రుణమాఫీ ఏకమొత్తంలో మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఐదేళ్ల గడిచిపోతున్నా ఇప్పటివరకు బ్యాంకుల్లో ఉన్న రైతుల లక్ష రూపాయల రుణమాఫీ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెచ్చిన అప్పులు తీర్చడమే కాకుండా కొత్తగా తెచ్చుకున్న రుణాలు కూడా ఈపంటతో తీరుస్తామని రైతులు ఎంతగానో భావించినా అకాల వర్షాల వల్ల అది సాధ్యం కాలేదు. రైతుల్లో మొత్తం రుణమాఫీ కావాలంటే రూ. 20,351 కోట్లు ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు కేవలం రైతులకు రూ. 6,385 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇప్పటికైనా ప్రభుత్వం పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. లేదంటే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు అంటున్నారు. ●

# ప్రజాస్వామ్యం గాడిన పడేదెప్పుడు?

పూసాల సత్యనారాయణ

ఎంకిపెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు హైటెక్ అభివృద్ధి మనిషిని మరణం అంచునకు రాకెట్స్ స్పీడ్‌లో తీసుకెళుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా పరిపాలకులకు అధికారం చెలాయించడం తప్ప కమ్ముకొస్తున్న కాలుష్యాన్ని తరిమి కొట్టలేకపోయారు. స్త్రీలపై లైంగిక వేధింపులకు అత్యాచారాలకు కళ్లెం వేయలేకపోయారు. స్మశానంలో గుట్టలుగా పోగు అవుతున్న శవాలుఅభివృద్ధి కింద లెక్కవేయడమా? మతాలను రెచ్చగొట్టే రాజకీయ పార్టీలుదేశంలో శాంతి మంత్రాన్ని జపించగలవా? జాతీయ గీతం భరత మాత బిడ్డలకు మధుర సంగీతం వినిపించాలి. కాని ఐక్యతలో అపశృతి ఎందుకు? 143.86 కోట్ల వరకు జనాభాను పెంచి చైనాను మించి రికార్డు బద్దలు కొడితే అది అభివృద్ధేనా? దేశంలో మూఢనమ్మకాలు పిజ్జాసెంటర్‌లా విస్తరించితే పెట్రోల్ బంకుల్లా ఆకలి చావులు సంఖ్య పెరిగితే అది కూడా ఒక హైటెక్ అభివృద్ధిగా పిలువబడుతుందా? పాలకులు మతాలకతీతంగా ఉండి నిష్పక్ష పాతంగా నీతివంతంగా పరిపాలిస్తున్నారా? లౌకిక ప్రజాస్వామ్యంలో కులాల చిచ్చు ఎందుకు? పాలకులను ఎన్నుకున్నది ప్రజలే కనుక ఒక్కసారి ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. అక్షరాస్యత ఉన్నవాళ్లు మేధావులు ఎట్టిపరిస్థితుల్లో కూడా నోట్ల కొరకు ఓట్లు అమ్ముకోవద్దు. అప్పుడే ప్రజాస్వామ్య పరిపాలన గాడిలో పడుతుంది. రాజకీయ నాయకులందరూ పాదయాత్రలు చేసేవారే ప్రజలపక్షం ఉన్నవారే. ఎవడు దొంగో ఎవడు దొరో అర్థం అయితే ఓట్లు. మనిషి తింటున్న ప్రతి దానిలో తాగే పానీయాలలో కల్తీ కరోనాలా అభివృద్ధి చెందుతుంది. చట్టాలు ఉన్నా అమలుకు నోచుకున్న పాపాన పోలేదు. మూల్యం చెల్లించుకునేది ప్రజలే కనుక నిగ్గదీసి అడగాలి. ప్రశ్నించే గొంతుక ఉండాలి. ఉద్యమాలు హోరెత్తాలి, పోరాటాలు చేయాలి. అప్పుడే పాలకుల అధికారుల ఆటలు సాగవు. శిలాజ ఇంధనాల వినియోగం కార్బన్ డైక్సైడ్ వంటి గ్రీన్‌హౌస్ వాయువులు ఉద్గారాలు అడవుల నరికివేతలు నదులలో సముద్రాలలో కలుస్తున్న పరిశ్రమల వ్యర్థాలు వాడి పారేస్తున్న ప్లాస్టిక్ విచ్చలవిడిగా వేస్తున్న బోర్లు క్రిమి సంహారక మందులు మొదలైనవి భూగోళాన్ని నిప్పుల కొలిమిలా చేసి భగభగ మండిస్తుంది. ప్రకృతితో గిల్లికజ్జాలు పెట్టుకొని తన గొయ్యిని తానే తవ్వుకునే మనిషి మారేది ఇంకెప్పుడు? ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరాలు మన్‌కిబాత్‌లో ఉన్నాయా? ప్రజలే గ్రహించాలి. కోట్లు కుమ్మరించి ఖజానా ఖాళీ చేసి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళారులకు పంచిన ఫలహారమే అయినప్పుడు వాటితో లబ్ధిపొందిన వారెవ్వరూ! ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి ఆర్థిక మాంద్యం సృష్టించి ప్రజలపై పన్నుల విధించే పాలకులు నేరస్తులు కాదా? రుతువులు గతులు తప్పడానికి అకాల వడగళ్ల వర్షాలకు ప్రకృతి బీభత్సవానికి కారుకులెవ్వరు? చట్టాలు కఠినతరం చేసి ఉక్కుపాదం మోపి పర్యావరణ రక్షణకు చర్యలు వెంటనే చేపట్టాలి. అవగాహన సదస్సులు పెట్టి ప్రజలలో చైతన్యం తీసుకొని రావాలి. గంజాయి మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరుగుతుంటే ప్రపంచమంతా తెలంగాణవైపు చూస్తుంది. ఇదేనా హైటెడ్ అభివృద్ధి? ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఫీజులు ఇష్టారాజ్యంగా పెంచుతుంటే మధ్య తరగతి పోలీసుస్టేషన్‌లు మూఢనమ్మకాల లా వ్యాపిస్తున్న కోర్టులు వీధికో దేవాలయంలా వెలిగిపోతున్న హాస్పిటల్స్ అభివృద్ధికి ఐకాన్ అనుకునేరు సుమీ! ఎంతమాత్రం కాదు. చావుడప్పులతో స్మశానం వైపు తీసుకెళ్లుతున్న దారులు మాత్రమే. కోర్టు తీర్పుల కొరకు రెండు శతాబ్దాలు నిరీక్షించాలా? ఎక్కడుంది లోపం. కోర్టుల పనిదినాలు ఎందుకు పెంచడం లేదు. బడిపిల్లలకు సెలవులు ఇచ్చినట్లు కోర్టులకు అన్ని సెలవులు ఎందుకు? అమూల్యమైన జీవితాలు నిరీక్షణలో గడపాలా? ఇంటి ముందు ఇంకుడు గుంత తవ్వకుండా మొక్కలు పెట్టకుండా ఆస్తిపన్ను కట్టకుండా ఉండే వారిపై చర్యలేవి? ప్రతియేటా నాలాల మరణాలను ఆపలేకపోతుంది ఎందుకు? ఇది జిహెచ్‌ఎంసి చేస్తున్న నిర్వాకమే కదా. చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగానే అవుతుంది. బంగారు తెలంగాణకు మచ్చతెచ్చే అధికారులు ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే. ఎక్కడున్నావ్ కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట అలా ఉంది అధికారుల నిర్లక్ష్యానికి అమాయకమైన ప్రజలు బలైపోతున్నరన్నది నగ్నసత్యం. ఆ దృశ్యాలు ప్రసార మాధ్యమాలలో చూస్తూనే ఉన్నాం. వాహనాల అమ్మకాల జోరెందుకు? కాలం చెల్లిన వాటికి రోడ్డుపై నడిపే అనుమతి ఎందుకు? కొంతకాలం నిషేధించితే కాలుష్యం తగ్గుముఖం పట్టదా? జనావాసాల్లో సెల్ టవర్లు ఎందుకు? విడుదల చేసే రేడియేషన్ మెదుడు కేన్సర్‌కు తలనొప్పికి, గుండె జబ్బులకు కారణం అవుతుందని ఉన్నతాధికారులకు తెలియదా? నేటి టీవీ సీరియల్స్‌లో చేతబడులు, దయ్యాలు, భూతాలు విరివిగా చూపెట్టడమెందుకు? రచయితలు, నిర్మాతలు శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలి. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా కాకుండా సమాజంలో చైతన్యంతెచ్చి మానవీయ విలువలను కాపాడుటకు నడుంబిగించాలి. మతాలతోముడిపడి ఉన్న ఏ రాజకీయపార్టీఅయినా అందరి మన్ననలను పొందలేదు. అధికారం ఎక్కువకాలం నిలబెట్టుకోలేదు. ఇది జగమెరిగిన సత్యం. ఆధ్యాత్మిక ముసుగులో స్వామీజీలు బాబాలు మఠాధిపతులు చేస్తున్న హత్యాచారాలు, హింసలు వెలుగులోకి వస్తున్నాయి. వారికి జైలు జీవితం తప్పడంలేదు. అట్టివారికి సాష్టాంగ నమస్కారం చేయడం, ఎర్రతివాచీలు పరచి స్వాగతం చెప్పడం నివ్వెరపోయే విషయం. ప్రజలు చైతన్యవంతులై పట్టాలు తప్పుతున్న ప్రభుత్వాన్ని సరైన దారిలో పెట్టి నడిపించాలి. ●

# బెడిసి కొట్టిన 'నట రాజకీయం'

సంపత్ గడ్డం

నటనతో ఒకటి, రెండు సార్లు గెలవచ్చు. అలా అనీ ప్రతీసారి నటనతో గెలుస్తామంటే కుదరదు. అటువంటి నట రాజకీయాలకు ప్రజలు సందర్భాన్ని బట్టి ధీటైన సమాధానం ఇస్తూనే ఉంటారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం, కుల, తమ, విద్వేషాలతో ప్రజాస్వామ్యంలో గెలుస్తామనుకోవడం భ్రమే. అందుకు కర్ణాటక ఫలితాలే సాక్ష్యం. కక్ష సాధింపులు, ప్రశ్నిస్తే ఈడీలు, ఐటీల చేత దాడులు చేయించే కక్ష రాజకీయాలు ఎప్పటికీ మంచివి కాదు. ఎన్నికలలో గెలవడం కోసమే బిజెపి పార్టీ ఎత్తులు వేస్తూ అధికారం కోసమే కాచుకొని చూస్తుంటుంది. అలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా అనేక అవినీతి రాజకీయాలకు బిజెపి పాల్పడింది. ప్రత్యక్షంగా స్పష్టమైన మెజారిటీతో గెలవలేని చోట ఇతర పార్టీలను నిలువునా ముక్కలు చేసి, తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా చర్యలను చేపట్టింది. ఇవేకాకుండా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తుంది. కానీ వాటన్నింటినీ కన్నడ ప్రజలు గమనించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారిని పక్కకుపెట్టి మానవత్వ విధానాలకు శ్రీకారం చుట్టారనిపిస్తుంది. మతం కంటే మానవత్వమే ముఖ్యమన్నట్లు స్పష్టమైన తీర్పునిచ్చారు. గతంలో 2018లో బిజెపి 224 స్థానాలకుగాను 104 స్థానాలలో గెలిచింది. కాంగ్రెస్, జెడిఎస్, ఇతరులు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసినప్పటికీ అధికార బలంతో అలా కుదరదని ఎక్కువ స్థానాలు సాధించిన రెండో పార్టీగా బిజెపికి అవకాశం ఇచ్చింది. దీంతో యాడ్యురప్ప బిజెపి నుంచి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ కేవలం ఆరురోజులు మాత్రమే ఆ ప్రభుత్వం కొనసాగింది. ఆ తరువాత కాంగ్రెస్, జెడిఎస్‌లు కలిసి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కాగా కూటమి సిఎం అభ్యర్థిగా కుమారస్వామి బాధ్యతలు చేపట్టారు. కాగా కొన్ని నెలలపాటు కొనసాగిన ఈ సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ రాజీనామాలతో మొదలైన డ్రామా తిరిగి 2019లో బిజెపి సభ్యులను పెంచుకొని విశ్వాస పరీక్షల్లో నెగ్గి మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి యాడ్యూరప్పకు ముఖ్యమంత్రి బాధ్యతలు తిరిగి అప్పగించేలా చేశారు. కాగా రెండు సంవత్సరాల తరువాత తిరిగి బిజెపి అధిష్టానం ఒప్పందంలో భాగంగా బసవరాజ్ బొమ్మైని




2021 జూన్‌లో ప్రకటిస్తూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించారు. తెలంగాణ రాష్ట్రానికి అనుకొని ఉన్న ప్రాంతం కావడంతో మోడీ, అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులుస్వయంగా రంగంలోకి దిగారు. అయినా ప్రజలు మాత్రం బిజెపి కుట్రలను పసిగట్టారనే చెప్పొచ్చు. కుల, మత, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రచారానికి బిజెపి పాల్పడింది. సామాజిక వర్గాల వారిగా ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేసినప్పటికీ బిజెపి కుట్రలను, నాటకాలను కన్నడ ప్రజలు పసిగట్టారని చెప్పవచ్చు. అధికారాన్ని వాడుతూ ప్రతిపక్ష నాయకులపై ఈడీతో దాడులకు పాల్పడింది. అందులో భాగంగా కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై సైతం ఈడీ దాడి చేసింది. ఇదంతా బలమైన నాయకత్వాన్ని అణచాలనే ప్రయత్నం. ఇటువంటి నాటకాలతో అధికారాన్ని చేపట్టగలరేమో కానీ ప్రజల మనస్సులను మాత్రమే గెలవగలరు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ఆయా పార్టీలను చీల్చి తమ ప్రభుత్వాలను బిజెపి ఏర్పాటు చేసుకుంది. ఇటువంటి అనేక సంఘటనలతో ప్రజలు విసుగు చెందుతున్నారు. కర్ణాటక ఎన్నికలలో దక్షిణ ప్రాంతంలో బలపడాలని చూసిన బిజెపికి ఇక్కడ చోటు లేదనే స్పష్టమైన తీర్పును ఇచ్చారు. గతంలో అనేకసార్లు రాష్ట్రపతి పాలనకు కేంద్రంగా మారింది. అటువంటి పరిస్థితి రాకుండా స్పష్టమైన మెజారిటీ ఇస్తూ మరోసారి కుట్ర రాజకీయాలకు తావు లేకుండా చేశారు. ఎన్నికల సమయాల్లో హామీలు ఇవ్వడం, విద్వేషాలు, మత రాజకీయాలతో ప్రజల బతుకుల్లో మార్పురాదు. ప్రజల కోసం ఏర్పడాల్సిన ప్రభుత్వం అధికారం కోసం కుట్రలకు పాల్పడడం నిజంగా దురదృష్టకరం. అవకాశం ఇచ్చిన సమయంలో ప్రజలకు చేసే సంక్షేమం, అభివృద్ధితోనే ప్రజల మన్ననలు పొందుతారు తప్ప నాటకాలతో కాదు. పార్టీ అధికారంలోకి రావాలని కోరుకోవడం తప్పులేదు. కానీ తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా కుట్రలకు పాల్పడడం మంచిదికాదు. ప్రజాస్వామ్యంలో ఎవరెన్ని చేసినా ప్రజలే న్యాయనిర్ణేతలు. నాయకులను కొనుగోలు చేయవచ్చు. కానీ ప్రజలను కొనుగోలు చేయడం ఎవరి వల్ల సాధ్యంకాదు. ఎందుకంటే ప్రజలకు కావాల్సింది సంపద కాదు. సంక్షేమం, ప్రభుత్వం తీసుకునే సంక్షేమ చర్యల వల్లే ప్రజల జీవన స్థితిగతులు మారుతాయి. అటువంటి నిర్ణయాలు తీసుకొని ప్రజలను సామాజిక, ఆర్థిక, సంక్షేమ భద్రత కల్పనతోనే వారి మనసులను గెలుచుకోగలుగుతారు. కక్ష, మత, విద్వేష రాజకీయాలు కాకుండా ప్రజల బతుకులు మార్చే రాజకీయాలకే ప్రజలు పట్టం కడతారు. భవిష్యత్తులో ఇటువంటి తీర్పులే ప్రజా సంక్షేమం కోరే వారినే ఎన్నుకునే అవకాశం ఉంది. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 17 మే, 2023



టిడిపి యువనేత నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో
# ఫస్ట్ సెంచరీ పూర్తి చేసుకుకోవడంపై 'గంటా శ్రీనివాసరావు' ట్వీట్



విశాఖపట్నం మే 16, ప్రభాతవార్త

టిడిపి యువనేత నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో ఫస్ట్ సెంచరీ పూర్తి చేసుకుకోవడం సంతోషంగా ఉంది. జనవరి 27న కుప్పంలో నియోజకవర్గంలో పాదయాత్ర మొదలుపెట్టి ఈ 100 రోజుల్లో 34 శాసనసభ నియోజకవర్గాల మీదగా 1,269 కిమీ పాదయాత్ర చేసి లక్షలాది మంది ప్రజలను చైతన్యవంతం చేయడంలో లోకేష్ గా సఫలీకృతమయ్యారు. మొదట నుంచి వైసీపీ కార్యకర్తలు, పోలీసుల నుంచి అనేక అవరోధాలు ఎదుర్కొంటూ, ఏ మాత్రం వెనక్కు తగ్గకుండా పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఎక్కడా జోష్ తగ్గలేదు. ఉరిమే ఉత్సాహంతో దూసుకుపోతున్నారు. భయంకరమైన వేసవి ఎండలు, మధ్యలో కొన్ని రోజులు ఎడతెరిపి లేకుండా వర్షాలను తట్టుకొంటూ ఈ సర్కారుని గద్దె దింపేందుకు యువగళమై మీరు వేస్తున్న అడుగులు 4000 కిలో మీటర్ల దిగ్విజయంగా పూర్తి చేయడం ఖాయమని స్పష్టమైపోయింది. అది మూడు రోజుల ముచ్చటే... యువగళం పాదయాత్రతో టిడిపికి ఒరిగేది లేదు... వైసీపీకి తరిగేది ఉండదు... అంటూ వైసీపీ నేతలందరూ అవహేళనలు మిగతా 7లో

# ఎపిలో స్టార్టప్‌లకు భారీ ప్రోత్సాహం
-ఎంపి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం,మే16,ప్రభాతవార్త

రాష్ట్రంలోని స్టార్టప్‌లన్నింటిని ఒకే చోట అన్ని పరిష్కారాలు లభించేలా ఎపిస్టార్టప్ డాట్ ఇన్ పేరుతో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ఏర్పాటు చేయడమేకాకుండా వాటికి అవసరమైన నిధులను సమకూర్చేవిధంగా ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాజ్యసభ సభ్యుడు,వైఎస్ఆర్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. ప్రారంభంలో రూ.200కోట్ల నిధులతో స్టార్టప్‌లకు ఆర్థిక సాయం అందించనున్నారని తెలిపారు. విశాఖలో ఏడు స్టార్టప్‌లకు సాయానికి సంప్రదింపులు చేసినట్టు ఆయన చెప్పారు.

## వైఎస్సార్ మతస్యకార భరోసా
రాష్ట్ర వ్యాప్తంగా సముద్రంపై వేటకు వెళ్ళే 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు మిగతా 7లో

# రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం
ముఖ్యఅతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగత్‌కిషన్‌రావు కరాద్ -రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు -వ్యవసాయి శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి


7లో


# విశాఖ స్టీల్ ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద ఉద్రిక్తత
-యువ కార్మికులకి, పోరాట కమిటీ నాయకుల మధ్య గొడవ


7లో



వైఎస్సార్ మత్స్యకారుల భరోసా కార్యక్రమంలో పాల్గొన్న
# ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్


7లో

# ఏ ఇంటి కుళాయి ఆ ఇంటికే ఏర్పాటు
డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు


7లో

త్వరలో సీఎం జగన్ చేతుల మీదుగా
# గాజువాకలో 20వేల పట్టాల పంపిణీ
-విశాఖజిల్లా వైసీపీ పార్టీ ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి



7లో

ఇండివరం నుంచి 70 టిడిపి కుటుంబాలు
# వైసీపీలో చేరిక


7లో

# సీఎం జగన్మోహన్‌రెడ్డికి మత్స్యకార సమస్యలు పరిష్కారం
మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జానకిరామ్


7లో

ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ కంటే
# వ్యూహకర్తలకే మీడియా ఎక్కువ ప్రచారం
-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధించినా ఆ పార్టీకి సలహాదారులుగా పనిచేసినవారికి మీడియాలో కాస్త ఎక్కువ ప్రచారం ఈ మధ్య లభిస్తుంది ఫలితాలు వెలువడిన రెండు మూడు రోజులకు ఆయా పార్టీ ల వ్యూహకర్తల గురించి పత్రికలు, న్యూస్ వెబ్సైట్లలో న్యూస్ టెలివిజన్ చానల్స్‌లో కథనాలు వస్తున్నాయి. ఇలాంటి విషయాలు మీడియాలో వచ్చే దోరణి భారతదేశంలో 2014నుంచీ ఎక్కువైంది. నాటి ప్రశాని కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన 1984 డిసెంబర్ నెలాఖరు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రీడిఫ్యూజన్ అనే అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజెన్సీ సేవలనుమిగతా 7లో

# వైవి సుబ్బారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వాసుపల్లి


7లో

# మన్యంలో మసకబారుతున్న తునికాకు సేకరణ పనులు


7లో

కీసం రామకృష్ణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేట్‌లో
# పదవి వైకాపా వర్గాల్లో సంతోషం


7లో

# దేశభక్తిగీతాలపై విద్యార్ధులకు పోటీలు



నక్కపల్లి, మే 16 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయ అధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు దేశభక్తిగీతాలపై పోటీలు నిర్వహించారు. ఈసంధర్భంగా చిన్నారులు కట్టాహేమ, గాలిరేష్మాంబిక, గట్టెంపూజిత, వీరంతా జయజయజయ ప్రియభారత జనయిత్రి దివ్యధాత్రి వందనం అభివందనం, ఓభరతమాత వందనం, ఎగిరింది ఎగిరింది ఎర్రకోటపై జెండా,, అనే గీతాలను చక్కగా ఆలపించారు. దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమరులైన దేశనాయకులపై గౌరవం, అవగాహన కలుగుతుందని గ్రంధాలయఅధికారి కెజనార్ధన్ అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు చదవడం మాకిష్టం కార్యక్రమం

నక్కపల్లి, మే 16 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం రాజయ్యపేట హైస్కూలులో తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రధానోపాధ్యాయులు బిఆర్అప్పారావు ఆధ్వర్యంలో చిన్నారులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నక్కపల్లి హైస్కూలు ఉపాధ్యాయుడు ఎన్విఎస్ ఆచార్యులు ముఖ్యఅతిధిగా పాల్గొని చిన్నారులచే పంచతంత్రకథలను చదివించి వారిచే స్వంతమాటల్లో చెప్పించారు. ఆయన స్వయంగా కథలపుస్తకాలు తీసుకువచ్చి విద్యార్ధులకు అందించి చదివించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్రశిక్షా ఆధ్వర్యంలో పాఠశాలల్లో అందుబాటులో ఉన్న కథలపుస్తకాలను ఇండ్లకు ఇచ్చి చదివించే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. విద్యార్ధులు వారికున్న సందేహాలను పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులను అడిగి నివృత్తిచేసుకుంటున్నారని అన్నారు. శెలవురోజుల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం విద్యార్ధుల భావిజీవితాలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. వేసవి ఎండల్లో తగుజాగ్రత్తలు పాటిస్తూ ఈకార్యక్రమాలను దిగ్విజయం చేయాలన్నారు.

# హేచరీలపై ఎంఆర్ఓ హెచ్చరిక



పాయకరావుపేట, మే 16 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో నిభందనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న హేచరీలపై చర్యలు తీసుకోనున్నట్లు ఎంఆర్ఓ జయప్రకాష్ తెలియచేసారు. మండలంలో వెంకటనగరం గ్రామపంచాయితీ రాజానగరం గ్రామాన్ని ఆనుకుని ఉన్న 50ఎకరాలలో రొయ్యలచెరువులు ఏర్పాటుకారణంగా చెరువులనుండి విడిచిపెడుతున్న వ్యర్ధకలుషితం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను వినతిపత్రం ద్వారా గ్రామసర్పంచ్ వంకారమణ మంగళవారం గ్రామస్తుల సమక్షంలో ఎంఆర్ఓకు అందచేసారు. మత్స్యశాఖనుండి ఎటువంటి అనుమతులు లేవని, ఫిషరీస్ ఎడి విద్యుత్‌సరఫరా తొలగించమని ఇచ్చిన ఆదేశాలను అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. రొయ్యలచెరువు బురదను ఊరిమీదకు వదిలివేయడంతో గతంలో రాజానగరం గ్రామంలో డెంగీ విషజ్వరాలతో గ్రామస్థులు ఎదుర్కొన్న వర్ణనాతీతమైన ఇబ్బందులను తెలియచేసారు. గ్రామంలో రొయ్యలచెరువులు అధికంగా ఉండటంతో వెంకటనగరం, రాజానగరం ఈరెండుగ్రామాలప్రజలకు త్రాగునీరు ఉప్పునీరుగా మారిపోవడంతో మంచినీరు లేక దాహార్తితో గొంతులు ఎండిపోతున్నట్లు తెలిపారు. ఏళ్ళతరబడి ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. రొయ్యలచెరువుల నిర్వాహకులకు ఒల్టాచట్టం ప్రకారం బోర్లువేసే అనుమతులు గతంలో ఎంఆర్ఓ ఇవ్వలేదన్నారు. నీటిపారుదలశాఖనుండి కాలువలోనికి విడిచిపెట్టేఅనుమతులు ఏకోశానా లేవన్నారు. వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖలనుండి అనుమతులు లేవని తెలిపారు. అనుమతులు లేకుండా యధేచ్ఛగా మత్స్యకారుల మనుగడ, జీవనోఫాదిని దెబ్బతీసే రొయ్యలచెరువులను సీజ్‌చేసి గ్రామప్రజలను రక్షించాల్సిందిగా సర్పంచ్ వెంకటరమణ ఎంఆర్ఓ జయప్రకాష్‌కు విజ్ఞప్తిచేసారు. దీంతో ఎంఆర్ఓ జయప్రకాష్ రొయ్యలచెరువు నిర్వాహకులకు తక్షణం మీవద్ద చెరువుల ఏర్పాటుకు సంభందించి ఉన్న అనుమతులు చూపాలని లేనిపక్షంలో చర్యలకు వెనుకాడమని ఫోన్‌ద్వారా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సూరాడత్రినాద్, గరికినదారబాబు, గరికిన నూకతాత, పిరాదిశ్రీను, గరికిన జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# 18 వేల పాఠ్యపుస్తకాలు పంపిణీ

రాజవొమ్మంగి, మే 15, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 100 పాఠశాలలకు వచ్చిన 18 వేల పాఠ్యపుస్తకాలను సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందిస్తున్నట్లు మండల విద్యాధికారి కె.తాతబ్బాయదొర తెలిపారు. 2023..24 విద్యాసంవత్సరంలో భాగంగా 40 వేల పాఠ్యపుస్తకాలు అవసరమని ప్రతిపాదనలను పంపామని అన్నారు. ఈకార్యక్రమంలో సిఆర్పీలు విష్ణు, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, సతీష్, మంగరాజు, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.ఎస్ గోడౌన్‌లో వస్తువులు నాణ్యతలను తనిఖీ



రాజవొమ్మంగి, మే 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఉన్న మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్‌లో డిపోలకు తరలించడానికి సిద్ధంగా ఉన్న బియ్యం, కందిపప్పు, ఇతర నిత్యావసర వస్తువుల నాణ్యతను సోమవారం సివిల్ సప్లయిస్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్ యం.అనూష తనిఖీ చేసారు. కందిపప్పు 30 గ్రాములు తీసుకుని దానిలో తేమ, పాడయిన పప్పు, వంకరలుగా ఉన్న పప్పులను పరిశీలన జరిపి నాణ్యతగా ఉన్నట్లు నిర్ధారించారు. ఈకార్యక్రమంలో గోడౌన్ సూపరిండెంట్ ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎన్టీపిసి సింహాద్రిలో ప్రారంభమైన స్వచ్ఛతా పఖ్వాడా

పరవాడ, మే16, ప్రభాతవార్త



స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమంను విజయవంతం చేయాలని ప్రొజెక్టు హెడ్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమం ప్రారంభమైయ్యిది. ఉదయపు నడకతో జిజియం సంయ్‌కుమార్ సిన్హా ప్రారంభించారు. నడక అనంతరం దీపాం జలినగర్‌లో జరిగిన స్వచ్ఛతా కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంభ సభ్యులు, పాఠశాల విద్యార్ధులు తదితరులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్టీపిసి సింహాద్రి లో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమాల్లో భాగంగా ఇనెల 16 నుండి 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమాల్లో దీపికాలేడిస్ క్లబ్ అద్యక్షులు అంజు సిన్హా, బిబిపిఎస్ పాఠశాల విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా పరిశ్రమల్లో ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేయించాలి

**- జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ**

పరవాడ, మే16, ప్రభాతవార్త




తరుచు అనారోగ్యంతో ఫార్మా పరిశ్రమల్లో ఉద్యోగులు, కార్మికులు మృతి చెందడం భాదాకరమైన విషయమని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవార ం అయన విలేఖర్లతో మాట్లాడుతు ఫార్మా పరిశ్రమలో విధి నిర్వాహణలో ఉన్న కొందరు కార్మికులు, ఉద్యోగులు అనారోగ్యంతో మృతి చెందారని ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు చెపుతున్నాయని వీటిపై తమకు నమ్మకం లేదని అన్నారు.ఫార్మా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ప్రతి 6నెలలకు వైద్య పరీక్షలు చేయించాల్సి ఉందని అన్నారు. కేవలం కొన్ని పరిశ్రమలే తమ ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేయిస్తున్నాయని అన్నారు.వైద్య పరీక్షలు చేయని కారణంగా ఉద్యోగులు, కార్మికులకు ఉన్న అనారోగ్య సమస్యలు తెలియడం లేదని అలాగే వారికి తగిన రక్షణ ఉండడం లేదని అన్నారు. ఫార్మా పరిశ్రమల్లో ఉద్యోగాలకు వచ్చె వారికి మొదట వైద్య పరీక్షలు నిర్వహించి తరువాత వారికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తె విధి నిర్వాహణలో ఉద్యోగులు ప్రాణాలకు రక్షణగా ఉంటుందని అన్నారు.విధి నిర్వాహణలో మృతి చెందిన కార్మికులు, ఉద్యోగుల కుటుంభాలకు యాజమాన్యాలు తగిన న్యాయం చేయాలని తాము కోరుతున్నామని అన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మెయిన్‌రోడ్డుపై వ్యాపారం

**షాపు నుండి మెయిన్ రోడ్డు వరకూ సామాన్లు పేరుస్తున్న వైనం**

**ఇబ్బంది పడుతున్న ప్రజలు - చోద్యంచూస్తున్న సంబంధిత అధికారులు**



పాయకరావుపేట, మే 16 ప్రభాతవార్త

అవకాశం ఇస్తే చంకెక్కేస్థారన్న చందంగా బండెనక బండికట్టు పదహారు బండ్లుకట్టుఅనే పాటమాదిరిగా పాయకరావుపేటలో వ్యాపారుల పరిస్థితి తయారైంది. వ్యాపారం చేసుకునేందుకు ఒకపాన్‌షాపు అద్దెకు తీసుకుని అందులో రెండుషాపులకు పట్టేసరుకు షాపులముందు పేర్చేస్తున్నారు. దాదాపు మెయిన్‌రోడ్‌వరకూ సుమారు నాలుగైదు అడుగులు గ్యాప్ వదిలిపెడుతున్నారు. అన్ని షాపులవాళ్ళు ఈపనిచేయడం లేదు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ప్లంబింగ్ ఐరన్‌షాపుల వాళ్ళు అలాగే పండ్లదుకాణంవాళ్ళు ఇలా నిభందనలకు విరుద్దంగా షాపులు నడుపుతున్నారు. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్న షాపులపై సంభందిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో ఎవరికీ అర్ధం కావడంలేదు. పంచాయితీ, పోలీస్ శాఖలకు చెంది అధికారులు స్పందించాలి. నిభందనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న ఈషాపులవల్ల ట్రాఫిక్‌సమస్య కూడా తలెత్తేఅవకాశం కూడా లేకపోలేదు. ఈదుకాణదారులు షాపుల్లో తమ సరుకులు పెట్టుకుని వ్యాపారంచేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సిఎం జగన్‌కు మత్స్యకారులు అభినందనలు

**జగన్ చిత్రపటానికి పాలాభిషేకం**

పాయకరావుపేటరూరల్, మే 16 ప్రభాతవార్త



మత్స్యకారకార్పోరేషన్ డైరెక్టర్ చోడిపల్లిశ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని వెంకటనగరం గ్రామంలో మత్స్యకారులు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. మత్స్యకారగ్రామాల్లో చేపలనిషేదం సంధర్భంగా ఈరోజు సియం జగన్మోహన్‌రెడ్డి మత్స్యకారులకు సంభందించిన అకౌంట్‌లో ఒక్కొక్క కుటుంబానికి రూ10వేల చొప్పున సొమ్ములను వేసారు. ఈమేరకు జగన్మోహన్‌రెడ్డికి అభినందనలు తెలియచేస్తూ మత్స్యకార గ్రామాల ప్రజలు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈకార్యక్రమంలో వెంకటనగరం, రాజానగరం ఆయాగ్రామాల వైసిపినాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు బస్సు, లారీ యజమానులకు సూచనలు



**-డిఎస్పీ సత్యనారాయణ**

పరవాడ, మే16, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు బస్సు, లారీ యజమానులు సక్రమమైన భద్రతా సూచనలు పాటిస్తు నైపుణ్యం గల డ్రైవర్లతో వాహనాలు నడపాలని పరవాడ పోలీస్ సబ్ డివిజన్ పర్యవేక్షణాధికారి కెవి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఫార్మాసిటిలో గల డిఎస్పీ కార్యాలయంలో బస్సు, లారీ యజమానులతో రోడ్డు ప్రమాదాల నివారణ , పాటించాల్సిన సూచనలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల నివారణకు బస్సులు, లారీలను పూర్తి కండీషన్‌లో ఉంచాలని అన్నారు. రోడ్డు భద్రతా సూచనలు పాటిస్తు వాహణాలను తిప్పినట్లు అయితే ప్రమాదాల నివారణకు దోహదపడవచ్చని అన్నారు. అనధికార స్థలాల్లోను, రోడ్డు ప్రక్కల వాహణాలను పార్కింగ్ చేయడం మానుకోవాలని సూచించారు. వాహణ డ్రైవర్లకు పూర్తి స్థాయిలో ట్రాఫిక్ సిగ్నల్సు పై అవగాహన కల్పించడం ద్వారా కూడాఈ ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.బస్సులు, లారీలుకు ప్రభుత్వ సూచనలు మేరకు అన్ని అనుమతులు తీసుకుని వాహణాలను రోడ్డుపై నడపాలని అన్నారు. ఓవర్ లోడ్‌లతో లేకుండా వాహణాలను నడిపితే వాహణం పూర్తి స్థాయిలో డ్రైవర్ నియంత్రణలో ఉంటుందని అన్నారు.ఈసమావేశంలో పరవాడ సిఐ పి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు ఉపాధ్యాయులపై సమగ్ర సమాచారంతోనే కేసులు

**రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడవాళ్లి**

రంపచోడవరం/ రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థినులు పట్ల ఐదుగురు ఉపాధ్యాయులు లైంగికంగా వేదించినట్లు తమ పోలీసులు సమగ్ర విచారణ జరిపిన తరువాత కేసులు నమోదు చేయడం, అరెస్టు, కోర్టులో హాజరు పర్చిన పిదప రిమాండ్‌కు తరలించడం జరిగిందని రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహళ్లి అన్నారు. మంగళవారం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో సిఐ షేక్ బాజీలాల్ అద్యక్షతన జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఎఎస్పీ మాట్లాడుతూ గ్రామసచివాలయ మహిళా పోలీసులు ద్వారా గ్రామాల్లో చిన్నారులకు గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ కె.షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ





రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జెడ్డంగి, లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో మే 16 జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మంగళవారం పిహెచ్‌సి వైద్యాధికారులు ఆద్వర్యంలో ర్యాలీ, అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగింది. దోమలు పుట్టకుండా, కుట్టకుండా దోమలు వల్లే వ్యాధులను నిర్మూలిద్దామంటూ ర్యాలీలను చేసారు. రాజవొమ్మంగిలో జరిగిన కార్యక్రమంలో డా.ఉషశ్రీ మాట్లాడుతూ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు, పిహెచ్‌సిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలపై వివరించారు. ఈకార్యక్రమాల్లో జెడ్డంగి డా.సుజి, డా.యామిని ప్రియ, లాగరాయి డా.రవీంద్ర, డా.శ్రీదుర్గ, రాజవొమ్మంగి డా.ఉషశ్రీ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, వైద్యసిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# అడవివరం శాఖ గ్రంథాలయంలో ఇండోర్ గేమ్స్, బాల గేయాలపై శిక్షణ


పెందుర్తి మే16 ప్రభాతవార్త



అడవివరం శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారము, రీసోర్స్ పర్సన్ బి.బి.రాజేంద్రప్రసాద్ ,విద్యార్ధులచే ఇండోర్ గేమ్స్ ఆడించి ,బాలల గేయాలు నేర్పించారు. లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక నేత జి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ,పుస్తకం మన నమ్మకాన్ని నిలబెడుతుందని, సమ్మర్ క్యాంప్ ,గోప్ప అవకాశమని ,కావున ప్రతి ఒక్క విద్యార్ధి దీనిని సద్వినాయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యల్లమ్మ ,పాఠకులు మెహన్ ,లక్ష్మణ్, అజయ్ ,వరలక్ష్మి తదితరలు పాల్గోన్నారు. అనంతరం విధ్యార్ధులకు బాలలకు చాక్లెట్ ,బిస్కెట్లు ,పంపిణి చేశారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**ముఖ్యఅతిధిగా జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ**



ఆరిలోవ, మే 16, ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని మంగళవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ కాలనీలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్యఅతిధిగా జీవీయంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు గల కరణాలను ప్రజలకు వివరించారు. ఈ వ్యాధి ప్రబలదానికి గల కారణాలను నివారణ మార్గాలను వారికి తెలియజేశారు. మలేరియా, డెంగు కరపత్రాలు ఇంటింటికి పంచిపెట్టారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పని సరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, జీవీయంసీ అధికారులు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యత పరిరక్షణ ప్రతీఒక్కరి బాధ్యత

**అటవీశాఖ ఆధ్వర్యంలో మంప, రేవళ్లలో అవగాహనా కార్యక్రమాలు**



కొయ్యూరు, మే16, ప్రభాతవార్త

పర్యావరణ సమతుల్యత పరిరక్షణ సమాజంలో ప్రతీఒక్కరి బాధ్యతని పెదవలసరేంజ్ ఎఫ్ఆర్ఒ కె.జగదీష్, కొయ్యూరు ఎఫ్ఎస్ఓ కె.సింహాద్రి అభిప్రాయపడ్డారు. డిఎఫ్ఓ సిహెచ్.సత్యనారాయణ, సబ్‌డిఎఫ్ఓ ఎన్ఎస్‌బిరాజు ఆదేశాలమేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రేవళ్ల, మంప గ్రామాల్లో స్థానిక ప్రజలకు పర్యావరణసమతుల్యతపై అవగాహనా కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ-ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతీఒక్కరూ విడనాడాలని కోరారు. ప్లాస్టిక్ వాడకంవలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ సమాజంలోని ప్రతీఒక్క పౌరుడు విధిగా పాటించాలని, తోటిప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నంచేయాలని వారు కోరారు. అడవులను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ జివినూకరాజు, ఎం.నాగేశ్వర్రావు, ఆర్.రాకేష్‌కుమార్, కె.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం

పెందుర్తి మే 16 ప్రభాతవార్త



స్థానిక 98 వార్డు సింహచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రములో రోగులు పై సిబ్బంది నిర్లక్ష్యం వహించారు. మంగళవారము సాయంత్రం కుక్క కాటుకు వెక్సిన్ కోసం వెళ్లగా కేవలం టి.టి.వేసి గోపాలపట్నం వెళ్ళమని చెప్పడంతో 5 సంవత్సరా బాలుడిని హుటహుటా గా గోపాలపట్నం తీసుకువెళ్ళారు. అసలు విషయం ఏమిటి అంటే వేక్సిన్ ఉండి కూడా లేదు అని పంపించారు. సిబ్బంది ని నీలదీయగా తాళాలు లేవు అని సమాధానం చెప్పడం సిబ్బంది నిర్లక్ష్యం కి నిధర్శం.

# గిరిజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలు

**గిరిజన సంఘం మండల మహాసభలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సూరిబాబు**

కొయ్యూరు, మే16, ప్రభాతవార్త




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, గిరిజన చట్టాలను, హక్కులను కాలరాస్తున్నాయని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సరుమూర్తిసూరిబాబు ఆరోపించారు. మంగళవారం మండలంలోని చింతలపూడిలో గిరిజన సంఘం మండలమహాసభ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ, వాల్మీకి, బొంతు, ఒరియా బిసికులస్థులను ఎస్టీజాబితాలో చేర్చడానికి తీర్మానం చేయడం అన్యాయమన్నారు. ఈ తీర్మానాన్ని రాష్ట్రప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. హైడ్రోపవర్‌ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దుచేయాలని కోరారు. జిఓనెం.3ని పునరుద్ధరించాలని, 1/70చట్టాన్ని , అటవీహక్కులచట్టం 2006ను పటిష్టంగా అమలుచేయాలని ఆయన కోరారు. వివిధ శాఖల్లో ఖాళీగా పోస్టులను భర్తీచేసి, గిరిజననిరుద్యోగులకు ఉపాధి కలికపంచాలన్నారు. మామిడి,జీడిమామిడితోటలు నష్టపోయినవారికి నష్టపరిహారం అందించాలని కోరారు. మండలకేంద్రంలో 50పడకల ఆసుపత్రి ఏర్పాటుచేయాలన్నారు. నూతన అటవీఫాలసీని రద్దుచేయాలని, డిఎస్సీద్వారా నూరుశాతం గిరిజనులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కొండపోడురైతులకు పట్టాలు మంజూరుచేయాలన్నారు. గిరిజనులు పండించేపంటలను ఐటిడిఎ జిసిసిద్వారా కొనుగోలుచేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియుమండలనాయకులు వై.అప్పలనాయుడు, గిరిజనసంఘం నాయకులు పాంగిగంగరాజు, జె.పెంటయ్య, ఎల్.రమేష్, ఎ.వరహాలు, శ్రీను, మల్లేసు, రాంబాబు, మేడాకన్నాయమ్మ, కె.రాజులమ్మ, పి.బొజ్జన్న, కె.శంకర్, కన్నాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం మండల అధ్యక్షులుగా జంపా పెంటయ్య

**కార్యదర్శిగా పాంగి గంగరాజు -పన్నెండు మంది కార్యవర్గ సభ్యులు**



కొయ్యూరు, మే16, ప్రభాతవార్త

గిరిజన సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండలంలోని చింతలపూడిలో నిర్వహించిన మండల మహాసభ అనంతరం ఎన్నుకున్నారు. ఈమేరకు మండల గిరిజన సంఘం అధ్యక్షుడుగా జంపాపెంటయ్య, కార్యదర్శిగా పాంగిగంగరాజు ఎన్నికవగా, పన్నెండుమంది కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతలన కార్యవర్గసభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ-మండలంలో గిరిజనసమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని, పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సరుమూర్తి సూరిబాబు, సిఐటియు మండలనేత వై.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పక్కా గృహాలు మంజూరు చేయని ప్రభుత్వం

మాకవరపాలెం మే 16 ప్రభాతవార్త



అర్హులైన పేదవారికి పక్కాగృహాలు మంఊరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమయ్యిందని నర్సీపట్నం నియోజవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్చి రాజానా సూర్యచంద్ర దుయ్యపట్టారు. ఈమేరకు మంగళవారం మండలంలోని రామన్నపాలెంలో జనంకోసం జనసేన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా సూర్యచంంద జనసైనికులతో కలిపి ప్రతీ ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హులయినప్పటికి పక్కాగృహాలు మంజూరు చేయలేదని కొందమంది అమన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో నిజమైన అర్హులకు పక్కాగృహాలు మంజూరుచేయలేదని వైసిపి ప్రభుత్వ పాలనలో పేదలను పూర్తిగా విస్మరించారని అయన విమర్శించారు. అన్‌రాక్ కంపెనీలో భూములు కోల్పోయిన రైతులకు అందవలసిన రాయితీలు ఇప్పటికి అందలేదన్నారు. ప్రజన పక్షాన ప్రజా సమస్యలుపై పోరాటం చేసేందుకు జనసేనపార్టీ ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందని సూర్యచంద్ర తెలిపారు. ప్రజల సమస్యలు నర్సీపట్నం అర్‌డిఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో చుక్కా అప్పలనాయుడు కలిసిరెడ్డి అప్పలనాయుడు చుక్కప్రశాంత్ సరళ అర్జున శ్రీను నమ్మిరమణరాజు మాకవరపాలెం మండల నాయకులు సంతోష్ శివ పాల్గోన్నారు.

# భానుడి భగభగలు.. ఉక్కపోతతో బెంబేలు

చింతూరు మే 16 ప్రభాతవార్త

చింతూరులో మంగళవారం ఎండవేడికి తట్టుకోలేక జనాలు అల్లాడిపోయారు. సూర్యుడి భగభగలకు తోడు కొంచెం కూడా గాలిలేక, కనీసం ఆకులు కదలక ఉక్కపోతతో మిట్టమధ్యాహ్నం ప్రాణాలు ఉక్కిరి బిక్కిరి అయిన పరిస్దితి. వాతవరణ శాఖ తాజా హెచ్చరికలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత మరో మూడు నాలుగు రోజులు ఉండవచ్చని సూచిస్తున్నారు. సో వడదెబ్బకు గురికాకుండా తప్పని సరి పరిస్దితిల్లో మాత్రమే ఉదయం 11గంటల తరువాత సాయంత్రం 5గంటల లోపు బయటకు వెళ్ళాలి తప్ప, సాధ్యమైనంతవరకు బయటకు వెళ్ళకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవటం,మంచినీళ్ళు ,మజ్జిగ, వంటి పానియాలను ఎక్కువగా తీసుకోవటం వంటివి చేయాలి. వృద్దులు, చిన్నపిల్లలకు మరింత ప్రమాదమైన పరిస్దితి. మిట్టమధ్యాహ్నం ఉష్ణోగ్రతలు 43నుంచి 46 డిగ్రీల మధ్య దోభూచులాడుతున్నాయి. కాబట్టి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తూ ఈ కథనం.

# రహదారి నిర్మాణ పనులతో ప్రమాద భరితంగా మారిన రోడ్డు

**అధిక వేగంతో ముంచుకొస్తున్న ప్రమాదాలు - చింతూరు-భద్రాచలం రహదారి జరభద్రం**



చింతూరు మే 16 ప్రభాతవార్త

చింతూరు-భద్రాచలం మద్య రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. 65కిలోమీటర్లు ఉన్న జాతీయ రహదారి యన్‌హెచ్ 30పై రోడ్డు వైడల్పుతో పాటు రెండువైపులు 1.5మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నారు. ప్రమాదల శాతాన్ని తగ్గించటం కోసం మూలమలుపులు అధికంగా ఉన్నచోట రోడ్డును నిటారుగా మార్చి 80కిలోమీటర్ల వేగంతో ఉన్న వాహనం సైతం సునాశంగా మలుపును దాటేలా చర్యలకు శ్రీకారం చుట్టారు.అయితె రోడ్డు నిర్మాణం అక్కడక్కడ జరగటం,నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కావటంతో వాహనాల రద్దీ పెరిగింది. దాంతో ప్రమాదాలు నిత్య కృత్యంగా మారాయి. చింతూరు మండలం గంగన్న మెట్ట సమీపంలో రెండు రోజుల వ్యవధిలో నాలుగు ప్రమాదాలు జరిగాయి అంటె పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. కాబట్టి ఈ రోడ్డుపై వాహనాలు నడిపేవాళ్ళు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న విషయాన్ని గమనించి జాగ్రత్తగా వాహనాలను నడపాల్సి ఉంది. లేకుంటె ప్రమాదం జరిగిన తరువాత ప్రత్యాతాప పడ్డా ఫలితం ఉండదు. సో జరభద్రం మరి..

## రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

ప్రాధాన్యత రంగానికి బ్యాంకర్స్ ఇవ్వాల్సిన రుణాలు వాటి లక్ష్యాల కంటే తక్కువగా ఉన్నాయని ప్రైవేట్ బ్యాంకులు రుణాలు తక్కువగా ఇస్తున్నాయని కౌలు రైతులకు లోన్ పెంపు చేయుటకు ప్రభుత్వం చర్యలు తసీఉకున్నప్పటికీ ఇంకా ఆశించిన స్థాయిలో ఫలితాలు ప్రైవేట్ బ్యాంకులు చూపించడం లేదని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అన్నారు. విశాఖలోని దసపల్లా హోటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కేంద్ర ఆర్ధిక శాఖ సహాయ మంత్రి భగత్‌కిషన్ రావు కరాద్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకి ఇస్తున్న రుణాలు , టిడ్కో హౌసింగ్‌కి ఇచ్చే లోన్లు మరింత పెంపుదల చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ఫైనాన్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శంషేర్ సింగ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో స్టార్టప్‌లకు భారీ ప్రోత్సాహం

5వ పేజీ తరువాయి

వేట నిషేధ సమయం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ మధ్య కాలంలో ఆ కుటుంబాలు ఇబ్బందిపడకూడదని ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున రూ.123.52 కోట్ల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విడుదల చేసారు.

### అత్యధిక మహిళా పోలీస్‌లు ఉన్న రాష్ట్రం ఎపి

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యధిక మహిళా పోలీస్‌లున్న రాష్ట్రంగా నిలిచిందని విజయసాయిరెడ్డి అన్నారు. జాతీయస్థాయిలో 11.75 శాతం మహిళా పోలీసులులంటే ఎపిలో అది 21.76శాతం .ఇవి కేంద్రహోంశాఖ గణాంకాలు తెలియచేస్తున్నాయని చెప్పారు. మహిళా సాధికారికతలోను దేశంలో మనమే నంబర్‌వన్‌గా నిలిచాయని చెప్పారు.

### సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

భారతదేశంలో వ్యవసాయ విధానంలో సానుకూల మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని, సేంద్రాయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. రసాయినిక ఎరువులు, పురుగుల మందుల అనవసర వినియోగాన్ని నివారించాలని కోరారు. ఆరోగ్యకమైన , లాభదాయకమైన వ్యవసాయ పద్ధతుల పునరుద్ధరణ దిశగా వ్యవసాయ మంత్రిత్వశాఖ చొరవతీసుకోవాలని కోరారు. గత 3-4 దశాబ్దాల్లో ఆహార పదార్థాల్లో పోషకాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కల్గిస్తోంది. మాంసకృత్తులు, కాల్షియం, భాస్వరం, రిటోప్లావిన్, విలమిన్ సి ఇప్పుడు తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలలో అందుబాటులో లేవని శాస్త్రీయ అధ్యయనాలు చూపించాయన్నారు. 538 కోట్ల వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద చేపలవేట నిషేధకాలానికి 1.23 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు సంవత్సరానికి 10 వేలు సహాయం అందచేస్తానని సిఎం తన హామీని మంగళవారం పూర్తిచేసారు. ప్రత్యక్ష, తక్షణ, ప్రభావంతమైన ఉపశమనం ఈ ప్రభుత్వ లక్షణంగా విజయసాయిరెడ్డి వివరించారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద ఉద్రిక్తత

గాజువాక, మే 16, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారం కార్మికులు కదం తొక్కారు వేతనాలు పెంచాలంటూ స్టీల్‌ప్లాంట్ పరిపాలనా భవనాన్ని ముట్టడించారు. సెయిల్ తరహాలో తమకు వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌కు వెళ్ళే అన్ని మార్గాల్లో బైఠాయించి వాహనాల రాక పోకలను అడ్డుకున్నారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో స్టీల్‌ప్లాంట్ కార్మికులు పరిపాలనా భవనం ముట్టడికి రావడంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. దీంతో కార్మింకులు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అరేళ్లగా వేతన ఒప్పందాన్ని అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆందోళన చపట్టారు. మంగళవారం విశాఖ స్టీల్ ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ దగ్గర అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈనిరసన కార్యక్రమంలో ఆందోళనకారులు అడ్మిన్ బిల్డింగ్‌లోకి ప్రవేశించాలని ప్రభుత్వం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు ఆందోళన కారులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కార్మాగారం పరిరక్షణ అందరిపై ఉందని రేయిపగలు శ్రమిస్తున్న ఉక్కు కార్మికులకు బకాయిలు వెంటనే చెల్లించాలని ఉక్కు ఉద్యోగుల గౌరవ వేతనం పెంచాలని ఉక్కు కర్మాగారం యాజమాన్యం కార్మాగారంలోని ప్రైవేటీకరణకు ఎర్ర తివాజీ పరుస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే బ్యాటరీ వన్ రెండు ప్రైవేటీకరణకు ఎర్ర తివాజీ పరుస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే బ్యాటరీ వన్ రెండు ప్రైవేటు వ్యవస్థలకు అప్పుజెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. కోకోవన్‌ను గత కొంతకాలంగా నిలిపివేయడంతో నేడు ప్రొడక్షన్ మిల్లులు కూడా ఆపివేయడం జరుగుతుందని దీనివల్ల కార్మాగారాన్ని నష్టాల్లోకి కావాలనే కేంద్ర ప్రభుత్వం తీసుకువెళుతుందని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఇంటెక్ సిఐటియు ఏఐటీయూసీ వైఎస్సార్ టియూసీ కార్మిక సంఘాలు వందలాది మంది ఉక్కు ఉద్యోగులు పాల్గొన్నారు.

## త్వరలో సీఎం జగన్ చేతుల మీదుగా..

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో త్వరలోనే 20వేల ఇంటి స్థల పట్టాలు అర్హులైన పుదలందరికీ పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి వెల్లడించారు. మంగళవారం అగనంపూడి ఫార్మాసిటీ పునరావాస కాలనోలో నిర్వాసిత మేజర్ సన్స్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాజువాక హౌస్ కమిటీ ఏపీఐఐసీ 20వేల నివేశనా స్థల పట్టాలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ పట్టాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫార్మాసిటీతో పాటు ఏపీఐఐసీ భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసినందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పరవాడ ఫార్మసిటీ నిర్వాసితులకు తొలివిడత 134 మందికి పట్టాలు మేజర్ సన్స్ కు అందజేసినట్లు చెప్పారు. న్యాయవివాదాలు కారణంగా కొంతమందికి పట్టాలు పంపిణీకి ఆవరోధం ఏర్పడిందని తెలిపారు నిర్వాసితుల అందరికీ న్యాయం చేస్తామని తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. న్యాయం వివాదాల్లో చిక్కుకుంటే జాప్యం తప్పదన్నారు. ఫార్మాసిటీ నిర్వాసితులు అనేకమంది మేజర్ సన్స్ కు పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే కొంతమంది లోకాయక్త ను ఆశ్రయించిన కారణంగా పట్టాలు పంపిణీకి ఆవరోధం ఏర్పడిందన్నారు. వీటిని పరిష్కరించి త్వరలోనే మిగిలిన వారికి న్యాయం చేస్తామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. నిర్వాసితులు కాలనీకి స్మశాన వాటికను కేవలం నెలరోజుల్లో ఏర్పాటు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథ హామీ ఇచ్చారని తెలిపారు. జవహర్లాల్ నెహ్రు ఫార్మసిటీలో నిర్వసితులు ఉపాధి కోసం త్వరలోనే పెందుర్తి గాజువాక ఎమ్మెల్యేల సమక్షంలో పారిశ్రామిక వేత్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. ఈ సమావేశంలో నిర్వాసితుల ఉపాధి సమస్య పరిష్కరం అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ సతశాతం సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గంలో పూర్తి చేసినట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. ఈసమావేశంలో 134 మందికి తాడి, తానం, లేమర్తి ఈ బోనంగి శివారు గ్రామాలకు చెందిన మేజర్ సన్స్ కు పట్టాలు వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్ విశాఖ ఆర్డీవో హుస్సేన్ ఏపిఐఐసీ అనిత, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య పంచకర్ల రమేష్‌బాబు, కార్పొరేటర్లు సుజాత, వరలక్ష్మి, బొడ్డు నరసింహ పాత్రుడు తిప్పల దేవన్‌రెడ్డి ఎల్లపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి యువనేత నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో...

5వ పేజీ తరువాయి

ఏ మాత్రం పట్టించుకోకుండా ఈ 100 రోజుల పాదయాత్రతోనే వారికి సమాధానం చెప్పారు. పదునైన ప్రసంగాలతో, స్థానిక ఎమ్మెల్యేల అవినీతి చిట్టాను ప్రజల్లో ఎండగట్టడంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ల పరిగెత్తేలా చేసి యువత, రైతులు, మహిళలు, కార్మికులు, బిసి, ఎస్సీ ఎస్టీ , ముస్లిం మైనార్టీలు అన్ని వర్గాల ప్రజానీకం మన్ననలు పొందుతూ ముందుకు సాగిపోతున్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని, ఇప్పుడు వైసీపీ పాలనలో జరుగుతున్న విధ్వంసాన్ని పోల్చి చూపిస్తూ మీరు విసిరిన సెల్ఫీఛాలెంజ్ దేశ పొలిటికల్ సెక్టార్‌లలో, ట్రెండింగ్ లో నిలిచింది. చెక్కుచెదరని ధైర్యంతో, మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ముందడుగేస్తూ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసిన సందర్భంగా మీకు శుభాభినందనలు... ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలందరి ఆశీస్సులే రక్షగా, రెట్టించిన ఉత్సాహంతో ముందడుగేయాలని, రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తేవాలన్న ప్రజలందరి ఆశ, ఆకాంక్షలతో మీరు ముదుకు సాగిపోవాలని.. మీ యొక్క 4000కిలో మీటర్ల గమ్యం దిగ్విజయంగా పూర్తిచేయాలని మనసారా కోరుకుంటున్నాను.

## వైఎస్సార్ మత్స్యకారుల భరోసా కార్యక్రమంలో ...



విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

సముద్రంలో చేపలవేట నిషేధ సమయంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చే వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి బాపట్ల లో మంగళవవారం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ విశాఖ కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఇతర ప్రజా ప్రతినిధులతో పాల్గొన్నారు. 5వ విడత 12, 173 మంది మత్స్యకారులకు 12, 17కోట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సౌత్ ఎమ్మెల్యే గణేష్, డిఆర్ఓ శ్రీనివాస్ ప్రభుత్వ అధికారులు, వైసీపీ పెద్దలు విజయచంద్ర బాయిన సునీల్ శంకర పలువురు మత్స్యకార కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఖండివరం నుంచి 70 టిడిపి కుటుంబాలు..

అనకాపల్లి, మే 16, ప్రభాతవార్త



చీడికాడ మండలంలోని ఖండివరం గ్రామానికి చెందిన జోగమ్మ తోట కళ్ళాలకుచెందిన 10కుటుంబాలు వీర సారం కళ్ళాలకుచెందిన 9 కుటుంబాలు, యగుదల బుచ్చమ్మ పాలెం కళ్ళాలకు చెందిన 24కుటుంబాలు చవుటి గురువు కళ్ళాలకు చెందిన 9 కుటుంబాలు పెద్ద పోలం కళ్ళాలకు చెందిన 8కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్‌సీపీలో చేరారు. విశాఖ డెయిరీ పాల సంఘం డైరెక్టర్ ఎస్‌సూర్యనారాయణ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలో చేరగా వీరికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు అనంతరం నూతనంగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులందరికీ పథకాలు మంజూరు చేస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై వైసీపీ లో చేరమన్నారు. సీఎం జగన్ మ్తాం వివక్షకు లంచాలకు తావు లేకుండా తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టా సుఖాల్లో పాల్గొని డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు నాయకత్వంలో గ్రామంలో పార్టీ విజయానికి తామంత కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా విప్లవాత్మక పాలన సాగిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కి అండగా నిలవాలని నూతనంగా చేరిన కార్యకర్తలకు మంత్రి సూచించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు జై జగన్..జై బూడి అంటూ నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కురాచ సత్యనారాయణ, లాలం జానికిరామ్ ఎంపీపీ కురచ జయమ్మ, పాల సంఘం డైరెక్టర్ సూర్యనారాయణ దేవరాపల్లి మండల జడ్పీటీసీ కర్రీ సత్యం మండల పార్టీ ప్రెసిడెంట్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డికి మత్స్యకార సమస్యలు పరిష్కారం

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి సంవత్సరం మత్స్యకారులకు అందించే వేట విరామ సమయ సమయంలో అందించే 10వేల రూపాయల భృతిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాపట్ల జిల్లా నిజాంపట్నంలో వైయస్సార్ మత్స్యకార భరోసా పేరుతో అందించిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానికిరామ్ కలిసి పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు. వీటిలో ప్రధానంగా మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ గతంలో ఇవ్వవలసిన బకాయిలను విడుదల చేయాలని బకాయిలను విడుదల చేయాలని ప్రమాదాలకు గురైనట్టువంటి పిషింగ్ హార్బర్‌లో ఆధునికరణ పనులలో మత్స్యకారులకు అవసరమైన పనులకు నిధులు మంజూరు చేసి ముందుగా చేపట్టాలని ఐదు సంవత్సరాలుగా పాకిస్తాన్ నుంచి విడుదలైన మత్స్యకారులకు గతంలో ఇచ్చిన విధంగానే ఐదు లక్షల రూపాయల జీవనభృతి ని అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పాకిస్తాన్ నుంచి విడుదలైన మత్స్యసకారులకు పరిహారాన్ని అందిస్తున్నట్లు అదేవిధంగా తక్షణమే సమస్యల పరిష్కారాన్ని అందిస్తున్నట్లు అదే విధంగా తోణమే సమస్యల పరిష్కారానికి నిధులు మంజురుకు వాసుపల్లి జానికిరామ్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.

## ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ కంటే...

5వ పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ తొలిసారి వాడుకుంది. ఇంగ్లీష్ సహా వివిధ భాషల్లో వెలువడే దినపత్రికల్లో కాంగ్రెస్ తరపున పూర్తి పేజీ ప్రచార ప్రకటనలను ఈ ఏజెన్సీ రూపొందించింది ఈ ఎలెక్షన్ యాడ్స్ పై కొన్ని విమర్శలు వచ్చినప్పటికీ కమ్యూనికేషన్ల్ రంగంలో వృత్తి నైపుణ్యం గల ప్రైవేటు సంస్థలకు ఎన్నికల ప్రచారంలో కొంత బాధ్యతను రాజకీయ పక్షాలు అప్పగించడం 1980 ల మధ్యలో దేశంలో ఓమోస్తరుగా ఆరంభమైంది. 1985 ఏప్రిల్ మాసంలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ మధ్యంతర ఎన్నికల్లో కూడా నాటి జనతాపార్టీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే ఒక కార్పొరేట్ యాడ్ ఏజెన్సీ ద్వారా పత్రికల్లో వేసిన ఎన్నికల ప్రచార ప్రకటనలు రూపొందించపచేసారు. తాజాగా కర్ణాటక అసెంబ్లీ 16వ ఎన్నిల ఫలితాలు వచ్చిన రెండో రోజు నుంచి అక్కడ కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు సాధించడానికి వెనుక ఉన్న వృత్తి నిపుణులు మాజీ ఐఎఎస్ అధికారులు గురించి మీడియాలో వివరాలు వెల్లడిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది లేదా ఆరు నెలల ముందు నుంచి ఈ వ్యూహకర్తలు అధికార పార్టీపై ఎలాంటి నినాదాలు రూపొందించారు. ఎలాంటి జనసమీకరణ కార్యక్రమాలు అమలు చేశారు?వంటి వివరాలను ఈ మీడియా సంస్థలు పలు వ్యాసాల్లో చెబుతున్నాయి. మొదట ఫలానా పార్టీ ఈ కారణాల వల్ల ఓడిపోయిందని ఫలానా ప్రతిపక్ష రాజకీయ పార్టీ ఏఏ కారణాల వల్ల విజయం సాధించిందనే అంశాలను మీడియాలో పూసగుచ్చినట్లు వివరిస్తున్నారు. వివిధ రాజకీయపక్షాల గెలుపోటములకు ఇలా కారనాలు వివరించాక, విజయాల వెనుక ఉన్న వ్యక్తులు వృత్తి నిపుణుల గురించి రాయడం గత పదేళ్ళ నుంచి దేశంలో ఆనవాయిటీగా మారింది. పాశ్చాత్య దేశాల్లో మొదలైన కన్సల్టెంట్ల నియామకం

### వివిధ రాజకీయ పార్టీ అభ్యర్ధులకు ఓటర్లతో నేరుగా సంపర్కం సాధ్యం

అమెరికా కెనడా ఇంకా ఇంగ్లండ్ ఫ్రాన్స్ , జర్మనీ వంటి ఐరోపా దేశాల్లో ఎన్నికల కన్సల్టెంట్లు లేదా వ్యూహకర్తల వినియోగం లేదా వారి సేవలు వాడుకోవడం 50ఏళ్ళ క్రితమే మొదలైంది రాజకీయ పార్టీలకు సలహాదారులు వ్యూహకర్తలగానే కాక విడివిడిగా ఆయా పార్టీ అభ్యర్థులకు ఎన్నికల ప్రచారంలో ఈ వృత్తి నిపుణులు సేవలందిస్తున్నారు 2008నవంబర్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్ధిగా బరిలోకి దిగిన బరాక్ ఒబామా తనను గెలిపిస్తే దేశంలో గొప్ప మంచి మార్పు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అందుకోసం ఛేంజ్ వీ కెన్ బిలివ్ ఇన్ అనే నినాదం రూపొదించి విస్తృత ప్రచారంలో పెట్టి అమెరికన్ ఓటర్ల మనుసులు ఆకట్టుకున్నారు. సాధారణ ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించే ఇలాంటి నినాదాల రూపకల్పనలో ఈ కన్సల్టెంట్లు లేదా వ్యూహకర్తలు తోడ్పడతారు ఇంతకు ముందు పాశ్చాత్య దేశాల్లో ఇండియాలో ఆయా రాజకీయ పార్టీల నాయకుల్లో కొందరు ఇలాంటి జనాకర్షక నినాదాలు రూపొందించడంలో తెలివైన ప్రచార వ్యూహాల రచన లో కీలకపాత్ర పోసించేవారు ఎన్నికల్లో ప్రజలను కలుసుకోవడం ఎన్నికల హామీలు వాగ్దానాలు రూపొందించడం ఇంకా ఇతర కార్యక్రమాల అమలుకే రాజకీయ పార్టీల నాయకుల సమయం సరిపోతోంది, రోజురోజకు ప్రజలు లేదా ఓటర్ల ఆశలు, అవసరాలు పెరుగుతున్న కారణంగా ఎన్నికల రాజకీయాలు సంక్లిష్టమయ్యాయి. ఈ నేపథ్యంలో రాజకీయవేత్తలకు ఎన్నికల వ్యూహకర్తలు, సలహాదారుల అవసరం ఏర్పడుతుంది. రాజకీయపక్షాల సభ్యత్వం లేకుండానే ఈ ఎన్నికల నిపుణులు పనిచేయడం అమెరికా వంటి దేశాల్లో మొదలైంది. ఎన్నికల ప్రచారంలో ఒక తరహా శ్రమ విభజనకు ఈ ఎలక్షన్ కన్సలెంట్లు వ్యూహకర్తల నియామకం అవకాశమిస్తోంది.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

సర్క్యూట్ హౌస్‌లో టీటీడీ చైర్మన్ విశాఖపట్నం, అనకాపల్లి విజయనగరం జిల్లాల ఇన్‌చార్జి , వై వి సుబ్బారెడ్డిని మంగళవారం ఉదయం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా విశాఖ సిటీ వైడ్ హీరో కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్నటువంటి ఎమ్మెల్యే క్రి.శే. హీరో కృష్ణ కాంశ్య విగ్రహం బీచ్ రోడ్డు లో ఏర్పాటు చేయుటకు పరిష్మన్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వైస్సార్సీపీ సౌత్ సీనియర్ నాయకులు 36వ వార్డు ప్రసెడెంట్ మాసిపోగు రాజు, స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ మారోజ శ్రీనివాస్, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ యుజేబఖాన్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావర్ణ పరిరక్షణపై అవగాహణ



గొలుగొండ మే 16, ప్రభాతవార్త

పర్యావర్ణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు భాద్యగా స్వీకరించాలని కోరుతూ కృష్ణాదేవిపేట అటవీశాఖ సిబ్బంది అధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సేవ్ వాటర్-సేవ్ ఇన్విరాన్‌మెంట్ కార్యక్రమంలో ప్రజల్కఉ అవగాహన కాల్పిస్తు భీట్ సిబ్బంది ర్యాలీ ఏర్పాటు చేసారు. అలాగే నీటిని వృదాకాకుండా ప్రకృతి సిద్దంగా అదుతున్న పర్యావర్ణాన్ని కాపాడుకుందామని అన్నారు. చెట్లు తోలగిస్తు ప్రకృతిని పాడుచేయకుండా మానవ అవసరాకలు అనుగుణంగా మలుచుకోవాలని సూచించారు. ఇప్పటికే పర్యావర్ణంలో వస్తున్న మార్పులతో ఇబ్బందులు ఏర్పడుతూ వస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజేష్,గార్డు ఏరుకులమ్మ,భేస్ క్యాంపు సిబ్బంది.

## ఉత్సాహంగా సాగుతున్న విజ్ఞాన శిభిరం

గొలుగొండ మే 16, ప్రభాతవార్త



పిల్లలల్లో విజ్ఞానం పెంపోందేందుకు గ్రందాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిభిరం విధ్యార్థుల్లో ఉత్సాహన్ని నిపుతుంది. ప్రతీ రోజు ఒక కోత్త కార్యక్రమం ద్వారా విధ్యార్థులకు అవగాహన కల్పిస్తు,బక్ రీడింగ్,వ్యాసరచన చేయిస్తున్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు రీడింగ్‌పై అసక్తి పెంపోందిస్తుదన్నారు. అలాగే పిల్లల్లో పోటీతత్వం పెరిగేలా డ్రాయింగ్ పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. రోజుకో అతిధిని అవ్వానించి వారి ద్వారా పిల్లలకు అవసరమైన విజ్ఞానాన్ని అదిస్తున్నారు. గ్రందాలయ అధికారి రాజుబాబు అధ్వర్యంలో గత నెల 8వతేది నుండి విజ్ఞాన శిభిరంలో కోనసాగుతుంది. రోజు రోజుకు పిల్లలు సంఖ్య పెరుగుతూ వస్తుంది.

## ఈ ప్రభుత్వంలో అర్హులకు మెండి చేయ్యి..

### మాజీ జెడ్పిటీసి తారకవేణుగోపాల్

గొలుగొండ మే 16, ప్రభాతవార్త



సంక్షేమ పథకాలు అమలులో వైసిపి ప్రభుత్వం అర్హులకు మెండి చెయ్యి చూపుతుందని మాజీ జెడ్పిటీసి చిటికెల తారకవేణుగోపాల్ అన్నారు. ఎవల్ పురం బిసి కాలనీలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంతో పధకాలు అమలుతో అర్హులను ఇబ్బందులకు గురిచేస్తుదన్నారు. స్థానికి బిసి కాలనీలో భర్త చనిపోయి మాకిరెడ్డి రాజేశ్వరి మహిళలకు ఏడాదిన్నరగా పెంక్షన్ అందలేదని అన్నారు. అలాగే జగనన్న కానీలో 42మంది అనర్హులకు పట్టాలు మంజూరు చేసారని ఇందకు తగిన అదారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. అడ్డదారుల్లో పథకాలను అనర్హులకు అందిస్తు గోప్పలు చెబుతున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ గోప్పలు చెబుతున్నారని అన్నారు. చెబుతున్న గోప్పలకు చేస్తున్న పనులకు పోంతన లేదని అరోపించారు. మీరు మంజూరు చేసి ఇళ్లలో మేడలు కల్గిన వారు ఉన్నారని,నిరుపేదలకు పథకాలు అమలులో వాల ఒటీర్లు ఉన్నా కోత్తగా కని వ్నర్ సంతకం చేయలేదని చెప్పడం గమన్హాంగా చెప్పు కోచ్చారు. అలాగే ఇంటి పట్టా మంజూరు స్పందనలో ఫిర్యాదు చేస్తు అధికారులు అర్హుడే అని గుర్తించి పట్టా ఇవ్వాలని చెప్పినా ఇంత వరకు పట్టా ఇవ్వలేక పోయారన్నారు. అలాగే గ్రామంలో రెండు రోజులుగా తాగునీరు అందన అవస్థలు పడుతున్నారని అరోపించారు. వేసవిలో తాగునీరు అందక పడుతున్న అవస్థలను గుర్తించ లేని స్థితిలో ప్రజా ప్రతినిదులు ఉన్నారన్నారు. కుక్కలు స్వవిహరంతో 31మందిని గాయపర్చితే ఇప్పటికి ఏటువంటి చర్యలు లేకపోవడం మేజర్ పంచాయితీలో పాలనా లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇన్ని తప్పుడు విదానాలతో పాలన చేస్తు అన్ని పారదర్శికంగా చెప్పకోవడం సిగ్గుచేటుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్థానికి నాయుకులు పాల్గోన్నారు.

## డెంగ్యూ పై అవగాహన ర్యాలీ

గొలుగొండ మే 16, ప్రభాతవార్త



డెంగ్యూ వ్యాధి నివారణకు అవగామన ఒక్కటే సరైన మార్గంగా డాక్టర్లు హరిప్రవీన్ గాయితీ అభిప్రాయం వ్యక్తం చేసారు. డెంగ్యూ దినోత్సవం సందర్భంగా సిహెచ్‌సి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీ పాల్గోని అవాహన కల్పించారు. దోమలు నివారణతో వ్యాధి నిర్మూలన చేయవచ్చు అన్నారు. డెంగ్యూ వ్యాధి సోకిన వ్యక్తిలో ప్లేట్‌లెట్స్ అధికంగా లాస్ అవుతూ వస్తుదన్నారు. దీంతో రోగి అందోళనలో ఉంటాడని వ్యాధిపై అవగాహన ఉంటే అందోళన చెందకుండా వైద్యం పోందవచ్చు అన్నారు. దోమ వ్యాప్తి అరికట్టితే డెంగ్యూను అరికట్టినట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్మంది పాల్గోన్నారు.

## ఏ ఇంటి కుళాయి ఆ ఇంటికే ఏర్పాటు : డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల, మే 16, ప్రభాతవార్త

ఏ వ్యక్తి కూడా నీటి సమస్యతో ముఖ్యంగా దాహార్తితో బాధపడ కూడదని ఉద్దేశంతో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి వేయించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ముందుకు సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చీడికాడ మండలంలోని ఖండివరం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ముత్యాల నాయుడు గడప గడపలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగితే తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భారత రత్న అంబేత్కర్, దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహాలకు స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాలర్పించారు. జల జీవన్ మిషన్ ద్వారా 1.7 కోట్ల రూపాయలుతో ఇంటింటికి మంచి నీటి కుళాయిలుకు మంజూరు చేయడంతో పాటు, 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడంతోపాటు 1,070 ఇంటింటి కుళాయిలకు గాను ఇప్పటికే 640 ఏర్పాటు పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయగా, రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి రావాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ భవనాన్ని పరిశీలించి, చిన్నారులతో ముచ్చటించి వారికీ తినుబండారాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసి డెంట్ రాజాబాబు, నాయకులు లాలం జానకి రామ్, కురచ సత్యనారాయణ, ఎంపిపి కురచ జయమ్మ, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రీ సత్యం, పాల సంఘం డైరెక్టర్ సూర్యనారాయణ, తహశీల్దార్, ఎంపీడీవో, మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మన్యంలో మసకబారుతున్న తునికాకు సేకరణ పనులు

వి.ఆర్.పురం, మే 16, ప్రభాతవార్త

ఏజన్సిలోని గిరిజనులకు ప్రకృతి పరమైన వేసవి సంపద తునికాకు (బీడి ఆకు) ఆకు సేకరణ నానాటికి మసకబారుతుంది. ఒకప్పుడు ఏజన్సిలోని గిరిజనులు తునికాకు సీజన్ ఎప్పుడు వస్తుందానని ఎదురు చూసేవారు. ప్రూనింగ్ (మండ కొట్టుడు) నుండి మొదలుకొని తునికాకు సేకరణ, సేకరించిన ఆకును కల్లాల్లో ఆరబెట్టటం, ఉల్టా, పల్టా (తిరగ వేయటం) ఆ తరువాత ఆకును బస్తాల్లో నింపి తరలించటం, ఇలా దఫ దఫాలుగా నెల రోజుల పాటు తునికాకు పనులు జరిగేవి. అప్పట్లో ఇక్కడి గిరిజనులు తునికాకు ఆదాయం పైనే ఆధారపడి, పనులు ముగిసిన పిమ్మటనే ఇళ్లల్లో శుభకార్యాలు పెట్టుకునేవారు. అయితే ఇప్పుడు ఏజన్సిలో తునికాకు సీజన్ అందుకు భిన్నంగా తయారైంది. ఒకప్పుడు తునికాకు సీజన్ కోసం ఎదురు చూసిన గిరిజనులు, ఇప్పుడు సీజన్ వచ్చినా, తునికాకు పనుల్లో పాల్గోవటానికి మక్కువ చూపటం లేదు.

### తగ్గిన దిగుబడి వల్లే గిరిజనుల్లో కొరవడిన అసక్తి.......

ఒకప్పటితో పోల్చుకుంటే ఏజెన్సీలో తునికాకు దిగుబడి సగానికి తగ్గిపోయింది. గ్రామీణ జాతీయ ఉపాది హామి చట్టం 2006లో అమల్లోకి వచ్చింది. ఉపాది హామి పనులు మొదలైన నాటి నుండి ఇప్పటి వరకు భూమి అభివృద్ధి పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. భూమి అభివృద్ధి పనుల మాటున విచ్చలవిడిగా తునికి చెట్లను తొలగిస్తున్నారు. 2006కు ముందుతో పోల్చుకుంటే, మన్యంలో తునికాకు సంపద సగానికి పై చిలుకే తగ్గిపోయింది. ఫలితంగా ఒకప్పుడు గిరిజనులకు సాంప్రదాయపు ప్రకృతి సంపదగా చెప్పుకున్న తునికాకు సీజన్ నేడు ప్రశ్నార్థకంగా మారింది.

### చరిత్రలో ప్రూనింగ్ చేయకుండా ఆకు సేకరించటం తొలిసారి.....

తునికాకు సీజన్ పనుల్లో తొలి అంకం ప్రూనింగ్ (మండ కొట్టుడు). తునికి పొదలను ప్రతీ సీజన్ లో ప్రూనింగ్ పేరిట (మండ కొట్టుడు) చేస్తారు. ఇలా మండలు కొట్టిన చోట ఆకు కొత్తగా చిగురించి 20 రోజుల నుండి నెల రోజుల వ్యవదిలో ఆకు నాణ్యతగా, పుష్కలంగా చిగురించి కోతకు వస్తుంది. అప్పుడు తునికాకు కోత ప్రారంభిస్తారు. ఈ ప్రక్రియ దశాబ్దాల క్రితం నుండి కొనసాగుతుంది. తునికాకు చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది ప్రూనింగ్ (మండ కొట్టుడు) ప్రక్రియ చేపట్టకుండా తునికాకు సేకరణ చేస్తున్నారు. తగ్గిన దిగుబడి, గిట్టుబాటుకాని కూలి, అన్ని వెరసి మన్యంలోని గిరిజనులు తునికాకు పనులపట్ల అసక్తి చూపకపోవటానికి కారణమయ్యాయని పరిస్తితులు స్పష్టం చేస్తున్నాయి.

## వీసం రామకృష్ణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేట్‌లో పదవి వైకాపా వర్గాల్లో సంతోషం

నక్కపల్లి, మే 16, ప్రభాతవార్త

వైకాపా సీనియర్ నాయకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణకు మరో కీలకమైన పదవి వరించింది. నక్కపల్లి మండలానికి చెందిన వీసం రామకృష్ణ మొదటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విధేయుడుగా కొనసాగుతూ వస్తున్నామాట వాస్తవం. అటువంటి రామకృష్ణకు ముఖ్యమంత్రి ఏపీ పట్టణాభివృద్ధి ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా నియమిస్తూ మంగళవారం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి నుంచి ఉత్తర్వులు అందాయి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రామకృష్ణకు ఈ డైరెక్టర్ పదవి దక్కినట్లు తెలుస్తుంది. వీసం రామకృష్ణ ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైకాపాలో కష్టపడేవారికిపార్టీ పట్ల నమ్మకంగా నడుచుకునే వారికి ముఖ్యమంత్రి నాయకత్వంలో సరైన న్యాయం జరుగుతుంది అనే దానికి నిదర్శనం ఇదేనని అన్నారు. ముఖ్యమంత్రి ఏ నమ్మకంతో ఇటువంటి కీలకమైన బాధ్యతలు అప్పజెప్పారో ఆ విధంగా కష్టపడతానని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి5 ఉంటానని, మరింతగా కష్టపడతానన్నారు. పట్టణాభివృద్ధి ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థకు డైరెక్టర్‌గా నియమించేందుకు సహకరించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఎంపి డా.సత్యవతి, జిల్లా మంత్రులు, జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, టీటీడీ బోర్డు చైర్మన్ ఉత్తరాంధ్రా రీజియన్ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. వీసం రామకృష్ణకు డైరెక్టర్ పదవి వరించడంతో నక్కపల్లి పట్టణంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, నేతల జయరత్నకుమారి, మాజీ బీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పార్టీ శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, జిల్లా యువజన విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, గంటా తిరుపతిరావు, తళ్ళాభార్గవ్, ఎల్లేటి సత్యనారాయణ, తుమ్మాకల్పన, గొడుగుల బంగార్రాజు, వీసం అచ్చిరాజు (రాజు), అల్లాడ కొండబాబు, తూము అప్పారావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, దండు బలరాంరాజు, కొల్నాటి బుజ్జి, పార్వతి, కర్రిరాజుబాబు, కొల్నాటి తాతాజీ, నానాజీ, కర్రిబాబ్జీ, ముద్దా శ్రీనివాసరావు, కొల్నాటి దుర్గాప్రసాదు, కొలుకులూరి సురేష్ వర్మ, కాళ్ల శ్రీనులతో పాటు పలువురు అయినంపూడి సురేష్ వర్మ, తదితరులు సంబరాలు చేసుకున్నారు.

## వివో ఏఎస్ సమావేశం ఏర్పాటు



యలమంచిలి, మే 16, ప్రభాతవార్త

యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో మండల మహిళా సమైక్య కార్యాలయంలో వివో ఏఎస్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జోగినాధం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగినాధ మాట్లాడుతూ వివో ఏఎస్‌నకు పిఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రతి పొదుపు సంఘంలో ఉన్న మహిళలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ ప్రధానమంత్రి స్వయం ఉపాధి కల్పన పథకాన్ని నిరుద్యోగులకు సద్వినియోగం చేసుకునే విధంగా వివోఏఎస్‌నకు తెలియజేశారు. లోన్ ప్రాసెస్ యలమంచిలి యూనియన్ బ్యాంక్ మేనేజర్ సభ్యులకు వివరంగా వివరించారు. ముద్రలోన్స్ ప్రాసెస్‌పై సబ్సిడీ లోన్స్ ప్రాసెస్‌పై పూర్తి స్థాయిలో వివరించారు ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్లకు ఏరియా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆర్టికల్చర్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వివోఏఎస్ సిసిఎస్ ఏపిఎం పాల్గొన్నారు.

## పర్యావరణం కోసం జీవనశైలిపై అవగాహన

యలమంచిలి, మే 16 ప్రభాతవార్త



పర్యావరణ కోసం జీవనశైలి కొరకు అటవీ శాఖ యలమంచిలి రేంజ్ పరిధిలో ప్రతి గ్రామంలో జూన్ 5వ తేదీ వరకు అవగాహన ప్రతిజ్ఞ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించినట్లు అడవి రేంజ్ అధికారి జి.అనిల్ కుమార్ తెలియజేశారు. మంగళవారం యలమంచిలి మండలంలోని కొక్కరాపల్లి, అగ్రహారం మామిడివాడ పెనుగోలు బయ్యవరం గ్రామాలలో అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అనుకూల అలవాట్లు ప్రాముఖ్యత గురించి స్నేహితులు కుటుంబం మిత్రులకు నిరంతరం గుర్తు చేయడానికి కట్టుబడి ఉన్నానని పర్యావరణ అనుకూల జీవనశైలి ప్రజలను గ్రహంపై సానుకూలంగా ఎలా ప్రభావం చూపుతుంది అనేదానికి నేనే ఉదాహరణగా పని చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. యలమంచిలి మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, అటవీ శాఖ సెక్షన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం పరిసరాల పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన



యలమంచిలి, మే 16, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం పరిసరాల పరిశుభ్రత పచ్చదనం ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధంపై నినాదాలు రికార్డుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహం కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధంపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చే అనర్థాలు పర్యావరణ పరిరక్షణ, వరల్డ్ డెంగ్యూ డే ఆవశ్యకతను వివరించారు. ఫారెస్ట్ ఆఫీసర్ రాజారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని పర్యావరణ సుస్థిరాభివృద్ధి యొక్క ఆవశ్యకతను వివరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు మెప్మా సీఎం పద్మ, సచివాలయ సిబ్బంది, మెప్మా, శానిటేషన్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యా విధానాల గురించి అవగాహన

భీమునిపట్నం, మే 16, ప్రభాతవార్త



చిట్టివలస డా.బి.ఆర్.అంబేద్కర్ జీవీఎంసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొకర పద్మావతి, ఉపాధ్యాయులు జి. దుర్గా ప్రసాద్, డి.వి.రమేష్, వై.వెంకటమణి, కె.ఇందిర, జె.శివజ్యోతి, 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశాల కొరకు సంతపేట హాబిటేషన్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో కనిపిస్తున్న వసతులు, విద్యా విధానాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మంగళవారం ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జి.దుర్గా ప్రసాద్ పెద్ద కుమార్తె జి.దుర్గా మహిమశ్రీను ఇదే పాఠశాలలో చదివిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం రెండవ కుమార్తె జి.తన్విక్రశ్రీని కూడా పాఠశాలలో చేర్పించడం ప్రశంసనీయం అని ప్రధానోపాధ్యాయులు అన్నారు.

## సత్య డిగ్రీ కళాశాలలో కోచింగ్ తీసుకుంటున్న కిక్ బాక్సింగ్ విద్యార్థులకు పతకాలు

మాధవధార, మే 16, ప్రభాతవార్త




స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కోచ్ కె.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కిక్ బాక్సింగ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇటీవల జరిగిన 31వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్, నేషనల్ టీం సెలక్షన్‌లో బంగారు రజిత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలను కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విశాఖపట్నం వారు నిర్వహించారు. ఈ పోటీలు వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్, వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్, ఇండియన్ యూనివర్సిటీ అసోసియేషన్‌తో గవర్నమెంట్ ఆఫ్ మినిస్ట్రీ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారిచే గుర్తించబడి నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు పొందిన పతకాల వివరాలు కింది విధంగా ఉన్నాయి. విద్యార్థులందరూ ఫుల్ కంటెంట్‌లో 50 కేజీల విభాగంలో పథకాలను సాధించారు. దీపక్ కుమార్ బంగారు పతకం, ఆర్ వంశీ వరుణ్ బంగారు పతకం, ఏ.చంద్రమౌళి రజిత పతకం, యు.దుర్గాప్రసాద్ రజిత పతకం, యు.దుర్గా రవి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి సాయి దేవమణి పాల్గొన్నారు. శశిభూషణ్ రావు విద్యార్థులను అభినందిస్తూ ఈ కిక్ బాక్సింగ్‌లో ఇంకా రాణించి అనేక పథకాలను సంపాదించాలని, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినందుకు కూడా అభినందించారు.



## ఎండల తీవ్రతగా ఉన్నందున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

మాధవధార, మే 16, ప్రభాతవార్త

పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డి.టి.సి. రాజరత్నం తెలియజేశారు. ఇటీవల పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా డ్రైవర్లు వారి ఆరోగ్యం కొరకు అధికంగా నీరు, పానీయాలు త్రాగాలని, తరచూ సేద తీరాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వాహనాలను నడుపరాదని వెంటనే డాక్టర్ని కలిసి వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు.


## మజ్జిగ పంపిణీ

పీఎం పాలెం, మే 16 ప్రభాతవార్త



పౌర సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో ఉదయం 10గం.ల నుంచి సాయంకాలం వరకు చలివేంద్రం కార్యక్రమం 16వ రోజు భాగంగా ఆశాజ్యోతి తల్లైన నూకాలమ్మ జ్ఞాపకార్థం మధురవాడ హైస్కూల్ వద్ద ఆశాజ్యోతి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్, జగన్మోహన్, ఆషా స్వరూప్, చిట్టిబాబు ప్రసన్నకుమారి కీర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం



మాడుగుల, మే 16, ప్రభాతవార్త

మాడుగుల మండలం వంటర్ల పాలెం గ్రామంలో మంగళవారం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం ఘనంగా జరిగింది. గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకుని పెద్ద ప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదన్న సోదరులు పైల నాయుడు హాజరై అమ్మవారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోడపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ దండి అప్పారావు, దండి సన్యాసయ్య దొర, మాజీ సర్పంచ్ కుమార్ రాజా, మాజీ మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి గోవిందరావు, సకలా రమణ, సకలా మోహన్ రావు, జగన్ మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

## లయ డయాగ్నోస్టిక్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మే 16, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, వారి టీంతో కలిసి మహారాణిపేటలో గల లయ డయాగ్నోస్టిక్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో స్కాన్ సెంటర్ దగ్గర, రిసెప్షన్ దగ్గర ఐఈసీ బోర్డ్స్ లేవని గుర్తించి తక్షణమే ఐఈసీ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, ధరల పట్టికను ప్రదర్శించాలని, ఫారం-ఎఫ్ పూర్తిగా నింపాలని పలు సూచనలు చేశారు. పేదవారికి ఫీజులు తగ్గించి పరీక్షలు నిర్వహించాలని తెలియచేశారు. తదుపరి సీబీఎం కాంపౌండ్‌లో గల విశాఖ ఇ.ఎన్.టి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ ఆసుపత్రిలో అవసరమైనటువంటి డాక్టర్స్, సిబ్బంది అర్హతలు కలిగి ఉన్నారని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలదని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన అన్ని ధృవ పత్రాలు కలవని, ఆసుపత్రి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. పేదవారిని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలు అందించాలని, రుసుములు సంబందించిన ధరల పట్టిక, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లు ఆసుపత్రి రిసెప్షన్ విభాగంలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఇంకా చాలా హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్ హెచ్‌టిటిపిఎస్:// క్లినిక్ అలెస్టాక్ట్.ఏపీ.జిఓవి.ఇన్, స్కానింగ్ కేంద్రాలు హెచ్‌టిటిపి://పిసిపిఎన్‌డిటి.ఏపి.జీఓవి.ఇన్‌లో చేసు కోవాలని ఆదేశించారు. ఈ సందర్శనలో డా.ఎన్.రమారెడ్డి, బి.నాగేశ్వరరావు, డెమో, ఎల్.కోటేశ్వర రావు, పోజేక్షనిస్ట్, నాగభూషణం పాల్గొన్నారు.

## ఘనంగా సహస్ర ఘట్టాభిషేకం

మాడుగుల, మే 16, ప్రభాతవార్త



గ్రామంలో చల్లదనం చేకూర్చాలని ప్రజలకు మంచి చేకూరాలని పండగ ఘనంగా జరగాలని కోరుతూ మంగళవారం మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి శతకం పట్టు వద్ద సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామాల గల మహిళలందరూ వేప ఆకులతో కూడిన పసుపు నీళ్లను బిందెలతో తీసుకువచ్చి అమ్మవారి పాదాలకు జలాభిషేకం నిర్వహించి దర్శించుకున్నారు. ప్రతి ఏడాది కూడా అమ్మవారు జాతర కొలువు ప్రారంభమైన తర్వాత ఒకరోజు సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగానే మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పి.అప్పలరాజు, కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు, డి.సూర్యారావు, బీహెచ్ పైడయ్య నాయుడు ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎం.కోడూరు పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ



మాడుగుల, మే 16, ప్రభాతవార్త

మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి. చిట్టి నాయుడు మంగళవారం మాడుగుల మండలం ఎం.కోడూరు పశు వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాలలో వారానికి ఒక గ్రామంలో, పాడి రైతులతో పశు విజ్ఞాన బడి నిర్వహించి పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న సేవలైన లింగ నిర్ధారిత వీర్యం, ఉచిత గర్భధారణ ఇంజక్షన్లు, సంపూర్ణ మిశ్రమ దాణా, 1962 అంబులెన్స్ (డా.వైఎస్ ఆర్ సంచార పశు వైద్యసేవలు), 75% సబ్సిడీపై కాకి జొన్న గడ్డి విత్తనాలు లభ్యత వంటి వాటి గురించి పాడి రైతులందరికీ తెలియజేయాలని సిబ్బందికి అలాగే తగు చర్యలు చేపట్టాలని ఎం.కోడూరు పశు వైద్యాధికారి డా.అరుణ కిరణ్‌ను ఆదేశించారు. అలాగే పశు వైద్యశాల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలోని పశువైద్య సిబ్బంది పనితీరును ఆయా గ్రామాల ను సందర్శించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం ఎం.కోడూరు రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ పశువైద్య శాఖ రికార్డులను తనిఖీ చేశారు.

## మన్యంలో భానుడి భగ భగలు - జనం బెంబేలు

### 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత -ఉదయం 10గం నుండి మధ్యాహ్నం 5గం వరకు నిర్మానుష్యం

వి.ఆర్.పురం, మే 16, ప్రభాతవార్త



మన్యంలో భానుడు భగ భగమని మండిపోతున్నాడు. ఉదయం 8గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు సూర్యుడు ఏకబికిన తన విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. ఎండ, వేడి, ఉక్కపోతతో, జనం బెంబేలెత్తిపోతున్నారు. ఎండి, వేడి, ఉక్కపోతకు ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. తెల్లవారటం సూర్యుడు ఉదయిస్తూనే ఠారెత్తిస్తుండటంతో, మనుషులేకాక, మూగజీవులు సైతం బయట తిరగలేకపోతున్నాయి. గడిచిన రెండు రోజులుగా అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రత, మంగళవారం మరికొంత పెరిగి 47 డిగ్రీలకు పై చిలుకుగా నమోదైంది. ఈ పరిణామంతో ప్రజలు తమకెన్ని పనులున్నప్పటికి బయటకు వచ్చేందుకు సహసించటం లేదు. దీంతో పగటి వేళలో రోడ్లన్నీ జన సంచారం లేక నిర్మానుషంగా మారుతున్నాయి.

**ఎండలతో తస్మాత్ జాగ్రత్త......**

మండిపోతున్న ఎండలతో ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పగటి వేళ్ళల్లో సాధ్యమైనంత వరకు ఇంట్లో కూలర్లు, చెట్ల నీడన చల్లటి ప్రదేశాల్లోనే గడపాలి. బయట ఎన్ని పనులున్నప్పటికి వాయిదా వేసుకుంటే మంచిది. తప్పని సరి పరిస్తితుల్లో పగటి వేళలో బయటకు వెళ్ళాల్సి వస్తే, వంటిపై తెల్లని దుస్తులు, ఫుల్ హ్యాండ్ చొక్కాలు ధరించాలి. తలపై టోపి లేద, రుమాలు చుట్టుకోవాలి. శరీరంపై ఎండ పడకుండ అదనపు జాగ్రత్తలు తీదుకోవాలి.

**చల్లని పానియాలతోనే ఉపశమనం.....**

మండిపోతున్న ఎండలకు ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు చల్లిని పానీయాలు, మజ్జిగ, కుండలో నీరు, కొబ్బరి బొండాలు, గ్లూకోజ్, పండ్ల రసాలను అదిక మోతాదులో తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరో రెండు రోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రజలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎన్ని పనులున్నప్పటికి పగటి వేళల్లో ఎండల్లో తిరగవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఉపాధి హామి టెక్నికల్ అస్సిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు నోటీసులు

వి.ఆర్.పురం, మే 16, ప్రభాతవార్త

గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కత్తుల వర్మశేఖర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రేవు ముత్యాలరావులకు ఎంపిడిఒ రత్నకుమారి క్రమశిక్షణా చర్యల నోటీసులు జారిరీ చేశారు. సదరు టెక్నికల్ అస్సిస్టెంట్, ఫీల్డ్ అస్సిస్టెంట్లు విధుల పట్ల నిర్లక్షం వహించటం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవ్వటం చేశారు. అంతే కాకుండా ఒడ్డిగూడెం ఉపాది హామి పనుల్లో వీరి నిర్లక్షం కారణంగా కూలీలకు రూ. 169ల చొప్పున కూలిరేటు పడిందని. పై ఇద్దర్రు విధుల పట్ల వహిస్తున్న నిర్లక్షం కారణంగ రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేసిన కూలీలు నష్టపోవాల్సి వచ్చింది. ఈ నేపధ్యంలో సదరు సిబ్బందిపై చర్యలకు ఉన్నత స్థాయి అధికారులకు సిఫార్సు చేసినట్లు ఎంపిడిఒ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న చైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు

పాడేరు, మే16, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర సదర్భంగా ఉమ్మడి జిల్లా చైర్‌పర్సన్ జల్లిపాల్లి సుభద్ర, మూర్తి దంపతులు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసినరావు దంపతులు కుటుంబ సభ్యులతో అమ్మవారి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయంలోకి ఆలయం కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కొట్టగుల్లి వెంకటరత్నం(చిన్ని) సభ్యులు కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా కృష్ణాపురం పైడితల్లి అమ్మవారి సిరి మానోత్సవం




పద్మనాభం, మే 16, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మ వారి సిరి మానోత్సవం మంగళవారం అత్యంత వైభోగంగా జరిగింది. ముందుగా సిద్ధం చేసి ఉన్న బండి రథచక్రాల మీద అమ్మవారి సిరిమాను ఉంచి ప్రత్యేకంగా అలంకరించి భారీ జన సందోహం మధ్య పురవీధుల్లో మూడుమార్లు ఊరేగించడం జరిగినది. సిరిమానుపై కూర్చున్న సుంకర గురు నాయుడు అమ్మవారి కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించడం జరిగినది 12 సంవత్సరముల తర్వాత జరిగిన శ్రీ పైడితల్లి అమ్మవారి పండగకు 30 వేల మందికి పైగా భక్తులు వివిధ జిల్లాల నుండి రాష్ట్రం నలుమూలల నుండి రాకతో కృష్ణాపురం గ్రామం క్రిక్కిరిసిపోయినది ప్రాచీన ఆచారం ప్రకారం సిరిమాను పండుగను ప్రత్యేక కుటుంబాలైన సురాల కనకల సుంకర కాళ్ళ మొకర బొడ్డు గాడు కుటుంబాల వారు ప్రత్యేకంగా తీసుకొని పండగను జయప్రదం చేశారు. గ్రామ యువత ఆధ్వర్యంలో పండగ సంబరాలు జరిగినవి సిరిమానును తిలకించ డానికి చుట్టుపక్కల గ్రామాల వారు తండోపతండాలుగా వచ్చుటచే గ్రామమంతయు జన రద్దీతో కిక్కిరిసిపోయినది. ప్రత్యేక పోలీస్ సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు గ్రామంలో ప్రతి ఇంటికి 100 మందికి తక్కువ లేకుండా పండగకు చెప్పుటచే ప్రతి ఇంటిలోనూ పండుగ వాతావరణం నెలకొంది. వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో ప్రజలందరూ ఉత్సాహంగా తిలకించి పులకించిపోయిరి. గ్రామ యువత వాలంటీర్లుగా ఏర్పడి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రధాన పాత్ర వహించారు భక్తులందరూ చల్లని తల్లి దీవెనల కోసం ఎగబడ్డారు గ్రామంలో పార్టీలకతీతంగా పండుగను జయప్రదం చేయుటలో నాయకులందరూ సఫలీకృతమయ్యారు.

## అమ్మవారికి టిటిడి తరుపున పట్టువస్త్రాలు సమర్పణ

పాడేరు, మే 16, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మవారి రాష్ట్ర గిరిజన జాతరను పురస్కరించుకుని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారి తరుపున తిరుపతి తిరుమల దేవస్థానం చైర్మన్ వివి సుబ్బారెడ్డి తరుపున పట్టు వస్త్రములు, పసుపుకుంకుమ అందజేస్తున్న ఆలయ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు దంపతులు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు ఆలయ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు తిరుపతి తిరుమల దేవస్థానం వారికీ, రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరుపున, గిరిజన ప్రజానీకం తరుపున ప్రత్యేక ధన్యవాదాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ, డా.నరసింగరావు, సింహాచలం నాయుడు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ఫ్రైడే డ్రైడే



పీఎం పాలెం, మే 16, ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు జబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో పైనదారిపేట కళ్యాణ మండపం నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో అసిస్టెంట్ డైరెక్టర్, మలేరియా, జిల్లా మలేరియా అధికారి మలేరియా జీవీఎంసీ మలేరియా సిబ్బంది, వార్డ్ హెల్త్ సెక్రెటరీస్, ఆశా కార్యకర్తలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. స్టానిక ప్రజలనుద్దేశించి డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని డెంగ్యూ, మలేరియాను నివారించుకోవచ్చునని తెలియచేశారు. నేడు డెంగ్యూ నివారణ దినోత్సవం అని ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడమే కాకుండా నిత్యం ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలు లేకుండా, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ డ్రైనేజీలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేశారు.

## లైంగిక వేధింపులకు నిరసనగా క్యాండిల్ ర్యాలీ

అరకులోయ, మే 16, ప్రభాతవార్త




మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు నిరసనగా మంగళవారం అరకులోయలో గిరిజన మహిళా సంఘం నాయకురాలు వివి జయ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడడం తగదన్నారు. తక్షణమే బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరత్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. న్యాయ పోరాటం చేస్తున్న మహిళా రెజ్లర్లకు ఐక్య ప్రజా సంఘాలు మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. దేశానికి అవార్డులు తెచ్చిపెట్టి, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎం.పిపై, బిజెపి ప్రభుత్వం ఇప్పటికీ నోరు మెదపకపోవడం దురదృష్టకరమన్నారు. అన్ని రంగాల్లో మహిళపై లైంగిక వేధింపులు జరుగుతున్నా ప్రభుత్వాలు నిమ్మకనీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నాయని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న రెజ్లర్లకు భద్రత కల్పించాలని, నిర్దిష్ట సమయంలో విచారణ పూర్తి చేసి, బిజెపి ఎంపీపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ భవిష్యత్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కే.రామారావు, ఏఎస్ఎస్ఓ బ్యాంకు బోర్డ్ డైరెక్టర్ జి.భాగ్యవతి, గిరిజన మహిళ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## 20న మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం



చింతపల్లి, మే 16, ప్రభాతవార్త

ఈ నెల 20 ఉ.10-30ని.లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ మీటింగ్) నిర్వహించబడునని ఎంపిడిఓ లాలం సీతయ్య మంగళవారం తెలిపారు. మండలంలోని గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్, మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.



## పోతురాజు బాబు జాతర

చింతపల్లి, మే 16, ప్రభాతవార్త

ఈ నెల 18 నుంచి 21 వరకూ జరిగే శ్రీ శ్రీ శ్రీ పోతురాజుబాబు జాతర సందర్భంగా మండలంలోని తాజంగి గ్రామంలో వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మండలానికి చెందిన వాలీబాల్, క్రికెట్ టీములకు ఎంట్రీ ఫీజు రూ.300లుగా నిర్ణయించారు. వాలీబాల్ విజేతలకు ప్రథమ బహుమతిని తాజంగి ఉప సర్పంచ్ గెమ్మెలి రవి తన సొంత నిధుల నుంచి రూ.10 వేలు నగదు, తాంగుల సుభద్ర షీల్డు, ద్వితీయ బహుమతిని (స్వర్గీయ పెనుమాల చిరంజీవి జ్ఞాపకార్థం) వారి కుటుంబ సభ్యుల సొంత నిధుల నుంచి రూ.5 వేలు నగదు, తృతీయ బహుమతిని పెటియా సత్తిబాబు సొంత నిధుల నుంచి రూ.3 వేలు నగదు అందించనున్నారు. క్రికెట్ విజేతలకు ప్రథమ బహుమతిని తాజంగి క్రికెట్ యూత్ సభ్యులు రూ.20 వేలు నగదు, మొస్య నారాయణరావు షీల్డ్,ద్వితీయ బహుమతిని గుమ్మ లక్ష్మణరావు (ఎల్ఐసి) తన సొంత నిధుల నుంచి రూ.10వేలు నగదు, లకే సాగర్ షీల్డ్ అందజేయనున్నారు. మరిన్ని వివరాలకు ఆశక్తి గల క్రీడాకారులు 9494231578, 8331067858 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు.

## జాతీయ డెంగీ దినోత్సవం ర్యాలీలో పాల్గొన్న పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు

పద్మనాభం మే 16, ప్రభాతవార్త




విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ప్రభుత్వ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జరిగిన ర్యాలీలో పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలలో డెంగ్యూ లక్షణాలు, దోమల నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ సమర్థవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అని చెప్పుట జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.విజయకుమార్ పద్మనాభం మండల వైసీపీ అధ్యక్షులు కే లక్ష్మణ మెడికల్ ఆఫీసర్ స్వప్న మండల పరిషత్ విస్తరణ అధికారి ఎం.ఉషారాణి, రేవిడి పీహెచ్‌సీ సిబ్బంది, ఎఎన్ఎంలు, పంచాయితీ కార్యదర్శులు, నాయకులు తుని వలస గ్రామ ఎంపీపీ ఎస్ హెడ్మాస్టర్ అవనాపు అరుణ్ కుమార్ విశ్రాంత ఉపాధ్యాయుడు బోని సన్యాసినాయుడు పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఎఎన్ఎంలతో పంచాయితీ కార్యదర్శులతో డెంగ్యూ వ్యాధి నివారణపై గ్రామాలలో వ్యాధిని అరికట్టడం కోసం పలు జాగ్రత్తలపై సమావేశం నిర్వహించడం జరిగింది.

## రేవిడి గ్రామంలో ప్రతిరోజు చల్లని మజ్జిగ పంపిణీ

పద్మనాభం, మే 16, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రేవిడి గ్రామ పంచాయితీ రేవిడి మెయిన్ రోడ్డు జంక్షన్లో శ్రీ శ్రీనివాస రేవిడి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో వేసవికాలం అంతా కూడా ఉచిత మజ్జిగ పంపిణీ జరుగుతుందని రేవిడి యువజన సేవా సంఘం తెలిపింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గొట్టిపల్లి బిఎస్ఎన్ డైరీ సహకారంతో, అజ్ఞాతవాసి సహకారంతో మజ్జిగ చలివేంద్రం రేవిడి గ్రామ జంక్షన్లో ఏర్పాటు చేయడం జరిగిందని అనునిత్యము పద్మనాభం జంక్షన్ నుండి తగరపువలస భీమిలి నగరాల మీదిగా వెళ్లే ప్రతి వాహన చోదకులు పిల్లలు వృద్దులు రేవిడి ఆరోగ్య కేంద్రం మనకు వచ్చే రోజులు ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ నీ సేవించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ చల్లని మజ్జిగ కార్యక్రమంలో రేవిడి యువజన సేవా సంఘం అధ్యక్షులు పతివాడ ఇందర్రావు ఉపాధ్యక్షులు మరగడ శ్రీనివాసరావు సంఘం నెంబర్లు రెడ్డి శ్రీను, వెంకటేశు, మధుసూదన్రావు, దానయ్య, అలాగే గ్రామ సర్పంచ్ కోన రమణ మరియు ఎంపీటీసీ ఎస్.సన్యాసప్పుడు వైఎస్ఆర్సిపి నాయకులు మజ్జి శంకర్రావు సీనియర్ వైసీపీ నాయకులు మల్లపు రెడ్డి సత్యం, కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ మరగడ వెంకటేశు మరియు విశ్రాంత ఎంపీడీవో బాపిరాజు అలాగే తదితర సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొరుప్రోలులో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం

ఎస్.రాయవరం మే 16, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన డా.వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం చేపట్టినట్లు కంటి వైద్యులు బి.వెంకటరావు తెలిపారు. మంగళవారం ఉదయం కొరుప్రోలు నూకాంబికా అమ్మవారి ఆలయం ఆవరణలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 22న శంకర్ పౌండేషన్ వారి నేతృత్వంలో పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి విశాఖకు తరలించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఆపరేషన్ అనంతరం వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించడంతో పాటు వారికి రెండువేల రూపాయలు అకౌంట్లలో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఎస్‌కె ఆషా, ఆశాకార్యకర్త గొడుగు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో అధిక వేతనానికి వసూళ్లు?

## ఒక్కో వేతనదారుడి నుండి వారానికి 100 రూపాయలు వసూలు



**మక్కువ, మే 16 (ప్రభాత వార్త) :** అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు నేరుగా ప్రభుత్వం నేరుగా ప్రజలకు పరకాలను అందిస్తున్నప్పటికీ అవినీతికి అలవాటు పడ్డ అధికారులు తీరు మాత్రం అడ్డదారులు తొక్కుతూ ఉందని చెప్పడానికి మండలంలోని ఉపాధి హామీ పథకం పనుల తీరు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఉపాధి హామీ పనులు కు వెళ్లే వేతనదారులకు అధిక వేతనం ఇస్తామంటూ ఒక్కో వేతనదారు నుండి వారానికి 100 రూపాయలు చొప్పున వసూళ్లకు పాల్పడుతూ అధికారులు గుర్తుచప్పుడు కాకుండా జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. కూలీలకు వేతనం పెంచుతున్నామన్న సాకు చూపి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఉపాధ హామీ క్షేత్ర సాంకేతిక స్థాయిల సిబ్బంది ఈ వ్యవహారాన్నంతా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. ఉపాధి హామీ మేటు వ్యవస్థ తీసుకు వచ్చిన తర్వాత అవినీతికి ఆస్కారం లేదంటూ వేతనదారులకు వేతనాలు అనుకున్న రీతిలో అందుతాయని తొలత నమ్మబలికారు రాను రాను అదే మేటువస్తతో గుర్తు చప్పుడుగా ఈ వస్తువులకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు దొచుకుంటున్నారన్న ఆరోపణలు మండలంలో వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో కూడా ఈ అనధికార వసూళ్లు వదలడం లేదు ఉపాధి హామీలో కొత్త విధానం వచ్చిన తర్వాత పారదర్శకంగానే క్షేత్రస్థాయిలో వేతన దారులు కు మాత్రమే వేతనాలు అందుతాయనే అనుకోవడం కూడా పొరపాటేనని మండలం దాటి ఇతర ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా జాబ్ కార్డు పొందుపరిచి వేతనాలు చెల్లిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బయట ప్రాంతాలలో ఉన్న వారికి వేతనాలు చెల్లిస్తే చరో సగం రీతిన కొంతమంది మేటులు ఉపాధి హామీ సిబ్బందికి చేరవేస్తున్నారు అన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వేతన దారుల హాజరు మేటుల చేతిలో ఉండటం వలన ఈ అవినీతికి పెద్ద ఎత్తున పాల్పడుతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. పర్యవేక్షణ చేయవలసిన అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడమే దీనికి కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. మేటులు క్షేత్రస్థాయి సాంకేతిక స్థాయి సిబ్బంది కుమ్మక్కై ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు. వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి ఇంతవరకు రాలేదు ఏపీవో ఈశ్వరమ్మ 'ప్రభాతవార్త'కు తెలిపారు. సమాచారం ఉన్నట్లయితే వారిపై చర్యలు చేపడతామన్నారు.

# దుప్పాడలో డెంగ్యూ దినోత్సవ ర్యాలీ



**విజయనగరం రూరల్ ఏప్రిల్ 16 ప్రభాత వార్త:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మంగళవారం దుప్పాడ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. రాకోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి. జగదీష్ ఆధ్వ ర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిల్వ లేకుండా చూడడం, ప్లాస్టిక్ వ్యర్థాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం, దొమలను నివారించే మార్గాలపై అవగాహన కల్పించారు. ర్యాలీలో సిహెచ్ఓ మాణిక్యం, ఎంపిహెచ్ఇఓ రాజు, పిహెచ్ఎన్ రాముడమ్మ, హెచ్ఎస్ శ్రీనివాస రావు, హెచ్.వి.జయ, హెచ్ఎ కృష్ణ, ఎఎన్ఎం రత్నకుమారి, ఎంఎల్హెచ్పి వింధ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన



**రామభద్రపురం, మే 16 ప్రభాతవార్త :** మండలంలోని శాఖా గ్రంధాలయం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులచే ముందుగా పుస్తక పఠనం చేయించిన తదుపరి స్థానిక చింతల వీధి టీచర్ పి.పార్వతి, ఇట్లా మామిడిపల్లి ప్రధానోపాధ్యాయులు ఎం.అప్పలనాయుడు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగీ డే అవగాహనా ర్యాలీ



**కొత్తవలస మే 16 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వియ్యంపేటలో జాతీయ డెంగీ అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు ఎమ్‌పిహెచ్ఈఓ తిరుపతిరావు తెలిపారు. సమర్ధవంతమైన సమాజ భాగస్వామ్యంతో దోమలు పెరుగుదలను అరికడదాం డెంగీ వ్యాధిని నివారిద్దాం, దోమ కాటు ఆరోగ్యానికి చేటు, చిన్న దోమ పెద్ద ప్రమాదం, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత, ప్రతీ శుక్రవారం డ్రై డే పాటిద్దాం, దొమలు ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం. ప్రజారోగ్యానికి దొమలు ప్రధాన శత్రువులు వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ జగదాంబ, ఈఓ తిరుపతిరావు, హెచ్‌వి పద్మావతి, ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్స్ సత్యారావు, ఈశ్వరావు ఏంఎల్ హెచ్‌విలు, ఏఎన్ఎం లు ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయంపై శిక్షణ, అవగాహన



**పార్వతీపురం, మే 16 ప్రభాతవార్త :** స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎఫ్‌పిఓ డైరెక్టర్లకు, సిబ్బందికి, సీసీలకు, విఓఏలకు, ఎన్.జి.ఓ సిబ్బందికి (ఐఎఫ్‌సి) ఇంటీగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ (సమీకృత వ్యవసాయం)పై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్. క్రాంతి పథం ఏపిడి వై.సత్యంనాయుడు మాట్లాడుతూ ప్రతీ రైతు ప్రతి సంవత్సరం పంట మార్పిడి జరపాలని, ప్రతి రైతు చిరుధాన్యాల పంటలు పండించుకోవడానికి ముందుకు రావాలని,, పచ్చి రొట్టె ఎరువు సంబంధించినటువంటి విత్తనాలు సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందని, ఎఫ్‌పిఓలో ఉన్న రైతులు ఈ సమీకృత వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలని అందుకు ఎఫ్.పి.ఓ ద్వారా రూణాలు తీసుకొని పెట్టుబడులు పెట్టుకొని ఆదాయం పెంచుకోవాలన్నారు. సేంద్రీయ వనరులు అయిన ఆవు పేడ, గత్తం, జీవామృతం, వంటి సేంద్రీయ ఎరువులు వేసి వ్యవసాయం చేయడం వలన పెట్టుబడులు తగ్గి ఆదాయం వస్తుందన్నారు. ఏపియం పి.సురేష్ మాట్లాడుతూ సమీకృత వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి కుటుంబానికి 5 నుండి 10 వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం ముఖ్య ఉద్దేశ్యం. అలాగే 250 నుండి 300 కుటుంబాలులను ఐఎఫ్‌సి క్లస్టర్‌గా ఎంపిక చేసుకొని ఆదర్శంగా తయారు చేసిన తరువాత, మండలం మొత్తంగా సమీకృత వ్యవసాయం సాగు చేయుటకు గాను, ప్రస్తుతం గ్రామాలలో ఎఫ్‌పిఓ ద్వారా ఈ సమీకృత వ్యవసాయ విధానము చేయడం జరుగుతుంది అని అన్నారు. సంవత్సరం పొడవున 365 రోజులు ఆదాయం వచ్చే విధంగా ప్రతి కుటుంబం కూడా ప్లాన్ చేసుకోవాలని, మంచి ఆలోచన చేసి మంచి ఆదాయం వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయం చేస్తున్న వారందరూ మహిళా సంఘ సభ్యులు కనుక చిన్న సంఘాల సమావేశంలో గ్రామ సంఘం సమావేశంలో గ్రామాలలో వి.ఓ.ఎలు అవగాహన కల్పించాలని క్లస్టర్ పరిధిలో సీసీ లు ఈ సమీకృత వ్యవసాయం పై అవగాహన కల్పించాలని కోరారు. గ్రామాల్లో ఉన్న రైతులకు ఎఫ్.పి.ఓ సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపియం పి.ప్రవీణ్ కుమార్, ఎపిసిఎన్ఎఫ్ డి.పి.యం ధనుంజయ, ఏ.పి.యం ఎఫ్.పి.ఓ వి.మోహన్, మండల సమాఖ్య సెక్రటరీ వై.జగదీశ్వరి ఎఫ్‌పిఓ సీసీ, రైతుమిత్ర, విఓఏలు హాజరయ్యారు.

### కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో

# విన్యాసాలు చేస్తున్న వైఎస్ఆర్ ప్రభుత్వం



**బొబ్బిలి, మే 16 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో వైఎస్ఆర్ ప్రభుత్వం విన్యాసాలు చేస్తుందని రాష్ట్ర బిజేపి పార్టీ అద్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నియోజకవర్గ ఇన్‌చార్జి మరిశర్ల రామారావు నాయుడు అద్యక్షతన నిర్వహించిన చార్జిషీట్ కార్యక్రమంలో భాగంగా వినతులు తీసుకొన్నారు. వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమం ప్రారంభించారు. ఈప్రాంతంలో ఎన్‌సిఎస్ పరిశ్రమ మూతతో అక్కడ చెరుకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో బెల్లం రైతులు పడుతున్న కష్టాలపై ప్రభుత్వంకు తెలియజే స్తామన్నారు. గ్రీన్ అంబాసిడర్స్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కేంద్రప్రభుత్వం సొమ్ముతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారన్నారు. బియ్యం ఉచితంగా ఇస్తున్నది కేంద్రం కాదా అన్నారు. టిట్కో ఇళ్లు కట్టించినది కేంద్రం కదా అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రం సొమ్ముకాదా అని అన్నారు. జగనన్న ఇళ్ళు దీనికి 1లక్షా 80 వేల రూపాయిలు అందజేస్తుంది కేంద్రమేనన్నారు. దీనిని రాష్ట్రం ఇచ్చినట్లు చెప్ప కొవడం సిగ్గులేదా అని అన్నారు. విశాఖ ఉక్కు నష్టాలలో ఉన్నా కేంద్రం నడిపిస్తుందని అన్నారు. రోడ్లు ,రైల్వేలైన్లువేసింది కేంద్రం, ఐసిడిఎస్ కార్యక్రమం నడిపంది కేంద్రం కాదాఅని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నడుస్తుందని అన్నారు. వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించింది కేంద్రమే అన్నారు. భారత ప్రధాన మంత్రి మనదేశంకు ప్రధాని అయన పలుదేశాలకు ఆదర్శి ప్రాయుడన్నారు. ఈయన పేద కుటుంబలో పుట్టిన ప్రధాన మంత్రి అయ్యాయి దేశ ప్రజల కష్టసుఖాలు తెలిసుకున్న నాయకుడన్నారు. బాడంగి మండలం కొన్ని కుటుంభాలు చేరాయన్నారు. వాసిరెడ్డి జగదీష్, (తాతాజీ)తదితరు కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షురాలు రెడ్డి పావని, పెద్దింటి మనోజ్‌కుమార్, పూడి జగధీష్, రెడ్డి స్రవంతి కలసి సిఐకు చార్జీసీటు పత్రాలు అందజేసారు.

# కుమ్మరవలసకి రహదారి మంజూరు చేయాలి

## – గిరిజన సంఘం డిమాండ్



**పాచిపెంట, మే 16 ప్రభాతవార్త :** పాచిపెంట మండలం కేసలి పంచాయతీ పెద్దగెడ్డ నిర్వాసితుల గ్రామం మీదుగా కుమ్మరవలస గిరిజన గ్రామానికి తారురోడ్డు నిర్మాణం చేపట్టా లని గిరిజన సంఘం మండల ఉపా ధ్యక్షుడు దీసరి వసంతరావు డిమాండ్ చేశారు. మండలంలో కుమ్మరవలస గ్రామంలో గిరిజనులు మంగళవారం నిరసన వ్యక్తం ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లా డుతూ పాచిపెంట నుండి ఎర్రోడ్ల వల సమీదుగా కుమ్మరవలస గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టి గిరిజనులను ఆదుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. పెద్ద జలాశయంలో మా గ్రామం పూర్తిగా నీటిమట్టం అయిందని అధికారులు నిర్వాసిత గ్రామానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని రహదారి రోడ్డు వేసి నిర్మిస్తామని ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని ఎన్ని ప్రబుత్వాలు మారినా మా బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకుసాగునీరు అందించడానికి సర్వం త్యాగం చేసిన గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికి అనారోగ్యం అనారోగ్యమైన చిన్నపాటి జ్వరాలు వచ్చిన నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రమైన పాచిపెంట హెడ్ క్వార్టర్ కి డోలీలు కట్టి రోగులకు తీసుకురావలసిన పరిస్థితి వస్తుందని వాపోయారు. గిరిజనులమంతా సొంతంగా రోడ్డు నిర్మాణం కోసం డబ్బులు వెచ్చించి రోడ్డు నిర్మాణం చేసినప్పటికీ సరిగా లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.ఈశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు కోడికాల త్రినాథ, కేసరి బుచ్చియ్య, సూకురు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

### వడదెబ్బకు గురికాకుండా

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – ప్రాథమిక వైద్యులు డాక్టర్ సతీష్



**దత్తిరాజేరు, మే 16 ప్రభాతవార్త :** వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సతీష్ అన్నారు. మంగళవారం ఆరోగ్య కేంద్రంలో విలేకరులకు సమావేశం ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయం కాలం 4 గంటలు మద్య సమయంలో ఎండలోకి వెళ్ళకూడదని అత్యవసర పరిస్థితులు వెళ్లినట్లయితే తెల్లని దుస్తులు గొడుగు టోపీ వంటివి ధరించుకొని వెళ్లాలి వడదెబ్బ తగిలిన వ్యక్తికి శరీరంలో చెమటలు రావని అలాగే తలలో జ్ఞాపకశక్తి తగ్గుతాదని. గుండె జబ్బు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎండలోకి వెళ్లేటప్పుడు ఏమైనా సమస్యలు ఏర్పడితే ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ తీసుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చని తీవ్రంగా ఉన్నట్లయితే 108 వాహనం ద్వారా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.

# దోమల నివారణపై అవగాహనా ర్యాలీ



**సాలూరు, మే 16 ప్రభాతవార్త :** ప్రపంచ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా పట్టణ మున్సిపల్ కమిషనర్ సూచన మేరకు మలేరియా సభ్యులు ఆఫీసర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది డెంగ్యూ నిర్మూల దోమలనివారణపై అవగాహన ర్యాలీ చేపట్టారు. మంగళవారం ఉదయం ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి బయలుదేరి బోసుబొమ్మ జంక్షన్ వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజీవ్ మాట్లాడుతూ దొమకాటు వల్ల వచ్చే ప్రమాదకరమైన డెంగ్యూ వ్యాధి గురించి మన ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ నీటి నిల్వలు లేకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే ను డ్రై డే గా పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేసారు. పారిశుధ్య కార్మికులు, పుర పాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు సభను విజయవంతం చేయాలి

## – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, మే 16 ప్రభాతవార్త :** టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18న ఎస్.కోటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో రోడ్‌షో, సభను విజయవంతం చేయాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఎస్.కోట మండల టీడీపీపార్టీ విశృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు రోడ్ షో,సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో ఉన్న టిడిపి శ్రేణులు అందరూ కష్టపడి పనిచేయాలని తెలిపారు.నియోజకవర్గం నుంచి సుమారు 30వేల మంది టీడీపీ శ్రేణులు చంద్రబాబు సభకు తరలివచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలో ఉన్న టీడీపీపార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 17 మే 2023

# ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు

## – విద్యుత్ సరఫరాకు అంతరాయం – యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు







**విజయనగరం కార్పొరేషన్, మే16 (ప్రభాత వార్త) :** నగరంలో మంగళవారం మధ్యాహ్నం బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షానికి అనేక చోట్ల వృక్షాలు నేలకొరిగాయి. అలాగే విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ఫలితంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్నం మూడు గంటల వరకు మండుటెండలో ఉక్కపోతతో నగర ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న తరుణంలో ఒకసారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురియడంతో ప్రజలు ఉపశమనం పొందుతారు. అయితే ఒక్కసారి బలమైన ఈదురుగాలులు వీయడంతో రోడ్లపై ఎక్కడికక్కడే చెట్లు కూలిపోయాయి. ఫలితంగా వాహనచోదకులు, పాదచారులు రాకపోకలు సాగించలేక అనేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నేల కూలడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వీటిని తొలగించడం ఇబ్బందిగా మారింది. వాహనచోదకులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్లపై నిలిచి పోయిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆధ్వర్యంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ పర్యవేక్షణలో పారిశుద్ధ్య సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. రోడ్ల ఇరువైపులా, రోడ్ల మధ్యలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన చెట్లను, చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు షాలీమ్ రాజ్, పి.రామకృష్ణ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు ఎప్పటికప్పుడు చెట్లను తొలగించే ఏర్పాటులో చురుకుగా పని చేశారు.

# అశోక్‌ని కలిసిన మండల నాయకులు



**గజపతినగరం, మే 16 ప్రభాతవార్త :** మాజీ కేంద్రమంత్రి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజును మంగళవారం మండలంలోని రామన్నపేట, ముచ్చర్ల గ్రామాల టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివ రామకృష్ణ ఆధ్వర్యంలో కలిశారు. రామన్నపేట సర్పంచ్ రుంకాన అరుణ కుమారి, ముచ్చర్ల మాజీ ఎంపిటిసిలు అప్పల నాయుడు, కృష్ణ గ్రామ నాయకులు అశోక్‌ని కలిసిన వారిలో ఉన్నారు. అయితే ఇంతవరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.ఎ.నాయుడు తిరిగిని సర్పంచ్ అరుణకుమారి ఒక్కసారిగా కరణం శివరామకృష్ణ వర్గంలో కనిపించడం చర్చనీయాంశ మైంది. గజపతినగరం మండల, నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై గజపతిరాజుతో చర్చించినట్లు కరణం శివరామకృష్ణ తెలిపారు ఎటువంటి విశేషం లేదన్నారు. వీరి వెంట గంట్యాడ, జడ్పీటీసీ కోరుపోలు రమేష్‌కుమార్ కూడా ఉన్నారు.

### చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించి

# టీడీపీ పార్టీ కన్వీనర్ బుద్ధ వెంకన్న



**శృంగవరపుకోట, మే 16 ప్రభాతవార్త :** టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఈ నెల ఎస్.కోటలో పర్యటిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉత్తరాంధ్ర జిల్లాల టీడీపీ పార్టీ కన్వీనర్ బుద్ద వెంకన్న ముందుగా ఏర్పాట్లను పరిశీలించారు. రోడ్‌షో, బహిరంగ సభ స్థలాన్ని ఆయన పరిశీలించారు. పర్యటన అనంతరం రాత్రి చంద్రబాబు బస చేసే గ్రీన్‌సీటిలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బుద్ద వెంకన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ పార్టీ అధికారం చేపడుతుందని ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలబాలాజీ రాంప్రసాద్, నియోజకవర్గంలో పలువురు టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగుల నల్లబ్యాడ్జీలతో నిరసన




**మక్కువ, మే 16 ప్రభాతవార్త :** మండలంలోని 104 ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. డీఈఓ రాజు వైద్యాధికారి కిరణ్‌కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. 2019 ఇచ్చిన హామీ మేరకు తమకు అప్కోస్‌లో పెడతామని ఉద్యోగ భద్రత కూడా కల్పిస్తాని అన్నారని ప్రతి నెల సామన పనికి సమాన వేతనం అందేలా చూడాలని 26 వేల వేతనం ఇవ్వాలని అన్నారు. 104 వాహనాలను ప్రైవేటు కంపెనీలు తపిపంచి వాహనాలను ప్రభుత్వమే నడిపించాలని కోరారు.

# కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

## – యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

## – ఎపిఈపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఈఈ కృష్ణమూర్తి



**విజయనగరం కార్పొరేషన్, మే16 (ప్రభాత వార్త) :** నగరంలో మంగళవారం మధ్యాహ్నం వీచిన ఈదురు గాలులు, వర్షాలకు నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు పునరుద్దరణ ప్రక్రియ రాత్రి కూడా కొనసాగాయి. కురిసిన వర్షానికి, గాలికి అనేక చెట్లు, పోలీస్ బారెక్స్ వంటి ప్రాంతాల్లో నగరంలో అక్కడక్కడ వివిధ ప్రాంతాల్లో చెట్లు కొమ్మలు విరిగిపడడం, 18 వరకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది వర్షం తగ్గిన తర్వాత 2 గంటల సమయం వ్యవధిలో విద్యుత్ సరఫరా పునరుద్దరణ పనులు చేపట్టి పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేశారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు కొమ్మలు తీసేందుకు 250 మంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని ఈఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. విద్యుత్ పునరుద్దరణ పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# రాజాంలో వడగళ్ల వాన



**రాజాం, మే 16, ప్రభాత వార్త :** రాజాంలో మంగళవారం గాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. చిన్నపిల్లలు ఆసక్తిగా తిలకిస్తూ, నేలపై పడిన వడగళ్లను ఉత్సాహంగా ఎరుతూ అందరిని ఆశ్చర్యపరిచారు. వర్షం పడడంతో నగర వాసులు ఎండ తీవ్రతకు కొంచెం ఉపశమనం కలిగిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



**గరుగుబిల్లి, మే 16 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఉరిటి రామారావు అధ్యక్షతన ఉపాధి పనులపై సామాఇక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా డుమా పి.డి రామచంద్రరావు నిర్వహణలో 17వ విడత సామాజిక తనిఖీ మంగళవారం 2022 ఏప్రిల్ 1 నుంచి 2023మార్చి 31 వరకు జరిగిన 519 పనులలో 1369 కోట్లు ఖర్చు చేసిన వాటిపై గ్రామ పంచాయతీ వారీగా జరిగిన పనులపై తనిఖీ పి.డి రామచంద్రరావు మండల సోషల్ ఆడిట్ బృందం సేకరించి రిపోర్‌ల నివేదిక ప్రకారం రికార్డులను పరిశీలించారు. వారిని వేదిక ప్రకారంగా వివార్డులను పరిశీలించారు. వారి నివేదిక ప్రకారంగా రికార్డులను పరిశీలించారు. వారి నివేదిక పలు గ్రామ పంచాయతీల్లో పనులు జరిగిన బిల్లులు చెల్లించిన వివరాలతో బోర్డులు పెట్టడమే లేదని దీనికి కారణమేమిటని ఉపాధి సిబ్బందిపై పి.డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది ఉపాధి పనులకు వేతనదారులతో వెళ్ళినప్పటికీ వారి బ్యాంకుఖాతాలకు జమ అవ్వటం లేదని వేతనదారులు ఇబ్బందులు పడుతున్నారని సోషల్ ఆడిట్ బృందం ఎస్ఆర్‌పిలు తెలియజేశారు. వేతనదారులు ఉపాధి పనులలో సమయ పాలన పాటిస్తూ పనులు నిర్వహించాలని పి.డి రామచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనుంజయరావు ఎంపిడిఒ జి.పైడితల్లి, సామాజిక తనిఖీ విభాగం అధికారి రవీంద్ర, ఎస్ఆర్‌పిలు, డిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసమే జనసేన : విసినిగిరి



**గరివిడి, మే 16 ప్రభాతవార్త :** జనం కోసమే జనసేన ఆవిర్భవించిందని జనసేన నాయకుడు విసిని గిరి శ్రీనివాసరావు అన్నారు. కరకాం గ్రామంలో జనం కోసం జనసేన అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి జనసేన మ్యాన్‌ఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి, సిద్ధాంతాలు తెలిపి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఆయన జనంని ఉద్దేశించి ఉపన్యసిస్తూ జనసేనతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. జనసేన అధినేతకు ఆశీర్వదించండి పవన్ కల్యాణ్‌కి అండగా ఉండండి అంటూ విసినిగిరి ప్రజలకు కోరారు. ప్రజావసరాలు తీర్చే మహోన్నత నాయకుడు, ప్రజల సమస్యలను గెలుచుకునే ప్రజా సేవకుడు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అని ఆయన పేర్కొన్నారు. జనసేన మద్దతివ్వండి జనసేన అడుగులో అడుగు వేయండంటూ ప్రజలకి విన్నవించారు. ఈయన వెంట నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

# పరుగుపందెంలో ఆగిన ఊపిరి



**వీరఘట్టం, మే 16 ప్రభాతవార్త :** పోలీస్‌శాఖలో ఉద్యోగం సంపాదించాలని ఎంతో తపనతో నిత్యం వ్యాయామం చేస్తూ ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని ఆశ చివరకు పరుగుపందెంలో ఊపిరి ఆగిపోయింది. వివరాల్లోకి వెళితే మండలం ఎం.రాజపురం గ్రామ దళితవీధికి చెందిన ద్రు రాజేష్(21) మంగళవారం అనకాపల్లిలో జరిగే ఎస్ఎస్‌సి సెలక్షన్‌కు వెళ్లి పరుగు పరిగెడుతుండగా ఊపిరి ఆడక ఒక్కసారిగా గుండె ఆగి కుప్ప కూలిపోయాడు. సిబ్బంది తక్షణమే అంబులెన్స్‌లో చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయం స్నేహితుని ద్వారా గ్రామ యువకులకు తెలియడంతో జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఒక్కసారి వీధంతా ఉలిక్కిపడింది. రాజేష్ వీరఘట్టం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఈయనకు తల్లిదండ్రులు సింహాచలం, కుమారి, నాన్నమ్మ నరసమ్మ చెల్లెలు ఉంది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. విషయం తెలిసిన వెంటనే బంధువులు అనకాపల్లి బయలుదేరారు.

**శోకసంద్రంలో గ్రామం :** రాజేష్ మృతి చెందాడన్న విషయం తెలియడంతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. తల్లిదండ్రులు కూడా బోరున వినిపిస్తున్నారు. పలువురు కన్నీరు మున్నీరయ్యారు. చిన్నాన్న మల్లేస్ కూడా ఉన్నారు.

# డెంగ్యూపై అవగాహన ర్యాలీ



**దత్తిరాజేరు, మే 16 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల కె.కృష్ణాపురం, ఎస్.బూర్జవలస గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యరాలు డాక్టర్ స్రవంతి, సిబ్బందితో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు మాట్లాడుతూ అకస్మాత్తుగా జ్వరం తలనొప్పి కనురెప్పలు లేవలేకపోవడం, శరీరంలో పల రక్తస్రావం వంటి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దోమలు కుట్టడం ద్వారా ఒకరి నుంచి ఒకరికి వస్తుంది కాబట్టి మన ఇంటి ఆవరణలో దోమలు లేకుండా చూసుకోవడం ఇంటి ముందు నీటి ఆవాసాలు లేకుండా చూసుకోవడం వంటి ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడం వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.రత్నం సిహెచ్‌ఓ హేమలత చిన్నమ్మ జెసెల్ రాజు జయరాజు అంగన్వాడి కార్యకర్త ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్లీ చైల్డ్ కోర్సుకు 31లోగా దరఖాస్తు చేసుకోండి


**వీరఘట్టం, మే 16 (ప్రభాత వార్త) :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో అంగన్వాడీ వర్కర్లకు ఉపయోగపడే ఎర్లీ చైల్డ్ హుడ్‌కేర్ ఎడ్యుకేషన్ కోర్సుకు ధరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 31వరకు పెంచుతున్నామని విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.హెచ్.ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆరు నెలల ఈ సర్టిఫికేట్ కోర్సును విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగంద్వారా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. 10వ తరగతిలో ఉత్తీర్ణులైన వారు ఎవరైనా ఈ కోర్సులో చేరేందుకు ధరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్‌కు ప్రవేశ సమయంలో ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. ఈ కోర్సులో చేరేందుకు విద్యార్హత, కోర్సు సిలబస్, ధరఖాస్తు ఎలాచేయాలి తదితర వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ చూడాలన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులతో పాటు 250 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్‌లైన్ ద్వారా డిడి రూపంలో చెల్లించి ధరఖాస్తుకు జత చేయాలన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను ఈ నెల 31లోగా విశ్వవిద్యాలయంకు పంపాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.హెచ్.ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు.



# డెంగీపై అవగాహన ర్యాలీ

**గజపతినగరం, మే 16 ప్రభాతవార్త :** జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మంగళవారం మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది డెంగీ పై అవగాహన ర్యాలీ మరుపల్లిలో చేపట్టారు. గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగాడుతూ వ్యాధి పట్ల ప్రజలకు అవగ్భాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో పీహెచ్సి వైద్య అధికారులు డా.సాయికృష్ణ రెడ్డి, డా.పుష్పాంజలి, రమణ వైద్య సిబ్బంది నిర్వహించారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**సంతకవిటి, మే16 ప్రభాతవార్త :** మండలంలో గరికపాడు సచివాలయంలో ఎంపీడీవో రఘునాథ చారి రివ్యూ పెట్టడం జరిగింది సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ స్టాఫ్ కి చెప్పడం జరిగింది ఉపాధి కూలీలకు పని ఆగకుండా ఎస్టిమేషన్ వేసి ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కలిగించేటట్లు చూడాలన్నారు పనికి తగ్గ వేతనం అందించాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించడం జరిగింది.

# నగరంలో డెంగ్యూ నివారణ దినోత్సవం



**విజయనగరం కార్పొరేషన్, మే16 (ప్రభాత వార్త) :** నగరంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వ్యాధి వ్యాప్తిని నిరోధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టారు. నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం వైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యా లయం నుంచి గంటస్తంభం వరకు ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు, జిల్లా మలేరియా కార్యాలయ సిబ్బంది, ఫైలేరియా నివారణ సిబ్బంది, మునిసిపల్ హెల్త్ సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించండి డెంగ్యూ వ్యాధిని అరికట్టండి, పరిసరాల పరిశుభ్రతఆరోగ్యానికి భద్రత, దోమ కాటుఆరోగ్యానికి చేటు, నీటి నిల్వలను తొలగిద్దాం దోమల పెరుగుదలను అరికడదాం, అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది.

**ఘోష ఆసుపత్రి ఆధ్వర్యంలో.. :** నగరంలోని ఘోష ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శిరీష నేతృత్వంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో జిల్లా మలేరియా కార్యాలయ సిబ్బంది, ఫైలేరియా నివారణ యూనిట్ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి చర్యలు : పీఓ కల్పనకుమారి



**సీతంపేట, మే 16 ప్రభాతవార్త :** మన్యం ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ పీఓ కల్పన కుమారి అన్నారు. మంగళవారం సున్నపుగెడ్డ, బెనరాయి, దారిమల్లి జలపాతాలతో పాటు పొల్ల వ్యూ పాయింటును పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ సున్నపుగెడ్డ జలపాతం వద్ద పర్యాటకులు నడవడానికి వీలుగా రహదారి సౌకర్యం కల్పిస్తామని, అదే విధంగా కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అవసరమైన చోట కర్రలతో చేసిన బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పూర్తిగా ఎకో టూరిజంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే విధంగా పొల్ల వ్యూపాయింట్‌ను కూడా సుందరంగా తయారు చేస్తామన్నారు. బెనరాయి జలపాతం వద్ద పర్యాటకులు కిందకు దిగడానికి వీలుగా మెట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. జలపాతం చాలా బాగుందని, పర్యాటకుల కోసం డ్రెస్సింగ్ రూం కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. జలపాతం వద్దకు వెళ్లడానికి బెనరాయి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా బెనరాయి గ్రామం మీదుగా కాకుండా వేరే రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా దారిమల్లి జలపాతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ పరిశీలనలో పీఓతో పాటు జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, పాలకొండ ఎఫ్ఆర్ఓ తవిటినాయుడు, డీఈ కృష్ణమోహన్, పార్కు మేనేజర్ సవర రాజు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో 1300 ఇళ్లు పూర్తి కావాలి

**– మూడో ఆప్షన్ కింద నిర్మిస్తున్న గృహాలపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు**

**– గుంకలాం, కొండకరకాం లేఅవుట్‌లు సందర్శన**



**విజయనగరం, మే16 (ప్రభాత వార్త) :** నగరంలోని ఇళ్లులేని నిరుపేదల కోసం గుంకలాం, కొండకరకాం గ్రామాల వద్ద రూపొందించిన గృహ నిర్మాణ లే అవుట్లలో వచ్చే రెండు నెలల్లో 1300 గృహాల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగ లక్ష్మి.ఎస్ ఆదేశించారు. గుంకలాంలో 1000, కొండ కరకాంలో 300 పూర్తి చేయాలని ఈ ఇళ్ల నిర్మాణం చేపట్టిన ప్రైవేట్ నిర్మాణ సంస్థ ప్రతినిధులకు స్పష్టం చేశారు. మూడో ఆప్షన్ కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణంలో జాప్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే రెండు నెలల కాలంలో పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులను రప్పించాలని, పునాది స్థాయికి మరో 1000 ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. పేదలందరికీ ఇళ్లు పథకంలో గుంకలాం, కొండకరకాంల వద్ద గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన లేఅవుట్‌లను కలెక్టర్ నాగలక్ష్మి మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలపై సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణమూర్తి, డిఇలు, ప్రైవేట్ నిర్మాణ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. గుంకలాంలో 8000, కొండ కరకాంలో 2000 ఇళ్ల నిర్మాణం ఆప్షన్3 కింద రాక్రీట్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతోందని పిడి రమణ మూర్తి వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**సీతంపేట, మే16 (ప్రభాత వార్త) :** మండలంలోని చిన్నబగ్గ గ్రామానికి చెందిన పి.అభిషేక్ (18) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం గ్రామం నుండి కొత్తూరు వెళ్తుండగా కల్లెమ్మ గ్రామం వద్ద బైక్ అదుపుతప్పి క్రింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాల పాలైన అభిషేక్‌ని 108 వాహనంలో ఆసుపత్రుకి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా వైద్యశాఖ అధికారి**



**పార్వతీపురం, మే16 (ప్రభాత వార్త) :** డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.జగన్నాధరావు అన్నారు. మంగళవారం ప్రపంచ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా స్థానిక పురపాలక శాఖ కార్యాలయం నుండి బందం వారి వీధి గాంధీ బొమ్మ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొమల వల్ల డెంగ్యూ వ్యాధి సోకుతుందని జ్వరము, తలనొప్పి, వాంతులు, కండరాల నొప్పి వస్తాయన్నారు. డెంగ్యూ వ్యాధి బయట పడడానికి వారం రోజులు పడుతుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వల్ల రక్తహీనత, ప్లేట్లెట్ కౌంట్ తగ్గుతుందన్నారు. అందువల్ల పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ డెంగ్యూ వ్యాధి సోకిన వారు త్వరితగతిన స్థానిక ప్రబుత్వ ఆసుపత్రిలో తనిఖీ చేయించుకొని వైద్యుల సూచనలను తప్పక పాటించాలని తెలిపారు. అప్రమతతే ఆరోగ్యానికి ప్రథమ సూచిక అన్నారు. దొమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. దొమ తెరలు వినియోగించడం అలవాటుగా మారాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జె.రామప్పలనాయుడు, ఆర్.బి.ఎస్.కె డా.డి.భాస్కర రావు, జిల్లా మలేరియా అధికారి డా.శ్యామ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి స్ప్రేయింగ్ చేయించుకోవాలి



**కురుపాం, మే 16 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు తమ ఇళ్లల్లో స్ప్రేయింగ్ ను చేయించుకోవాలని జిల్లా మలేరియా అధికారి ఎ. శ్యామ్ కుమార్ కోరారు. మంగళవారం మండలంలో జరుగుతున్న మలేరియా నివా రణలో భాగంగా నిర్వహిస్తున్న ఏసీఎం 5% స్ప్రేయింగ్ ప్రతి ఒక్కరూ ఇళ్లల్లో స్ప్రేయింగ్‌ను చేయించుకోవాలని కోరారు. మంగళవారం మండలంలో గల దుర్బిలి.,పెల్లి వలస, శివన్నపేట కాలనీలో జరుగుతున్న స్ప్రేయింగ్ కార్యక్రమం పరిశీలించారు. కార్యక్రమంలో మలేరియా కన్సల్టెంట్ జి.రామచంద్ర, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.నారాయణరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ నేతృత్వంలో అభివృద్ధి పనులు

**నగర మేయర్ విజయలక్ష్మి వెల్లడి**



**విజయనగరం కార్పొరేషన్, మే 16 ప్రభాతవార్త :** నగరంలోని 42వ డివిజన్ కామాక్షినగర్, కాలిఘట్ కాలనీలో 22 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభోత్సవాలు చేశారు. కామాక్షి నగర్‌లో ముత్యాలమ్మ ఆలయ పరిసరాలలో అభివృద్ధి పనులు, కాలిఘట్ కాలనీలో రహదారులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోని అనేక ప్రాంతాలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగరంలో అనేక సమస్యలు తిష్ట వేశాయన్నారు. అటువంటి పరిస్థితుల నుండి అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడం వెనుక కోలగట్ల కృషి అభినందనీయమన్నారు. అపర భగీరధుడు వలె ప్రజల దాహార్తిని తీర్చడంలో అహర్నిశలు శ్రమించారన్నారు. స్థానిక కార్పొరేటర్ పిన్నింటి కళావతి మాట్లాడుతూ కణపాక వాసుల కోరిక మేరకు ముత్యాలమ్మ ఆలయ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టడం హర్షదాయకమన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును ఏర్పాటు చేసిన ఘనత కోలగట్ల వీరభద్రస్వామికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జోనల్ ఇన్ ఛార్జ్ డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, వైసీపీ నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, సైలాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గొల్లపేట పంచాయతీలో గడపగడపకు కార్యక్రమం

**రామభద్రపురం, మే 16 ప్రభాతవార్త :** రామభద్రపురం మండలంలో బుధవారం ఉదయం 8.30 గంటలకు గొల్లపేట పంచాయతీ ఆవాస గ్రామమైన జోగిందరవలసలో ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో గడప గడప కార్యక్రమం జరుగుతుంది, ఈ విషయం తమకు గడప కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు, అధికారులు హాజరురవ్వాలని కోరారు.

# పెన్షన్‌దారులకు ఈకెవైసీ తప్పనిసరి



**కురుపాం, మే 16 ప్రభాతవార్త :** పెన్షన్ దారులందరకీ ఈకెవైసి తప్పనిసరిగా చేయుంచుకోవాలని సబ్ ట్రెజర్ అధికారి కాపు శంకరరావు అన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ తమ ట్రెజరీ పరిధిలోగల కురుపాం, గుమ్మ లక్ష్మిపురం, జియ్యమ్మవలస మండలాల పరిధిలోగల 787 మందికి 562 మందికి ఈకెవైసి అయ్యిందన్నారు. మిగిలిన వారికి అనుకూలంగా వారి ఇంటి వద్దకు వెళ్లి చేయటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే కనపుదిరవలస గ్రామానికి చెందిన మరడాన సోమినాయుడు ఇంటివద్దనే ఈకెవైసి చేసినట్లు ఎస్‌టిఓ శంకరరావు తెలిపారు. ఆయనతో పాటు సిబ్బంది. కురుపాం మండల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తూముల పాండురంగ, సభ్యులు పాల్గొన్నారు.



# పాము కాటుకు మహిళ మృతి

**గంట్యాడ, మే 16 ప్రభాతవార్త :** గంట్యాడ మండలంలోని మధుపాడ గ్రామానికి చెందిన ఎర్రాపు వరలక్ష్మి 49 ఈనెల 5వ తేదీనపాము కాటుకు గురవడంతో ఎస్ కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరిగింది అక్కడ ప్రథమ చికిత్స అనంతరము పరిస్థితి విసరించడంతో విశాఖ కేజీహెచ్ కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని ఎస్.ఐ కె కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు.

**జిల్లా రజక సంఘం నాయకుడు**

# కీ.శే.దుర్గారావు సంస్మరణ సభకు తరలి రావాలి



**నెల్లిమర్ల, మే 16 ప్రభాతవార్త :** విజయనగరం దాసన్నపేటలోని జిల్లా రజక సంఘం కమిటి హాలులో ఈ నెల 21వ తేదీన రజక సంఘం మాజీ అధ్యక్షుడు కీ.శే.మలిచర్ల దుర్గా రావు సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం నెల్లిమర్లలో సంస్మరణ సభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దుర్గారావు జిల్లా అధ్యక్షుడుగా చాలా సంవత్సరాలు పాటు రజకుల సంక్షేమానికి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల దుర్గారావు మరణించడం సంఘానికి, రజక కులస్థులకు తీరని లోటు అని అన్నారు. రజక సంఘం ఉమ్మడి జిల్లా నాయకుల ఆద్వర్యంలో సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు భాస్కరరావు వివరించారు. విజయనగరం, పార్వతీపురం జిల్లాలకు సంబంధించిన రజక సంఘం నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో ఈ సంస్మరణ సభకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సలహాదారు తాతారావు, సంయుక్త కార్యదర్శిలు సింహాచలం, రాము, కమిటి సభ్యుడు రాజు, రమణ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# విధులు నిర్వహించుకుని తిరిగి వస్తుండగా హోంగార్డు ప్రకాష్ మృతి



**వంగర, మే 16 ప్రభాతవార్త :** మండలంలోని సంగాం గ్రామానికి చెందిన వెలగాడ ప్రకాష్ (48) స్థానిక వంగర పోలీస్ స్టేషన్‌లో హోమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో భాగంగా మంగళవారం విధుల్లో భాగంగా వంగర మండలం శ్రీహరి పురం గ్రామానికి వెళ్లి తిరిగి తన ఇంటికి చేరుకోగా కొంత సమయానికి మంచం మీద కూర్చుని అకస్మాత్తుగా మృతి చెందాడు. కుటుంబానికి పెద్దదిక్కు పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. మృతుడు ప్రకాష్‌కు ముగ్గురు అడపిల్లలు కలరు, తండ్రి మరణంతో పిల్లలు ఒక్కసారిగా నాన్న నాన్న అంటూ రోదిస్తున్నరు. పిల్లలు రోదనలు విన్న గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అల్లుకున్నాయి. హోంగార్డుగా తన విధుల్లో పోలీసు అధికారులు వద్దను మరియు గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారని, అటువంటి వాడికి ఇలా ఆ భగవంతుడు మరణం సంభవించడం చాలా బాధ కలిగిస్తుందని గ్రామంలో ఉన్న ప్రజలు, తోటి సిబ్బంది, పోలీసులు అంటున్నారు.

# భూసర్వేతో సమస్యలు పరిష్కారం



**నెల్లిమర్ల, మే 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ సమగ్ర భూరక్ష సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములు నాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో భూసర్వే లో భాగంగా డ్రోన్ సర్వే మంగళవారం ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీరాములునాయుడు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా భూసర్వేలు జరగకపోవడం వల్ల భూ సరిహద్దు సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయాయన్నారు. ఈ సర్వేతో ఆ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. సర్వే సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి ప్రజలు, భూయజమానులు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంనాయుడు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం నుంచి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి వెళ్లే బాటను మూసివేయద్దు

**-వైసీపీ అధ్యక్షులు భోగాది సన్యాసిరావు**



విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం నుంచి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి వెళ్లే బండ్ల బాటను కాలువలను ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంలో భాగంగా ఆ రహదారిని మూసివేయడానికి సిద్ధమవుతున్న నేపధ్యంలో వార్డు వైసీపీ అధ్యక్షులు భోగాది సన్యాసిరావు చొరవతో తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల జాయింట్ కలెక్టర్ ను కలవడం జరిగింది. దీంతో మంగళవారం నాతయ్యపాలెం ఈఎస్ఐ ఆ హాస్పిటల్ స్థలం సందర్శనలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జాయింట్ కలెక్టర్, ఎమ్మార్వో రెవెన్యూ సిబ్బంది ఈఎస్ఐ సిబ్బంది వచ్చి స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి వై వి సుబ్బారెడ్డి కూడా ఈ సమస్యను అతి త్వరగా పరిష్కరించమని ఆర్డీ కె , జాయింట్ కలెక్టర్ కి అంతకుముందే విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగాది సన్యాసిరావు, జె శ్రీను, ఆకుల అప్పారావు, రామనాయుడు, పెదపూడి నరసింహమూర్తి, భోగాది అప్పారావు,వెంకటరావు, జి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిక్షణం ప్రజా శ్రేయస్సు కోరుకునే వ్యక్తి

**-ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు**

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు మహారాణిపేట సచివాలయం పరిధి మోహిద్దీన్ గార్డెన్స్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 53వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలీతో కలసి పర్యటించారు ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు



ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొండవాలు మురికివాడ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సచివాలయాల ద్వారా కొండవాలు ప్రాంతాలు మురికివాడల్లో ఆయా లబ్ధిదారులకు విశిష్టమైన సేవలు అందుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో 53వ వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జి యం సునీల్ ఎయిర్‌పోర్టు అడ్ వైజర్ కమిటీ మెంబర్ అంబటి శైలేష్, డైరెక్టర్ రాయుడు శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, షేక్ బాబ్జి సుజాత జయ లక్ష్మి, చిన్నా వెంటేక్, జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5రికార్డుల గాయకుడు మహమ్మద్‌ఖాన్‌కు విజయోత్సవ అభినందన సత్కారం

జగదాంబ,మే16,ప్రభాతవార్త



నగరానికి చెందిన మాజీ డిసిపి,ఐదు రికార్డుల రారాజు, గాయకుడు మహమ్మద్‌ఖాన్ గత నెల 30వ తేదీన 10 గంటలపాటు 140 సినీ గీతాలతో ఐదు భాషలలో 15 మంది గాయనీమణుల గళ సహకారంతో లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్‌రికార్డ్స్, తెలుగు బుక్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సరికొత్త రికార్డ్ నెలకొల్పిన సంగతి తెల్సిందే. మంగళవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఈ ఐదు రికార్డులు సాధన కార్యక్రమంలో పాల్గొన్న 15 మంది గాయనీమణులు గీత, సావిత్రి, రుషిబెహరా, మిగిలిన గాయనీలు సంయుక్తంగా ఖాన్‌కు విజయోత్సవ అభినందన సత్కారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సెంచూరియన్ యూనివర్శిటి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు , మాజీ మేయర్ దాడిసత్యనారాయణ, ఫణిస్వామి, ప్రభాకర్,సన్‌మూర్తి, కొణతాల రాజు,ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నాతిరుమలరావు, రవితేజ, మస్తాన్‌రెడ్డి, జివి.త్రినాధ్, భాస్కరాచారి, రాగమాలిక సత్యనారాయణ, రుద్రప్రసాద్, ఈశ్వరరావు, లోకేష్, ఎస్ఎస్ఎన్ రాజు, గయనీ గాయకులు భయ్యాశ్రీనివాస్,నాగేశ్వరరావు, మహేష్, జోసఫ్‌రాము, అమ్మాజీరావు,గాయనీలతోకలిసి సినీ గీతాలు మధురంగా ఆలపించారు. అనంతరం గాయకుడు మహమ్మద్‌ఖాన్‌కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కళాకారులు, సంగీతప్రియులు,కళాభిమానులు హాజరయ్యారు.

## అత్యున్నతమైనది గృహస్థాశ్రమ ధర్మం


జగదాంబ,మే16,ప్రభాతవార్త



స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ధర్మవర్థినిట్రస్టు ఆధ్వర్యంలో గృహస్థాశ్రమ వైభవం అనే అంశంపై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుతో నిర్వహిస్తున్న ప్రవచనాల కార్యక్రమం మంగళవారంతో ముగిసాయి. దీనిలో భాగంగా ప్రవచనాలకు మంగళవారం విచ్చేసిన భక్తులనుద్దేశించి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు చెప్తూ,మన భారతీయసనాతన సాంప్రదాయంలో భాగమైన ముఖ్యంగా మన భారత దేశంలో ఎంతోప్రాముఖ్యతను పొందినటువంటి గృహస్థాశ్రమ వైభవానికి, గృహస్థాశ్రమ ధర్మానికి, వివాహ బంధానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, దానినిదృష్టిలో ఉంచుకుని గృహస్థాశ్రమ ధర్మంలో ఉన్నవారంతా ధర్మాలను ,నియామాలను పాటించాలన్నారు, అన్యోన్య దాంపత్య జీవితం ఆనందమయం అవుతుందన్నారు. ఈజీవితం ఎంతో విలైవైనదని, అందువల్ల ఆధ్యాత్మికంగా జీవించడానికే ప్రాధాన్యతనివ్వాలన్నారు.గృహస్థాశ్రమ ధర్మంలో భాగమైన మన ఇంటికి వచ్చిన అతిధిని విష్ణుస్వరూపంగా భావించి ప్రేమతో అన్నప్రసాదాన్ని పెటిట ఆదరిస్తే దైవానుగ్రహం కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ధర్మపత్ని చాగంటి సుబ్రహ్మణ్యేశ్వరి, శ్రీమాన్ జి.శేషాచార్యస్వామి, అన్నంరాజు సత్యనారాయణ దంపతులు, ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, ధర్మవర్ధినిట్రస్టు ప్రతినిధి చాగంటి చరణ్, చాగంటి సత్సంగసభుయలు నాగసూర్యారావు, నారాయణ, ఎంవిఎస్ఎన్ మూర్తి, నగరానికి చెందిన ప్రముఖులు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-జిల్లాలో రూ.11.37 కోట్ల మత్స్యకార భరోసా -జిల్లాలో 11,373 మంది లబ్ధిదారులకు రూ.11.37 కోట్లచెక్ అందచేసిన జిల్లా కలెక్టర్**



అనకాపల్లి,మే16,ప్రభాతవార్త

వరుసగా ఐదో సంవత్సరం 2023-24వైఎస్సార్ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిబాపట్ల జిల్లా నిజాంపట్నం నుండే మంగళవారం ప్రారంభించారు. సముద్రంపై వేటకు వేళ్ళే రాష్ట్రవ్యాప్తంగా 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధసమయం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 కాలంలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా అర్హులైన కుటుంబానికి రూ10 వేల చొప్పున సాయాన్ని అందిస్తున్నారు. మర, యాంత్రిక పడవలతోపాటు సాంప్రదాయ పడవలపై వేట జరిపే మత్స్యకార కుటంబాలకు నేరుగా కంప్యూటర్ బటన్‌నొక్కి లబ్ధిఆరుల ఖాతాల్లో జమ చేసారు. ఈ కార్యక్రమం ప్రత్యక్షప్రసారాన్ని జిల్లాకలెక్టర్ కార్యాలయంలోని వీడియోకానఫరెన్స్ హాల్ నుండి జిల్లాకలెక్టర్ , అధికారులు, మత్స్యకార నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృదిధ, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మొత్తం రూ.11,373 మంది లబ్ధిదారుల ఖాతాలకు రూ.10వేలు చొప్పన మొత్తం రూ.11కోట్ల 37లక్షల 30 వేలు నేరుగా జమ చేస్తున్నట్టు చెపాపర. పరవాడ మండలంలో868 మందికి రూ.86.90 లక్షలు, అచ్యుతాపురంలో 1825 మందికిరూ.182.50 లక్షలు, రాంబిల్లిలో 1306 మందికి రూ.130.60లక్షలు,ఎస్.రాయవరం 2478 మందికి రూ.247.80 లక్షలు నక్కపల్లి 1883 మందికి 1883 మందికి 188.30 లక్షలు, పాయకరావుపేట 3013 మందికి రూ.301.30లక్షలు లబ్ధిచేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి లక్ష్మణరావు, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యశాఖ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ 101 రోజులు పాతయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు

జగదాంబ,మే16,ప్రభాతవార్త



విశాఖపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జివిఎంసి 33 వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి నగర సామాజిక వర్గం సాధికారక సమితి మెంబర్ తిరుమలదేవి చక్రవర్తిఆధ్వర్యంలో నేడు జివిఎంసి 33 వవార్డులో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ, జాతీయపార్టీ ప్రధానకార్యదర్శి నాయకులు నారాలోకేష్‌బాబు యువగళం పేరుతో పాదయాత్ర ఈ ఏడాది జనవరి నెల 27న రాష్ట్రవ్యాప్తంగా 400రోజులు నాలుగువేల కిలోమీటర్లు కుప ం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర జైత్రయాత్ర చేస్తన్నారు. కనుక వెంకటేశ్వరమెట్ట మీద ఉన్న వెంకటేశ్వరస్వామికి శ్రీనారాచంద్రబాబునాయుడు శ్రీనారాలోకేష్‌బాబు పేరుఈద అభిషేకం జరిపించి లోకేష్ 101రోజుల పాదయాత్ర దిగ్విజయంగా నడిచినందుకు 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అధేవిధంగా నారాచంద్రబాబునాయుడుని 2024లో ముఖ్యమంత్రిగా చేయాలనిప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. అనంతరంనారాలోకేష్ యువగళం ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నారాలోకష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలుచేసారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు గందాసత్య, బూత్‌ప్రెసిడెంట్స్ సిఒంగంపల్లిమాధవి, సిహెచ్‌అఒంజలి, పొట్నేరు ఈనా, ఎల్‌దుర్గా,జి.గుణ, ఎంయయశోద, కె.పావని,సబిత ఆదినారాయణ ,రజిని,కన్నారావు, పి.మీనా, పిమంగరత్నం, గుర్బానీభరత్‌కె.కొండబాబు, టి.శ్రీను, ఎండిసల్మా, లక్ష్మి,మహిళలు పాల్గొన్నారు.

## సేవా ట్రస్టు నూతన కమిటీ ఎన్నిక

అగనంపూడి,మే16,ప్రభాతవార్త



జివిఎంసి 85వ వార్డు పూడిమడకలో నున్న సర్వహిత చారిటబుల్‌ట్రస్టు కార్యాలయం. గుడేనివాస్ వద్ద జరిగిన వార్షిక సమావేశంలో ట్రస్టు నూతన కమిటి 2023-2025 సంవత్సరానికి గాను ఎంపిక జరిగింది. నూతన ఛైర్మన్‌గా మరామస్తాన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్గఆ కడిమి హనుమంతరావు, ప్రధానకార్యదర్శిగా జామి గణేష్, కోశాధికారిగా పొన్నగంటికొండలరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా శ్రీరంశెట్టిగోవిందరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా లక్కరాజురాము, సంయుక్తకోశాధికారిగా పిల్లా శ్రీనివాస్, గందోలి వెంకటరమణ, ఎం.ఉమామహేశ్వరరావు, పుట్టాసురేష్, పూడినరేష్,డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం ట్రస్ట ప్రతినిధులు,కులమత ప్రాంతీయ భేధాలు లేకుండా నిస్వార్థంగా పేదప్రజలకు మరింత సేవలు అందిస్తామని ప్రమాణం చేసారు. కొత్తకమిటికి ట్రస్టు వ్యవస్థాపకులు సుశీల గజేంద్రరావు, ప్రధానసలహాదారు పట్టారామ అప్పారావు, మాజీ చైర్మన్ గందోళి నర్సింగరావు,గౌరవ అధ్యక్షులు వానపల్లి వెంకటరమణ అభినందనలు తెలిపారు.

## టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం

**-అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు**

గాజువాక,మే16,ప్రభాతవార్త



గాజువాక ప్రజల ఇలవేల్పు శ్రీకుంచుమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాలు సందర్భంగా ఆలయానికి విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుచైర్మన్, ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీవైవి సుబ్బారెడ్డికి ఆలయ కమిటి అధ్యక్షులు వైసిసి రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు పూర్ణకుంభం, సొన్నాయి వాయిద్యాలతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో వైవి సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్బారెడ్డిని కమిటీ సభ్యులు సనాన్మనించి జ్ఞాపికను అందచేసారు. అలాగే గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి ,విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్, విశాఖజిల్లా వైసిపి అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, తిప్పలగురుమూర్తిరెడ్డి, చింతపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్లు ఉరుకూటిచందు, పల్లాశ్రీనివాస్, భూపతిరాజు సుజాత, డిసిఎంఎస్ చైర్మన్ పల్లాచినతల్లి, కోనతాతారావు, గుడివాడ లతీష్, సన్నీ, సిరట్ల వాసుఅమ్మవారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు ఉరుకూటి బాబూరావు, గొలగాని అప్పారావు, పల్లా నూకరాజు, ఉరుకూటి కనకరాజు, ఉరుకూటి శ్రీనివాసరావు,పెద్ద అప్పారావు, పైడిరాజు, యల్లాజీ, రంగా, గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూఫ్లాగ్‌తో విశాఖ తీరప్రాంతాలకు గుర్తింపు

**-గీతం సదస్సులో నిపుణుల వెల్లడి**

రుషికొండ, మే 16, ప్రభాతవార్త



విశాఖ తీరప్రాంతం ముఖ్యంగా రుషికొండ తీరానికి బ్లూఫ్లాగ్ లభించడం పర్యాటకులను మరింతగా ఆకర్షించగలదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగం మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి శాఖ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన సదస్సులో నిపుణులు పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ 1987 సంవత్సరంలో యూరప్ లో బ్లూఫ్లాగ్ మొదటి సారిగా ప్రారంభించారని తదనంతర కాలంలో దాదాపు 48దేశాలలో ఐదు వేలకు పైగా బీచ్‌లకు బ్లూఫ్లాగ్ గుర్తింపు లభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఇంజీనిర్ డాక్టర్ పి శ్రీనివాసరావుమాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిశాఖ ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసఫణి తన ప్రసంగంలో తీరప్రాంత పర్యాటకం అభివృద్ధిలో బ్లూఫ్లాగ్ ప్రాధాన్యతను వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ వి సరిత, కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు.

## లక్షల రూపాయల ఆదాను అందించే కొత్త డీజిల్‌ని జియో-బిపి ప్రారంభం

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

ఇండియాలో మొట్టమొదటిసారిగా ప్రాధమిక ధరలోనే అధిక పనితీరు నిచ్చే ఇంధనం జియో-బిపి భారతీయ కస్టమర్ల కొరకు డీజిల్ ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకువెళుతూ యాక్టివ్ టెక్నాలజీతో తన డీజిల్ ప్రారంభానిన నేడు ప్రకటించింది. కంపెనీ నెట్‌వర్క్ వ్యాప్తంగా లభించే ఈ కొత్తగా మొదలు చేయబడిన అడ్డిటివైజ్డ్ డీజిల్ ట్రక్కు యజమానులకు 4.3శాతం సంవత్సరానికి ఒక్కో వాహనానికి రూ. 1.1లక్షల వరకూ ఆదా చేస్తుంది. అదనపు ఖర్చు లేకుండా మామూలు ధరలతోనే అందజేయబడుతుంది. జియో-బిపి సీఈఓ హరీష్ సి మోహతా ఇలా అన్నారు. ప్రతి కస్టమరు కూడా ముఖ్యమే కాబట్టి ట్రక్కర్లు ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన చోటును కలిగి ఉంటారు. అత్యుత్తమ టెక్నాలజీతో జియో బిపి అని చేసింది ఈ ఆడిటివ్‌తో కూడిన అత్యధిక పనితీరు గల డీజల్ ప్రత్యేకంగా భారతీయ రోడ్లపై భారతీయ వాహనాలు భారతీయ డ్రైవింగ్ పరిస్థితుల కోసం రూపొందించబడింది అన్నారు.

## ఘనంగా పరదేశమ్మ పండుగ భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు



విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

శివశంకర్ నగర్ రజకకాలనీ పరిసర గ్రామ ప్రజల ఆరాధ్యదేవత శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తెల్లజారు జామునే అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన గావించార. అనంతరం భక్తులకు అమ్మవారు దర్శనం కల్పించారు. సాయంత్రం అమ్మవార్ల ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పలు వీధిల్లో ఊరేగించారు. ఈసందరర్భంగా పెద్ద ఎత్తున ఆయా కాలనీల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకమలు సమర్పించుకున్నారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, కాలనీ వాసులు బాలకృష్ణ, ఆలయకమిటి ప్రతినిధులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

## ఘనంగా ముగిసిన శ్రీ మోదకొండమ్మ 'అమ్మ' వారి ఉత్సవాలు

**భక్తుల రాకతో పాడేరులో పోటెత్తిన భక్తజనం**



పాడేరు,మే16,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి మూడురోజుల ఉత్సవాలు,గిరిజన జాతర మంగళవారంతో ఘనంగా ముగిసాయి. చివరిరోజు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా రాష్ట్రం నలుమూల నుంచి వేలాది భక్తులు హాజరుకావడంతో



ఉత్సవాలు ఘనంగా ముగియడమే కాకుండా విజయవంతం అయ్యాయి. మోదకొండమ్మ ఉత్సవాలు అనుపు చివరిరోజు కావడంతో వేలాది మంది భక్తులు పాడేరు పట్టణానికి రావడంతో రహదారులన్ని ప్రజలతో కిక్కిరిసిపోయాయి. అమ్మవారికి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. మంగళవారం ఉదయం నుంచే ఘటాలతో డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయాన్ని చేరుకొని ఘటాలతో అమ్మవారిని దర్శించుకొని ఘటాలను ఆలయం ప్రాంగణంలో విడిచిపెట్టారు. అనంతరం ఆలయ సమీపంలో కోళ్ళను ,మేకలు, గొర్రెపోతులను అమ్మవారికి చూపుతూ మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి సాయంత్రం పాడేరు మెయిన్‌రోడ్డులో కొలువుదీరి ఉన్న అమ్మవారి ఘటాలు, ఉత్సవ విగ్రహానికి, తల్లిఘటానికి ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్ ,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, పాడేరు ఐటిడిఎపిఒ వి.అభిషేక్,డాక్టర్ నరసింగరావు,అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ వాత్సవ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర,మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ, గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు,సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సింహాచలంనాయుడు తదితరులు సతకంపట్టులో ప్రత్యేకపూజలు నిర్వహించి మాదిగ డప్పువాయిద్యాలతో సతకంపట్టు నుంచి అమ్మవారిని పాదాలను శిరస్సుపై పెట్టుకొని బయటకు తీసుకువచ్చారు. ముగింపు ఉత్సవాలు సందర్భంగా ఉత్సవకమిటి భారీఎత్తున నేలవేషాలు ఏర్పాటు చేసారు. వివిద కళాకారుల నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారి పాదాలు,ఉత్సవ విగ్రహం,ఘటాలను శిరస్సుపై పెట్టుకొవడానికి భక్తులు పోటీ పడ్డారు. ఉత్సవాల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలతో పాడేరు ఎస్పీ తుహిన్ సిన్హా, ఎఎస్పీ కె.ధీరజ్ పర్యవేక్షణలో పాడేరు సిఐ సుధాకర్, అరకు సిఐ, ఎస్ఐలు లక్ష్మణరావు,రంజిత్,రామారావు,సంతోష్ సిసి కెమెరాల నిఘాలో పోలీసు బలగాలు బందోబస్తును ఏర్పాటు చేసారు.ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా అమ్మవారి ఉత్సవాలు ఘనంగాముగిసాయి.అమ్మవారి అనుపు మహోత్సవాల్లో ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శులు తమర్భ బాబురావునాయుడు,నవర కొండబాబు, సభ్యులు కొట్టగుల్లి రామారావు, లకే నానిపాత్రుడు, రాజబాబు, కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజీ, అల్లాడ నాగేష్, ధర్మారావు, సత్యవరపు సోమరాజు. బాలన్నమాస్టార్, బాబురావు, పోతురాజు తదితరలు పాలొన్నారు.

## నాన్‌లోకల్ పోలీసులు ఓవర్ యాక్షన్

**ఇబ్బందులు పడ్డ భక్తులు, పాత్రికేయులు**

పాడేరు,మే 1,ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాల్లో నాన్‌లోకల్ పోలీసులు ఓవర్ యాక్షన్ చేసారు.దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పాడేరు పట్టణంలో ఎక్కడి పడితే అక్కడే బారీ కేండ్లు ఏర్పాటు చేసి భక్తులను ప్రజలను పోలీసులు ఇబ్బందులు పెట్టారు.పాడేరు సినిమా హాలు జంక్షన్ వద్ద లోపలకి ద్వీఛక్రవాహనాలు రాకుండా పోలీసులు బారికేండ్లు ఏర్పాటు చేసారు.అయితే గిరిజన జాతర పాడేరు ప్రభుత్వ జూనియన్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేయడంతో ఆ ప్రోగ్రాం కవర్ చేయడానికి వెళుతున్న పాత్రికేయుదును అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు,పోలీసులు నిలుదల చేసారు.అయితే దీంతో గిరిజన జాతర కవరేజ్ నిమిత్తం వెళుతున్నామని అను మతి ఇవ్వాలని కోరినా అనుమతి నిరాకరించడమే కాకుండా పాత్రికేయుడు బైక్ తాళాలు తీసుకున్నారు. అంతేకాకుండా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జారీ చేసిన జాతరలో వివిద కార్యక్రమాలు కవర్ చేయడానికి ఇచ్చిన ఐడి కార్డు చూపించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అంతేకాకుండా అక్కడ ఉన్న ఒక పోలీస్ అధికారి పాత్రికేయుడు ఫోటో తీసి మరి బెదిరింపులకు పాల్పడ్డారు. ఎంత చెప్పినా వినకుండా అక్కడ ఉన్న పోలీసులు పాత్రికేయుడుపై దురుసుగా ప్రవర్తించారు. తన విధుల్లో భాగంగా వార్త కవరేజ్ కు వెళుతున్న పాత్రికేయుడు విధులు నిర్వహించకుండా పోలీసులు ఓవర్ యాక్షన్ కు పాల్పడ్డారు. పిఒ ఇచ్చిన ఐడి కార్డు చూపించినా పట్టించు కోకుండా తాము పట్టుకున్న కుందేలుకు ఆరుకాళ్లే అంటూ వ్యవహరించారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో పోలీసులు తీసుకున్న బైక్ తాళాలను రిక్వెస్ట్‌గా పాత్రి కేయుడుతో వచ్చిన వ్యక్తి అడిగి తీసుకుని మళ్లీ వెనక్కి వెళ్లి గిరిజన జాతర కవరేజ్ కోసం జూనియర్ కాలేజీ మైదానంకు వెళ్లవలసి వచ్చింది. అలాగే పాడేరు పట్టణ పురవీధుల్లో ఎక్కడి పడితే అక్కడ బారికేండ్లు ఏర్పాటు చేసి పట్టణాన్ని ధిగ్బందించారు.దీంతో పట్టణంలో ఉన్న వివిద వీధుల్లో ఉన్న ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఉత్సవాల్లో నాన్‌లోకల్ పోలీసులు ప్రవర్తించిన తీరును ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉత్సవాల్లో నాన్ లోకల్ పోలీసులు వ్యవహరించిన తీరును మాత్రం ఉత్సవాలకు వచ్చే వారంతా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.


ఇండియన్ బ్యాంక్ — సీతమ్మధార శాఖ
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాటు నెం.ఎంఐజి-23, సీతమ్మధార, ఎన్.ఆర్.లేఅవుట్, విశాఖపట్నం-530013. ఫోన్: 0891-2723300, మెయిల్ ఐడి: seethammadhara@indianbank.co.in

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

[illegible] ... 530013.

విషయం : ... IND -SME - SECURED OD A/c No.6686973237, INDMSE COVID EMERGENCY Loan 6880540187, MSME-IND GECLS COVID-REPO Loan - 6885611497, MSME-MIC-FITL- NEW-MCLRLoan - 7007183190 ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్ - గురించి.

| క్ర. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అకౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:01-05-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | IND -SME - SECURED OD | 6686973237 | 15.00 | రూ.15,60,011/- |
| 2 | INDMSE COVID EMERGENCY LN | 6880540187 | 1.50 | రూ.56,174/- |
| 3 | MSME-IND GECLS COVID-REPO | 6885611497 | 3.00 | రూ.1,73,894/- |
| 4 | MSME-MIC-FITL-NEW-MCLR | 7007183190 | 1.79 | రూ.1,49,472/- |

... తేది:01-05-2023 నాటికి IND -SME - SECURED OD A/c No.6686973237 కు రూ.15,60,011/- ... INDMSE COVID EMERGENCY Loan 6880540187 కు రూ.56,174/- ... MSME-IND GECLS COVID-REPO Loan - 6885611497 కు రూ.1,73,894/- ... MSME-MIC-FITL- NEW-MCLRLoan - 7007183190 కు రూ.1,49,472/- ... తేది:01-05-2023 ...

... తేది:11-05-2023 ... తేది:01-05-2023 నాటికి IND -SME - SECURED OD A/c No.6686973237 కు రూ.15,60,011/- ... INDMSE COVID EMERGENCY Loan 6880540187 కు రూ.56,174/- ... MSME-IND GECLS COVID-REPO Loan - 6885611497 కు రూ.1,73,894/- ... MSME-MIC-FITL- NEW-MCLRLoan - 7007183190 కు రూ.1,49,472/- ...

తేది:01.05.2023 ... IND -SME - SECURED OD A/c No.6686973237 కు రూ.15,60,011/- ... INDMSE COVID EMERGENCY Loan 6880540187 కు రూ.56,174/- ... MSME-IND GECLS COVID-REPO Loan - 6885611497 కు రూ.1,73,894/- ... MSME-MIC-FITL- NEW-MCLRLoan - 7007183190 కు రూ.1,49,472/- ...

... సెక్షన్ 13(8) ...

[illegible]

తేది : 16-05-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్

## పాండ్రంగి పంచాయతీ ప్రజలందరూ తరపున భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టికు ప్రత్యేక అభినందనలు

### పిఏసిఎస్ చైర్మన్ అముజూరి అప్పారావు



పద్మనాభం, మే 16, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో ఉన్న గ్రామ ప్రజలందరూ పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణం విషయంలో తూచా తప్ప కుండా చేసిన కృషికి పాండ్రంగి ప్రజలందరూ ధన్యవాదాలు తెలుపుతున్నామని పాండ్రంగి పిఏసిఎస్ చైర్మన్ అముజూరి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎలక్షన్‌లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణంకు కట్టుబడి ఉంటానని తెలిపిన విధంగా బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.16 కోట్ల 80 లక్షలను మంజూరు చేసి త్వరలో నిర్మాణ పనులను చేపట్టే విధంగా బాటలు వేసినందుకు మా పాండ్రంగి గ్రామ ప్రజలందరూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు ఎన్నో సంవత్సరముల పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణ కలను సార్థకం చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా తెలియపరిచారు. మా గ్రామ పంచాయతీ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెంతకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యేటట్లు పాటుపడిన మన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు పంచాయితీలో ఉన్న గ్రామ ప్రజలందరూ రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి

మునగపాక, మే 16, ప్రభాతవార్త



డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి కోరారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన మునగపాకలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్నటువంటి ఉపాధి కూలీలకు డెంగ్యూపై అవగాహన సదస్సు నిర్వ హించారు. అనంతరం మునగపాక ఉపాధి కూలీలకు మజ్జిగ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, ఎంపీడీవో రవికుమార్, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పాక్సో చట్టం-2012పై మహిళలకు అవగాహన



మునగపాక, మే 16, ప్రభాతవార్త

మండలంలోని తోటాడ సచివాలయం వద్ద మంగళవారం పోక్సో చట్టం,బాల్య వివాహాలు, స్త్రీలపై జరుగు గృహ హింస, వరకట్న వేధింపులు, యాసిడ్ దాడులు తదితర నేరాల నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్రైమ్ పోలీసులు, సచివాలయ మహిళా పోలీసులు ఇక్కడ మహిళలకు పాక్సో చట్టం-2012 గురించి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల ప్రభావం దానివలన కలిగే ఇబ్బందులను వివరించారు. వివిధ అంశాలను వీడియో ప్రజంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. అదేవిధంగా వేసవిలో ఎక్కువగా నేరాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మేడలపై పడుకునే వారంతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కోలనీల్లో సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

ఎస్.రాయవరం, మే 16, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామ సచివాలయాల్లో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్.ఎస్.వి.శక్తి ప్రియ, డాక్టర్ ఎన్.వాసంతి సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా మలేరియా ఇన్‌చార్జి నోడల్ ఆఫీసర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లో చెత్త లేకుండా, పాడుబడిన ప్లాస్టిక్ డబ్బాలు, డ్రింక్ బాటిల్స్ పరిసరాల్లో లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ అలాగే ఇంట్లో గానీ ఇంటి సమీపంలో గాని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు ఉన్నట్లయితే వాటిపై మూ తలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, టైర్లు, సిమెంట్ గోలాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, షూలు, డ్రింక్ బాటిల్స్ వీటిలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచినట్లయితే ఎటువంటి వ్యాధులు ప్రబలవని, ఏడిస్ ఈజిప్ట్ అనే టైగర్ దోమ పేరుతో మన ఇంటి పరిసరాల్లోనే పెరిగే ఈ దోమ వంటిపై నల్లని, తెల్లని మచ్చలు ఉంటాయని దీన్ని సులభంగా గుర్తించవచ్చుననీ, దీని కాటు వలన డెంగ్యూ జ్వరం వచ్చి ప్లేట్లెట్ రక్త కణాల సంఖ్య శరీరంలో క్షీణించి తదుపరి శరీరం లోపల అంతర్గత అవయవాలలో రక్తస్రావం కలిగి, దానితోపాటు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి డెంగ్యూ హేమరేజిక్ ఫీవర్‌గా పరిణామం చెంది ప్రాణానికి ముప్పు తెస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ డెంగ్యూ దోమలు పెరగకుండా నిర్మూలించాలంటే పైన చెప్పిన అన్ని జాగ్రత్తలు పాటించి,ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే డెంగ్యూ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమని తద్వారా ప్రతీ ఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆయన అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారులు బి.సత్యనారాయణ, తంటపు రెడ్డి నాగేశ్వరరావు,హెల్త్ విజిటర్ సి.హెచ్. రవణమ్మ, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు ప్రేమ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వై.అనుష రమాదేవి, లిల్లీ, ఆశిషెన్ టోప్నో సచివాలయం హెల్త్ సెక్రటరీలు రాజేశ్వరి, పి.నూకరత్నం, పి.శ్రీరాములు ఆశా, ఓ.వేణు, సచివాలయం సిబ్బంది, గ్రామపెద్దలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితులు అరెస్ట్



ఎస్.రాయవరం, మే 16, ప్రభాతవార్త

గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ. ప్రసాదరావు తెలిపారు. మంగళవారం నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ వద్ద గంజాయి తరలిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం రావడంతో తమ సిబ్బందితో నిఘా పెట్టామని ఉదయం సుమారు 8:30గం.ల ప్రాంతంలో రోలుగుంట మండలం బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన పాకల పరశురామ్, మల్లిపాటి గణేష్ లు తమ స్కూటీపై గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారని,వీరి వద్ద నుండి 17 కేజీల గంజాయితో పాటుగా ఒక స్కూటీ, నాలుగు సెల్ ఫోన్లు, 21,500 నగదును స్వాధీనపరుచుకున్నామని, వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని తెలిపారు.

## అస్వస్థతకు గురైన ఉపాధ్యాయుడు

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎంఈఓ ప్రసాద్

చింతపల్లి, మే 16, ప్రభాతవార్త



అస్వస్థతకు గురైన ఉపాధ్యాయుడు జాగారపు చంద్ర కోటి త్వరగా కోలుకోవాలని మండల విద్యాశాఖాధికారి పనసల ప్రసాద్ అన్నారు.మండలంలోని బలపం పంచాయితీ బూరుగు బయలు పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రకోటి విధి నిర్వహణలో భాగంగా చింతపల్లి వచ్చిన ఆయన మూర్ఛ వ్యాధితో హఠాత్తుగా పడిపోవడంతో అది గమనించిన స్థానిక మహిళ ఆయనను ఆటోలో ఆసుపత్రికి తీసుకురావడంతో వైద్యాధికారులు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారి పనసల ప్రసాద్,తోటి ఉపాధ్యాయులు స్థానిక ఆసుపత్రికి వచ్చి ఆయనను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్య సేవ నిమిత్తం ఉపాధ్యాయుని ఆర్ వి నగర్ వైద్యాధికారిని సహాయంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరామర్శించిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగుల సంఘము ఆర్గనైజింగ్ కార్యదర్శి యువి గిరి తదితరులు ఉన్నారు.

## కె.నగర పాలెం సచివాలయాన్ని ముట్టడించిన జగనన్న ఇళ్ళ స్థలాల లబ్ధిదారులు

భీమునిపట్నం, మే 16, ప్రభాతవార్త



జీవీఎంసీ 4వ వార్డు, కె.నగర పాలెం సచివాలయాన్ని జగనన్న ఇళ్ళ స్థలాల లబ్ధిదారులు ముట్టడించారు. రెండేళ్ళ కిందట మంజూరు చేసిన ఇళ్ళను వేగంగా కట్టాలని అధికార్లు ఒత్తిడి చేయడంతో 4, 5 లక్షలు అప్పులు చేసి సగం ఇళ్ళు నిర్మించామని ఏడాది కిందట నల్ల మారమ్మ ఆలయం వద్ద 117 మందికి కేటాయించిన స్థలాలు పై ఓ వ్యక్తి కేసు వేశారని చెప్పి నిర్మాణాలు చేయవద్దని చెప్పిన అధికార్లు కాలం గడుస్తున్నా దీనిపై ఏమి తేల్చడం లేదని, తాము ఇంకా ఎంత కాలం ఇళ్ళు లేకుండా వుండాలని, ఇళ్ళ నిర్మా ణానికి చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నామని సమస్య పరిష్కరించ కుంటే ఉరేసుకుని లేఅవుట్ లోనే చస్తామని హెచ్చరించారు.

## గృహాలతో పాటు సంక్షేమ పథకాలపై ప్రభుత్వాన్ని డిమాండ్

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర

నర్సీపట్నం(మాకవరపాలెం), మే16, ప్రభాతవార్త



అర్హులైన వారందరికీ గృహాలతో పాటు సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాకవరపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అర్హత ఉండి గృహాలు మంజూరు కాలేదని పలువురు జనసేన నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని అన్నారు. అలాగే అనరాక్ నిర్వాసితులు భూమి కోల్పోయిన వారికి రెండున్నర సెంట్లు స్థలం ఇస్తామని స్థానిక శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని ఆ హామీ ఇప్పుడు ఏమైందని ఆయన ప్రశ్నించారు. నష్టపోయిన రైతులందరూ మా దృష్టికి తీసుకువచ్చారని ఈ విషయంపై రైతులు పక్షాన జనసేన పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. నర్సీపట్నం ఆర్డీఓకి విజ్ఞప్తి చేస్తామని అందరికీ న్యాయం చేసే దిశగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క అప్పలనాయుడు, కసిరెడ్డి అప్పలనాయుడు, చుక్క ప్రశాంత్, సరళ అర్జుబాబు, శ్రీను, నమ్మి రమణ రాజు, మాకవరపాలెం మండల నాయకులు సంతోష్, జనసేన సీనియర్ నాయకులు వేగుబల్ల శివ, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## బి.జె.పి ప్రజా ఛార్జ్ షీట్‌లో సమస్యల వెల్లువ

నర్సీపట్నం, మే16, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు. వెలగా జగన్నాధ్ ఆధ్వర్యంలో ప్రజాచార్జ్ షీట్ అభియోగాలు స్వీకరణ కార్యక్రమం స్థానిక నర్సీపట్నం సబ్ కలెక్టర్ భార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.జె.వై.ఎమ్. రాష్ట్ర పదాధికారీ, బి.జె.పి నర్సీపట్నం నియోజక వర్గ సంయోజక అడిగర్ల సతీష్ మాట్లాడుతూ బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ లలో వైసీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలపై ప్రజా ప్రతినిధుల అవినీతి భూ కబ్జాలపై గ్రావెల్, అక్రమ తవ్వకాలు, ఎన్నికలలో ఇచ్చిన హామీల నెరవేర్చక పోవడం పై కేంద్ర ప్రభుత్వం అధిస్తున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(రూరల్) అర్బన్, టిడ్కో గృహాలు ఇప్పటి అందించకపోవడం, నియోజక వర్గం రహదారులు అధ్వాన శిథిలా వ్యవస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం, నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత బియ్యం పంపిణీ రాష్ట్రం లో పక్కదోవ పట్టించే ప్రయత్నం వై.సి.పి ప్రభుత్వం అవినీతిపైన, కేంద్ర ప్రభుత్వ పథకాలు తమవిగా స్టిక్కర్లతో ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను - మభ్యపెడుతూ మోసం చేస్తున్నది. నర్సీపట్నం నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించకుండా నిర్లక్ష ధోరణి అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజా కోర్టు ద్వారా అభియోగాలు స్వీకరించి. నియోజక వర్గ ప్రజల తరపున ఛార్జ్ షీట్ వేస్తామని సమస్యలు పరిష్కారం చేయడానికి ఎ కృషి చేస్తామని అన్నారు. 18 వతేదిన స్థానిక పోలీస్ స్టేషన్ లో అన్ని ఆధారాలతో ఛార్జ్ షీట్ వేస్తామని అన్నారు. పట్టణ అధ్యక్షులు వెలగా జగన్నాధ్ మాట్లాడుతూ బి.జె.పి. చెప్పట్టిన ప్రజా ఛార్జ్ షీట్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని ప్రజలు తమ సమస్యకు నివేదిస్తున్నారని ఇప్పటి వరకు భూ కబ్జాలపై పేదలకు ఇళ్ల పొలాల మంజూరు చేయండంలో నిర్లక్షణ, బలిఘట్టం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త బేతా ప్రకాశ్ అనే వ్యక్తి తన భూమిని వై.సి.పి నాయకులే కబ్జా చేయడానికి ప్రయత్ని స్తున్నారని పోలీసులకు, రెవెన్యు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని అభియోగం. అం దించారని, ఇంకా అనేక సమస్యలపై అభియోగాలు వచ్చే అవకాశం అందని బుధవారం సాయంత్రం వరకు అభియోగాలు. స్వీకరణ కార్యక్రమం ఉంటుందని నర్సీపట్నం. నియోజక వర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టి.జి.పి నర్సీపట్నం మండల అధ్యక్షుడు బోటి, శివ బి.జె.పి మహిళా నాయకురాలు పాము వెంకటలక్ష్మి, అగుడు శ్రీనివాస్, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో నవజాత శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభం



నర్సీపట్నం, మే16, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో మంగళవారం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని, ప్రత్యేక బ్లాక్ నిర్మాణం, ఆక్సిజన్ ప్లాంట్ తదితర వాటిని ఏర్పాటు చేశామన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీపై ఫిర్యాదులు హాస్యాస్పదం

పద్మనాభం, మే 16, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రిపై ఫిర్యాదులు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ గౌరవాన్ని విదేశాలలో ఇముడింప చేసే వ్యక్తి మన భారత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కిందని, నల్లధనం పైన మాట్లాడుతున్న వారు రాష్ట్రము నుండి 25 మంది ఎంపీలను వెంటబెట్టుకొని ప్రధానమంత్రి మోడీని ఎందుకు ప్రశ్నించట్లేదని ఈ సందర్భంగా తెలియపరిచారు ఎన్నో సంవత్సరాలుగా అవిష్కృతమైన ఆర్టికల్స్ 370 రామ జన్మభూమి పలు సమస్యలను పరిష్కరించుటలో ప్రధాన పాత్ర పోషించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ తప్ప మరెవ్వరికీ లేదని పురాతన పుణ్యక్షేత్రమైన కాశీని దత్తత తీసుకొని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా తెలిపారు.



## పెరిగిన ఉష్ణోగ్రతలతో దగ్ధమైన వరి కుప్పలు

### 24 ఎకరాల్లో సాగైన పంట - అగ్నిమాపక అధికారులు ప్రయత్నించినా దక్కని ఫలితం

**పోలవరం ప్రభాతవార్త** :అవును.. రైతన్నల కష్టంతో ఆకలి తీర్చుకున్నాడు భగభగ మండే భనుడు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 30 ఎకరాలలో 20 వరి కుప్పలు 8 సోలార్ల్, మొటర్లు పూర్తిగా కాలిపోయాయి,రోజురోజుకీ పెరిగిపోతోన్న ఉష్ణోగ్రతల కరణంగా ఒక వైపు ఇలా రైతన్నలు తల్లడిల్లి పోతున్నారు.ఆరు గాలం చేసిన శ్రమ అగ్నికి ఆహుతి అయింది. పోలవరం మండలం కొత్త పట్టిసీమ పరిధిలోని మంగపతి బోదు కెనాల్ దిగువన ఉన్న పోసిందొడ్డి కమ్ చెరువు పుంత పల్లపు బాడవ ప్రాంతంలో పొల్లాల్లో మంగళవారం మిట్ట మధ్యాహ్నం 12 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది.అయితే ఆసమయంలో రైతులు ఆ ప్రాంతంలో ఉన్నప్పటికి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో మంటలు నిలుపుదల చెయలేక పోయారు.

కళ్ళ ముందే వరి కుప్పలు కాలిపోతున్న ఏమి చేయలేని పరిస్థితి నెలకుందని రైతులు రంభ సరభయ్య,కడియం సూరయ్య,పూడి వెంకట్రావు,తోట సత్యనారాయణ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతు భరోసా కేంద్రాలు నుండి ఒక్క అధికారి కూడా వరిని చూడడాని రావడం లేదని,రైస్ మిల్స్ వద్దకు తీసుకుని వెళితే వారు దాన్యాని దిగుమతి చేసుకోవడం లేదని,మీకు ఫోన్ చేసిన ఫోన్ తీయ్యడం లేదని మీ వల్ల ఇంద అనార్ధం జరిగింని ఆగ్రికల్చర్ ఏవో పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయం పై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే సరికి పొలాలు అగ్నికి ఆహుతి అయిపోయాయి.ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు ని వివరణ కోరగా దగ్నమైన వరికుప్పలకు నష్టపరిహారం అప్పుడే చెప్పలేమన్నారు.

కానీ సూమారు 70 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నష్టపోయినట్లు ప్రథమిక అంచనా వేశామని చెప్పారు.ఆర్డీవో ఝూనీ రాణి,ఏడి బుచ్చిబాబు, డిఎస్పి ఏ శ్రీనివాసులు,సిఐ విజయ్‌బాబు,ఎసై ఎన్,ఎన్ పవన్ కుమార్,ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి,డిప్యూటి తాహసీల్దార్ రమేష్,మైగాపుల దుర్గాప్రసాద్ ఉన్నారు.

## ఎపిలో స్టార్టప్‌లకు భారీ ప్రోత్సాహం

### - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం,మే16,ప్రభాతవార్త** రాష్ట్రంలోని స్టార్టప్‌లన్నింటిని ఒకే చోట అన్ని పరిష్కారాలు లభించేలా ఎపిస్టార్టప్ డాట్ ఇన్ పేరుతో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి అవసరమైన నిధులను సమకూర్చే విధంగా ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాజ్యసభ సభ్యుడు,వైఎస్ఆర్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. ప్రారంభంలో రూ.200కోట్ల నిధులతో స్టార్టప్‌లకు ఆర్థిక సాయం అందించనున్నారని తెలిపారు. విశాఖలో ఏడు స్టార్టప్‌లకు సాయానికి సంప్రదింపులు చేసినట్టు ఆయన చెప్పారు.

**వైఎస్సార్ మతస్యకార భరోసా:** రాష్ట్ర వ్యాప్తంగా సముద్రంపై వేటకు వెళ్ళే 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ సమయం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ మధ్య కాలంలో ఆ కుటుంబాలు ఇబ్బందిపడకూడదని ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున రూ.123.52 కోట్ల ఆర్థిక సహాయాన్ని ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసారు.

**అత్యధిక మహిళా పోలీస్‌లు ఉన్న రాష్ట్రం ఎపి:** ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యధిక మహిళా పోలీస్‌లున్న రాష్ట్రంగా నిలిచిందని విజయ సాయిరెడ్డి అన్నారు. జాతీయస్థాయిలో 11.75 శాతం మహిళా పోలీసులులంటే ఎపిలో అది 21.76శాతం .ఇవి కేంద్రహోంశాఖ గణాంకాలు తెలియచేస్తున్నాయని చెప్పారు. మహిళా సాధికారికతలోను దేశంలో మనమే నంబర్‌వన్‌గా నిలిచాయని చెప్పారు.

**సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి:** భారతదేశంలో వ్యవసాయ విధానంలో సానుకూల మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని, సేంద్రాయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. రసాయినిక ఎరువులు, పురుగుల మందుల అనవసర వినియోగాన్ని నివారించాలని కోరారు. ఆరోగ్యకమైన , లాభదాయకమైన వ్యవసాయ పద్ధతుల పునరుద్ధరణ దిశగా వ్యవసాయ మంత్రిత్వశాఖ చొరవతీసుకోవాలని కోరారు. గత 3-4 దశాబ్దాల్లో ఆహార పదార్థాల్లో పోషకాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కల్గిస్తోంది. మాంసకృత్తులు, కాల్షియం, భాస్వరం, రిబోఫ్లావిన్, విటమిన్ సి ఇప్పుడు తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలలో అందుబాటులో లేవని శాస్త్రీయ అధ్యయనాలు చూపించాయన్నారు. 538 కోట్ల వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద చేపలవేట నిషేధకాలానికి 1.23 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు సంవత్సరానికి 10 వేలు సహాయం అందచేస్తానని సిఎం తన హామీని మంగళవారం పూర్తిచేసారు.

## కాజులూరు అంగన్వాడీ కేంద్రంలో బాలుడు మృతి

**కాకినాడ రూరల్, మే 16, ప్రభాతవార్త** కాజులూరు మండలం కాజులూరులో అంగన్వాడీ కేంద్రంలో బాలుడు సేరు మనోజ్ చంద్రశేఖర్ (10) మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మనోజ్ చంద్రశేఖర్ తన చెల్లిని అంగన్వాడీ కేంద్రానికి తీసుకు వెళ్లాడు. అయితే అక్కడ హెల్పర్ పిల్లలను తీసుకురావడానికి వెళ్లింది.ఈ క్రమంలో మనోజ్ చంద్రశేఖర్ తలుపులు తీసుకుని లోపలికి వెళ్లాడు. ఆకస్మాత్తుగా తూకం వేసే కాటాకు సంబంధించిన తాడు బాలుని మెడకు చుట్టుకుని బిగిసుకుపోయి చనిపోయి ఉన్నాడు. అయితే ఈ విషయాన్ని అధికారులు ప్రసు ్తటం చేస్తున్నారు. స్థానికులు గమనించి తండ్రి సత్తిబాబుకు తెలియజేశారు. స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వారు తెలిపారు. బాలుడు చంద్రశేఖర్ 5వ తరగతి చదువుతున్నాడు. అన్నయ్య 6వ తరగతి చదువుతున్నాడు. తండ్రి సత్తిబాబు వెల ్డర్‌గా పనిచేసూ ్త కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బాలుని మృతిపై అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ పలువురు ఆరోపిస్తున్నారు. గొల్లపాలెం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేయగా కుటుంబ సభ్యులు వారిని అడ్డుకున్నారు. సంఘటన సమాచారం అందుకున్న రాష్ట్ర ్ట మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. బాలుని మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సిడిపిఓ మాధవి, గొల్లపాలెం ఎస్సై తులసి రామ్, జడ్పిటిసి వనుము వెంకట సుబ్బారావు, స్థానిక నాయకులు, గుబ్బల ఏసు రాజు పరిశీలించారు.

## కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో విన్యాసాలు చేస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వం

### రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోమువీర్రాజు

**బొబ్బిలి, మే 16 ప్రభాతవార్త :** కంద్ర ప్రభుత్వం సొమ్ముతో వైఎస్ఆర్ ప్రభుత్వం విన్యాసాలు చేస్తుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నియోజకవర్గ ఇన్‌చార్జి మరిశర్ల రామారావు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన చార్జీషీట్ కార్యక్రమంలో భాగంగా వినతులు తీసుకొన్నారు. వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమం ప్రారంభించారు. ఈప్రాంతంలో ఎన్‌సిఎస్ పరిశ్రమ మూతతో అక్కడ చెరుకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో బెల్లం రైతులు పడుతున్న కష్టాలపై ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. గ్రీన్ అంబాసిడర్స్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కేంద్రప్రభుత ్వం సొమ్ముతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారన్నారు. బియ్యం ఉచితంగా ఇస్తున్నది కేంద్రం కాదా అన్నారు. టిట్కో ఇళ్లు కట్టించినది కేంద్రం కదా అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రం సొమ్ముకాదా అని అన్నారు. జగనన్న ఇళ్ళు దీనికి 1లక్షా 80 వేల రూపాయిలు అందజేస్తుంది కేంద్రమేనన్నారు. దీనిని రాష్ట్రం ఇచ్చినట్లు చెప్ప కొవడం సిగ్గులేదా అని అన్నారు. విశాఖ ఉక్కు నష్టాలలో ఉన్నా కేంద్రం నడిపిస్తుందని అన్నారు. రోడ్లు ,రైల్వేలైన్లువేసింది కేంద్రం, ఐసిడిఎస్ కార్యక్రమం నడిపంది కేంద్రం కాదాఅని అన్నారు. కేం ద్ర ప్రభుత్వం నిధులతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నడుస్తుందని అన్నారు. వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించింది కేంద్రమే అన్నారు.భారత ప్రధాన మంత్రి మనదేశంకు ప్రధాని అయన పలుదేశాలకు ఆదర్శ ప్రాయుడన్నారు. ఈయన పేద కుటుంబలో పుట్టిన ప్రధాన మంత్రి అయ్యాయి దేశ ప్రజల కష్టసుఖాలు తెలిసుకున్న నాయకుడన్నారు. బాడంగి మండలం కొన్ని కుటుంభాలు చేరాయన్నారు. వాసిరెడ్డి జగదీష్, (తాతాజీ)తదితరు కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షురాలు రెడ్డి పావని, పెద్దింటి మనోజ్‌కుమార్, పూడి జగధీష్, రెడ్డి స్రవంతి కలసి సిఐకు చార్జిసీటు పత్రాలు అందజేసారు.



## శృంగేరి మఠంలో గ్యాస్ లీక్

### - సిబ్బంది అప్రమత్తతో తప్పిన ప్రమాదం

**ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాతవార్త :** శ్రీ దుర్గ మల్లేశ్వరుల స్వామివార్ల దేవస్థానం దిగువ భాగాన శృంగేరిమఠంలో వంటశాలలో గ్యాస్‌పైప్ లీక్ జరిగింది. సిబ్బంది అప్రమత్తతో ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు వంటశాలను సందర్శించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ పాలక మండలి భక్తులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ఆలయాభివృద్ధికి పాలక మండలి ఎల్లవేళలా కృషి చేస్తుందని, అందులో భాగంగా అన్నదానంలో వినియోగించే అరిటాకులను మిషన్ ద్వారా ఎరువులకు వేయించే ప్రయత్నం చేస్తున్నామని, దాతలు మిషన్ కొనుగోలుకు దాతలు ముందుకు వస్తున్నారని, దుర్గగుడికి సంబంధించి సలహాలు, సమస్యలు ఏమైనా ఉంటే ఆలయాధికారుల దృష్టికి గాని పాలక మండలి దృష్టికి గాని తీసుకువస్తే, ఆ సమస్యలను పరిష్కరించడంలో తగు కృషి చేస్తామని చైర్మన్ భక్తులను కోరారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు మంగళవారం కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారముల సహాయ మంత్రి కౌశల్ కిషోర్ రాగా పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతించగా మంత్రి అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొని, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే కందులకు తీవ్రగాయాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** రోడ్డుప్రమాదంలో మార్కాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి తీవ్రంగా గాయాలైన సంఘటన య ర్రగొండపాలెం మండంలోని గురిజేపల్లి వద్ద సోమవారం అర్ధరాత్రి 1 గంట తరువాత జరిగింది. ఎస్సై జి.కోటయ్య కథనం ప్రకారం నారాయణరెడ్డి తన సొంత పనుల నిమిత్తం మార్కాపురం నుంచి హైదరాబాదుకు కారులో వెళ్తున్న సమయంలో గురిజేపల్లి మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి సమీపంలోని పొలాల్లో బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో ఆయనతోపాటు కారు డ్రైవర్ డి.బుడ్డయ్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే సెల్‌ఫోన్‌ద్వారా తన అనుచరుకు ఆయన సమాచారం అందించారు. సమాచారం అందుకు వారు వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిద్దరిని యర్రగొండపాలెంలోని ఒక ప్రవేటువైద్యశాలలో చేర్పించి ప్రదమ చికిత్స చేయించారు. నారాయణరెడ్డికి కూడి కాలుకు,తలకు తీవ్రంగా గాయలు కావడం వలన మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకొని వెళ్లారు. ఈ కేసును నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

# ఢిల్లీలో పాఠశాలకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, మే 16:** దేశ రాజధాని నగరం ఢిల్లీలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టిస్తోంది. పుష్పవిహార్ ప్రాంతంలోని అమృత పాఠశాలకు ఉదయం 6.35 గంటల సమయంలో ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయని అధికారులు తెలిపారు. దీనిపై అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. పాఠశాలను ఖాళీ చేయించింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు.
అయితే ఇప్పటి వరకు ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఇటీవల ఈ తరహాలో ఢిల్లీలోని పాఠశాలలకు తరచూ బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయి. సుమారు నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఘటన. ఏప్రిల్‌లో మథురా రోడ్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సాదిఖ్
నగర్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు ఇలాగే మెయిల్స్ వచ్చాయి. అప్పుడు కూడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 653, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,82,131

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 653 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,82,131కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,37,304మంది కోలుకోగా 13,037 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 790 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,425కి చేరగా, 80,19,071మంది వరకు కోలుకున్నారు. 1,48,545మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69, 03,675కి చేరింది. అందులో 68,27,969 మంది కోలుకున్నారు. 71,900మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,834కి చేరింది.
అందులో 40,47,160 మంది కోలుకున్నారు. 40, 353మంది మరణించారు.
తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,318కి చేరింది.

# ప్రయాణికుడికి గుండెపోటు

### ఎయిర్‌పోర్టు, ఇండిగో సంస్థకు రూ.12.10లక్షల జరిమానా

**బెంగళూరు, మే 16:** విమానంలో ప్రయాణించేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సిబ్బంది సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల తన భర్త మృతి చెందారంటూ బాధితుడి భార్య కోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న వినియోగదారుల కోర్టు బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు, ఇండిగో విమానయాన సంస్థలకు సంయుక్తంగా రూ.12.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించి చంద్రశెట్టి అనే వ్యక్తి తన భార్య సుమతి, కుమార్తె దీక్షితతో కలిసి 2021 నవంబర్‌లో మంగళూరులోని తమ స్వగ్రామానికి వెళ్లేందుకు బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. చెక్ ఇన్ ప్రక్రియ కొనసాగుతుండగానే చంద్రశెట్టి



ఛాతీలో నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. ఆందోళనకు గురైన అతడి భార్య, కుమార్తె ఇండిగో గ్రౌండ్ స్టాఫ్‌ను, విమానాశ్రయ సిబ్బందిని సహాయం కోరారు. అయితే వారు సహాయం చేయడంలో విఫలమయ్యారని బాధితుడి భార్య ఆరోపించారు. తన భర్త పరిస్థితి మరింత దిగజారిందని, వాళ్ల కనీసం వీల్‌చైర్ కూడా అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 నిమిషాల తర్వాత ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చంద్రశెట్టి ప్రాణాలు విడిచారు. బాధిత కుటుంబం ఆ తర్వాత కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. ఇండిగో సంస్థపై, ఎయిర్‌పోర్టుపై ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత కేసులో పురోగతి కనిపించకపోవడంతో 2022 మార్చిలో బెంగుళూరు అర్బన్ జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించింది. విమానాశ్రయ అధికారులు కోర్టులో బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలను తిరస్కరించారు. విమానాశ్రయ సిబ్బంది వెంటనే స్పందించి ప్రయాణికుడిని టెర్మినల్‌లోని క్లినిక్‌కు తీసుకెళ్లారని, ఆ తర్వాత ఓ బగ్గీలో సమీపంలోని ఆస్టర్ ఆసుపత్రికి తరలించారని నివేదిక సమర్పించారు. ఇండిగో సంస్థకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రతిసనపందించలేదు. బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలు కోర్టు సమర్థించింది. విమానాశ్రయ సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తించారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌లైన్స్, విమానాశ్రయ సిబ్బంది ప్రయాణికులకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని పేర్కొంది. విమానాశ్రయంలో గుండెపోటుతో మరణించిన ప్రయాణికుడి కుటుంబానికి 12.10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను, విమానాశ్రయాన్ని ఆదేశించింది. పరిహారంగా రూ.12,00,000 కోర్టు ఖర్చులకుగాను రూ.10,000 చెల్లించాలని ఆదేశించింది. తీర్పు ఇచ్చిన నాటి నుంచి 45 రోజుల లోగా ఈ మొత్తం చెల్లించాలని ఆదేశించింది.

# 71 వేల మందికి నియామక పత్రాల పంపిణీ



## ఇప్పుడు అవినీతి, బంధుప్రీతి లేదు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 16:** దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన దాదాపు 71 వేల మందికి నియామక పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ పంపిణీ చేశారు. మంగళవారం విడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం కష్టంగా ఉండేదని, దరఖాస్తు పొందేందుకు గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సి వచ్చేదని అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం వచ్చాక, రిక్రూట్‌మెంట్ విధానం మారిందని, ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేయడం సులభమైందని చెప్పారు. అప్లికేషన్ నుంచి ఫలితాల వరకూ అన్నీ ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని, కొన్ని ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు కూడా అవసరం లేదని అన్నారు. కొత్త విధానంతో రిక్రూట్‌మెంట్ విషయంలో అవినీతి, బంధుప్రీతిని నిర్మూలించామని వివరించారు. భారత ప్రభుత్వం అందించే ప్రతి పథకం, ప్రతి విధానం యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. ఇపిఎఫ్ఒ గణాంకాలను చూస్తే, 2018-19లో 4.5 కోట్ల మందికిపైగా కొత్తగా ఉద్యోగాలు పొందారని తెలుస్తోందని చెప్పారు. స్టార్టప్ సెక్టార్‌లో భారతదేశం విప్లవాత్మక అభివృద్ధి సాధించిందని, 2014 ముందు వందల్లో ఉండేవని, ఇప్పుడు లక్షకుపైనే ఉన్నాయని తెలిపారు. అపాయింట్‌మెంట్ లెటర్లు పొందిన వారు, గ్రామీణ డాక్ సేవకులు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్, కమర్షియల్ కమ్ టిక్కెట్ క్లర్క్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ అకౌంట్స్ క్లర్క్, ట్రాక్ మెయింటైనర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, లోయర్ డివిజన్ క్లర్క్ సబ్ డివిజనల్ ఆఫీసర్, టాక్స్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్స్, నర్సింగ్ ఆఫీసర్స్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ప్రిన్సిపాల్, టిజిటి, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వంటి పోస్టుల్లో చేరనున్నారు. గతేడాది అక్టోబర్‌లో రోజ్ గార్ మేళాను ప్రధాని ప్రారంభించారు. 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు మోడీ 2.9 లక్షల మందికి అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారని, తాజా కార్యక్రమంలో ఆ సంఖ్య 3.6 లక్షలకు చేరుకుందని కేంద్రం వివరించింది. అగ్రశ్రేణి గ్లోబల్‌కంపెనీల సిఇఒలను ఇటీవలే తాను కలుసుకున్నానని, వాల్‌మార్ట్, యాపిల్, ఫాక్స్‌కాన్, సిస్కో వంటిసంస్థల సిఇఒలు భారత్‌లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ఎంతో అనువైన వాతావరణం ఉందని తమ సంసిద్ధతను వ్యక్తం చేసారని మోడీ తెలిపారు. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా పెరిగాయని, దీనివల్ల దేశం నలుమూలలా ఉపాధి పెరుగుతోంద న్నారు. ప్రస్తుత వ్యవస్థలకు అను కూలమైన ఉపాధిని కల్పించేందుకు ప్రభుత్వం వర్ధమాన రంగాలను మరింతగా ప్రోత్స హిస్తోందని, ఇందుకు స్టార్టప్‌లే ఉదాహరణ అన్నారు. 2014నుంచి చూస్తే ఇపుడు లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయన్నారు. అందువల్లనే కనీసం పదిలక్షల ఉద్యోగాలు కల్పించగలమని చెపుతున్నామన్నారు. దేశంలో ఎయిర్‌పోర్టులు 74 నుంచి 150కి పెరి గాయని, గ్రామీణ రోడ్లు నాలుగు లక్షల కిలోమీటర్ల నుంచి 7.25 లక్షల కిలోమీటర్లకు వృద్ధి చెందాయన్నారు. నాలుగుకోట్ల పక్కా గృహాలను ప్రభుత్వ స్కీంల కింద నిర్మిస్తున్నా మని, వీటివల్లనే అనేక మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అలాగే 720 వరకూ ఉన్న యూనివర్సిటీలు ఇపుడు 1100కి పెరిగాయని అన్నారు. 400గా ఉన్న వైద్య కళాశాలలు కూడా ఇపుడు 700కిపైబడినట్లు ప్రధానిమోడీ వివరించారు.

## జర్నలిస్టుపై దేశద్రోహం కేసు నమోదు

**న్యూఢిల్లీ, మే 16:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టుపై దేశద్రోహం అభియోగాలను నమోదుచేసింది. జర్నలిస్టు వివేక్ రఘువంశీపై కేసునమోదుచేయడంతో పాటు ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, జైపూర్‌ప్రాంతాల్లోని 12 చోట్ల దాడులు చేసింది. డిఆర్‌డిఒకు సంబంధించిన కీలక రహస్య సమాచారాన్ని సంగ్రహించాడని, అలాగే భారత సైనిక దళాల భవిష్యత్తు కొనుగోళ్లనుసైతం సేకరించాడని, మిత్రదేశాలతో జరిపిన సంప్రదింపుల వివరాలను కూడా సంగ్రహించినట్లు సిబిఐ వెల్లడించింది. విదేశాల్లోని నిఘా సంస్థలకు ఈ సమాచారం చేరవేస్తున్నట్లు సిబిఐ అనుమానించింది.

# బొగ్గుగని కోసం రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణ :16 మంది మృతి



**పెషావర్, మే 16:** బొగ్గు గని విషయంలో రెండు తెగల మధ్య ఘర్షణకు దారితీసి డజను మందికిపై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన వాయవ్య పాకిస్థా న్‌లో చోటు చేసుకుంది. బొగ్గు గని పంపకం విషయంలో రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణలో 16 మంది ప్రాణాలు కోల్పోగా మరికొందరు గాయపడ్డారు. వాయవ్య పాకిస్థాన్‌లోని కొహాట్ జిల్లా పెషావర్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని దారా ఆడమ్ ఖేక్ ప్రాంతంలో సన్నీఖేల్, జార్ఘున్ ఖేల్ గిరిజన తెగల మధ్య ఈ ఘర్షణ జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనా స్థలిలోనే 14 మంది చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఖచ్చితంగా ఎంతమంది గాయపడ్డారనే విషయంలో స్పష్టత లేదని అధికారులు తెలిపారు. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే ఘర్షణ స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను నిరోధించారు. కొహాట్ పోలీస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ బులందారిలో రెండు గిరిజనుల మధ్య బొగ్గు గని విభజనకు సంబంధించి రెండేళ్లుగా వివాదం కొనసాగుతోంది. దీంతో వీరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు పలుమార్లు జిర్గాస్‌ను నిర్వహించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ వివాదంపై మరోసారి రెండు వర్గాలు సమావేశమైన సమయంలో వాగ్వాదం చోటుచేసుకుని, ఘర్షణకు దారి తీసినట్లు పోలీసులు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకుని ఇరు వర్గాలను నియంత్రించి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని వివరించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## అర్ధరాత్రి హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 10 మంది దుర్మరణం, పలువురు గల్లంతు

**వెల్లింగ్టన్, మే 16:** అర్ధరాత్రి 12.30 గంటలకు ఓ హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 10 మంది చనిపోయారు. ఈ విషాద సంఘటన న్యూజిలాండ్‌లోని వెల్లింగ్టన్‌లో ఉన్న నాలుగు అంతస్తుల హాస్టల్‌లో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ సెర్చ్ అండ్ రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన వెల్లింగ్టన్ హాస్టల్ వద్దకు చేరుకున్నారు. హాస్టల్‌లో పొగలు కక్కుతున్న బిల్డింగ్‌లో సహాయక చర్యలు చేపట్టారు. కాగా రాత్రి మొత్తం ఈ సహాయక చర్యలు నిర్వహించిన అధికారులు తెల్లవారే సమయానికి మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను వెలికితీశారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 20 మంది ఆచూకీ తెలియలేదు. వెల్లింగ్టన్‌లోని లోఫర్స్ లాడ్జ హాస్టల్‌లోని 52 మంది వ్యక్తుల కోసం లెక్కించామని, అయితే అగ్నిమాపక సిబ్బంది ఇతరుల కోసం వెతుకున్నారని వెల్లింగ్టన్ ఫైర్ అండ్ ఎమర్జెన్సీ డిస్ట్రిక్ట్ మేనేజర్ నిక్ ప్యాట్ తెలిపారు.

# బెంగాల్‌ను త్యాగంచేస్తే కాంగ్రెస్‌కు మద్దతిస్తాం

## టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మే 16:** కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించిన తర్వాత పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి తన మనసులోని మాట బయటపెట్టారు. బెంగాల్‌ను వదులుకుంటే కాంగ్రెస్‌పార్టీకి తాము పార్లమెంటుఎ న్నికల్లో మద్దతిస్తామని చెప్పారు. బెంగాల్‌లో పార్టీ తమకోసం త్యాగంచేసి రాష్ట్ర ఎన్నికల పరంగా టిఎంసికి మద్దతిచ్చిన క్రమంలో తాము జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆమె స్పష్టంచేసారు. ప్రాంతీయ పార్టీలు సమైక్యంగా ఉండాలని, ఐక్య కూటమికి కాంగ్రెస్ నేతృత్వం అంశంపై ఇప్పటివరకూ మౌనంగా ఉన్న మమతా బెనర్జీ కర్ణాటక ఎన్నికల తర్వాత ఆమె మౌనం వీడారు. కాంగ్రెస్‌కు ఉన్న 200 స్థానాల్లో ఎక్కడైతే బలంగా ఉందో వాటన్నింటిచోట్లా ఆపార్టీ పోరాటానికి మద్దతిస్తామని, మేంకూడా ఆ పార్టీతో కలిసి వెళతామని ఆమె చెప్పారు. అదేవిధంగా ఆ పార్టీ కూడా ఇతర రాజకీయ పార్టీలకు మద్దతివ్వాల్సి ఉంటుందని, కర్ణాటకలో మేం మీకు మద్దతిచ్చాం అయితే మీరు బెంగాల్‌లో మాకు వ్యతిరేకంగా పోటీచేసారు. అలాంటి విధానం ఎంతమాత్రం మంచిదికాదన్నారు. మీరు అనుకున్న లక్ష్యం సాధించాలంటే కొన్ని ప్రాంతాల్లో మీరు త్యాగంచేయాల్సి ఉంటుందని మమతా బెనర్జీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 1:1 విధానంపై ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు పటిష్టంగా ఉన్నటచోట్ల కాంగ్రెస్ పార్టీ త్యాగంచేయాల్సి ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాలు, స్థానాల్లో ఎవరైతే పటిష్టంగాను శక్తివంతంగాను ఉన్నారో వారికి ఆస్థానాలు ప్రాంతాల వదిలివేయాలని, బెంగాల్‌పరంగాచూస్తే మేం బెంగాల్‌ను పూర్తిస్థాయిలో పోటీచేస్తామని, ఢిల్లీలో అయితే ఆమ్ ఆద్మీపార్టీ పోటీలో ఉంటుందని, బీహార్‌లో నితీష్‌కుమార్, తేజస్వీ యాదవ్ పోటీలు చూసుకుంటారని, అలాగే కాంగ్రెస్ కూడా వారి ఫార్ములాను నిర్ణయించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రాంతీయ పార్టీలు శక్తివంతంగా ఉన్నచోట్ల బిజెపి ఏమీ చేయలేదని ఆమె అన్నారు. కొన్ని వారాల క్రితమే ప్రాంతీయ పార్టీల నాయకులను మమతా బెనర్జీ కలుసు కున్నారు. వారితో ఐక్యతపైనే చర్చలు జరిపారు. మమతా బెనర్జీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు ఆధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మమతా బెనర్జీ ఎప్పుడూ కర్ణాటక ఓటర్లను కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని విజ్ఞప్తికూడా చేయలేదని, ఇపుడు కాంగ్రెస్‌ను అధిగమించి రాష్ట్రంలో ఒక్కరే ఉండాలనుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని తృణమూల్ కేవలం ప్రాంతీయ పార్టీ మాత్రమేనని, టిఎంసి అధినేత్రి నూతిలో కప్ప చందంగా ఇబ్బదిపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి బెంగాల్‌లో ఇద్దరుసభ్యులున్నారు. ఇటీవలే కాంగ్రెస్; వామపక్ష పార్టీలు టిఎంసి అభ్యర్థిని ఓడించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సాగర్‌డిగిలో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన సంగతి తెలిసిందే. టిఎంసి ఓడించే సత్తా బెంగాల్‌కాంగ్రెస్‌కు ఉందని, ఇటీవలి ఉపఎన్నికలే స్పష్టంచేసాయ న్నారు. గతంలో కూడా సాధించామని గుర్తు చేసారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ సాధిస్తామని చౌదరి వెల్లడించారు. టిఎంసి నాయకులు కార్యకర్తలుమ ద్దతుదారులు ముర్షిదాబాద్‌లో అనేకమంది తమ పార్టీలో చేరారన్నారు.

## ప్రపంచదేశాల్లో 68.83 కోట్లమంది వైరస్‌బాధితులు

## 68.74 లక్షలమందికి చేరిన కరోనా మృతులు

**జెనీవా, మే 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్న ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఇందుకు మరింత తోడవుతున్నాయి.ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.83 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.74 లక్షలమంది చనిపోయారు. మరో 38,999మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకు పైగా నమోదుకాగా మరో 19.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.31 లక్షలమందిచనిపోయారు. మరో 6324 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25,36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,620 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,122 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,634 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,78,185 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.

# యుపి ఉద్యోగులకు 4% డిఎ పెంపు

**లక్నో, మే 16:** ఉత్తరప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయాలతో ఊపుమీదున్న యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం మంగళవారం ఉద్యోగులకు తీపికబురు అందించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 4శాతం డిఎ పెంచుతూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో 19 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరబోతోంది. యోగీ ప్రభుత్వం తాజా ఉత్తర్వులపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యుపి ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ యేడాది జనవరి 1 నుంచి వర్తింపచేసేలా 4శాతం డిఎ పెంచుతూ యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ పెంపు తర్వాత యుపిలో ఉద్యోగులు, పెన్షనర్ల డికె, డిఆర్‌లు 38 నుంచి 42 శాతానికి పెరగబోతున్నాయి. డిఎ పెంపు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజా డిఎ-డిఆర్ పెంపుతో యుపిలో 16 లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు, 11.5 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. వాస్తవానికి ఈ యేడాది మార్చి 24న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల డిఎను 42శాతానికి పెంచింది. దీంతో యుపిలోనూ ఉద్యోగులు తమకు డిఎ పెంపు అమలు చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో యుపిలో యోగీ



సర్కార్ డిఎ పెంపు నిర్ణయం తీసుకుంది. జనవరి 1 నుంచి ఏప్రిల్ 30 వరకు రాష్ట్ర ఉద్యోగులకు పెరిగిన డిఎ వారి జిపిఎఫ్ ఖాతాలోకి వెళ్తుంది. మే నెలలో పెరిగిన డిఎ మే నెల జీతంతో పాటు జూన్‌లో నగదు రూపంలో చెల్లిస్తారు. యుపిలో రెండోసారి అధికారం చేపట్టిన సిఎం యోగీ ఆదిత్యనాథ్, ఉద్యోగుల విషయంలో సానుకూలంగానే ఉన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించి ఇప్పటికే పలు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, ఇప్పుడు డిఎ పెంపు నిర్ణయం కూడా అమలు చేయడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్జేడి ఎమ్మెల్యే,ఎంపి ఇళ్లల్లో సిబిఐ సోదాలు



**రాంచి, మే 16:** ల్యాండ్‌ఫర్‌జాబ్ కుంభకోణానికి సంబంధించి కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ పలువురు ఆర్జెడి ఎమ్మెల్యేల ఇళ్లపైనా దాడులుచేసింది. ఆర్‌జెడి ఎమ్మెల్యే కిరణ్‌దేవి, రాజ్యసభ సభ్యుడు ప్రేమ్‌చంద్‌గుప్తాల ఇళ్లల్లో సోదాలునిర్వహించింది. రైల్వే మంత్రిగా లాలూప్రసాద్‌యాదవ్ ఉన్న కాలంలో వెల్లువెత్తిన ఈ ఆరోపణలపై సిబిఐ దర్యాప్తుజరుపుతున్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కిరణ్‌దేవి నివాసం ఆమె భర్త అరుణ్‌సింగ్ నివాసాలు కార్యాలయాల్లో సోదాలునిర్వహించారు. బీహార్‌లోని భోజ్‌పూర్, పాట్నాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలునిర్వహించారు. అలాగే ఎంపి గుప్తాకు సంబంధించి ఢిల్లీ, గురుగ్రామ్, హర్యానాలోని రేవారి ప్రాంతాల్లో సోదాలునిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోకూడా సిబిఐ అధికారులు సోదాలునిర్వహించారు. 2004 నుంచి 2009మధ్యకాలంలో అనేకమంది అర్హతలేని అభ్యర్థులు రైల్వేగ్రూప్ డిపోస్టుల్లో నియమితులయ్యారు. ఇందుకుగాను ప్రజాప్రతినిధులకు భూములను అప్పగించారు. 2022 అక్టోబరులో సిబిఐ లాలూ ప్రసాద్‌యాదవ్ మరో 15 మంది ఇతరులపైనా కేసులునమోదుచేసారు. ఆయన భార్య రబ్రీదావివి, పెద్దకుమారుడు మీసాభారతిలపై కేసులునమోదుచేసిన సిబిఐ అందరినుంచి వాంగ్మూలాలను సేకరించింది. సిబిఐ కేసు ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్‌కేసులు కూడా నమోదుచేసారు. 1.05 లక్షల చదరపు అడుగుల స్థలం పాట్నాలో యాదవ్‌కుటుంబసభ్యులు సేకరించారని, అత్యధికకేసుల్లో చెల్లింపులన్నీ నగదురూపంలోనే జరిగాయని గుర్తించింది. అలాగే భూములను కూడా నేరుగా వారికే బదిలీచేసారని, 3.75 లక్షలనుంచి 13 లక్షలమధ్య వాటిని కొనుగోలుచేసినట్లు చూపించారు. అప్పటి సర్కిల్ ధరలతో పోలిస్తే అత్యంత తక్కువకు వీటిని కొన్నట్లుగాచూపించారు. ఇడి తన దర్యాప్తులో ఈఅవినీతివల్ల వచ్చిన సొమ్ము సుమారు 600 కోట్లుగా ఉంటుందని అంచనావేసింది.


# జులై నాటికి కొత్త టెలికాం బిల్లు రెడీ

## కేంద్ర టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, మే 16:** భారత టెలికమ్యూనికేషన్ బిల్లు వచ్చే జూలైనాటికల్లా పూర్తిస్థాయిలో విడుదలవుతుందని టెలికమ్యూనికేషన్ల మంది అశ్వినివైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే విడుదలయిన ముసాయిదా ప్రతినుంచి వివిధ రంగాల అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ఈ రంగానికి సంబంధం ఉన్న అన్ని వర్గాలతోను సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను కూడా సేకరించినట్లు మంత్రి వివరించారు. అంతర్జాతీయ స్థాయికి భారత టెలికాం రంగానికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ రంగంలో మరింత వృద్ధికి ఆస్కారం ఉందని,ముందు వినియోగదారుని వ్యక్తిత్వ పరిరక్షణ ముఖ్యమని ఆదిశగా కూడా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బుధవారం కేంద్ర మంత్రి సంచార్‌సాథి పోర్టల్‌నుప్రారంభించారు. ఇప్పటికే టాఫ్‌కాప్‌పోర్టల్‌ను ప్రారంభించిన బిఎస్‌ఎన్‌ఎల్ ప్రతి కస్టమరు ఎన్ని సిమ్‌కార్డులు వారిపై రిజిస్టరు అయి ఉన్నాయన్న అంశం తెలుసుకోవచ్చని వివరించారు. అలాగే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌తో కస్టమర్లు తమ ఫోన్ పారేసుకున్నా లేక ఎవరైనా దొంగిలించినా వెంటనే బ్లాక్‌చేసే అవకాశం ఉంటుంది. అలాగే ఎఎస్‌టిఆర్ వ్యవస్థను వినియోగించి ముఖకవళికల గుర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టామన్నారు. తొమ్మిదికంటే ఎక్కువ కనెక్షన్లు ఉన్నపక్షంలో కేవలం ఫేస్‌రికగ్నిషన్‌సాయంతోనే రిజిస్ట్రేషన్‌చేసుకునే అవకాశం ఉంది. దీనివల్ల అక్రమ సిమ్‌రిజిస్ట్రేషన్లను గుర్తించే అవకాశం ఉంది. ఒక వ్యక్తి తన పేరుమీద 5900 కనెక్షన్లు ఉన్న అంశాన్ని కూడా టెలికాం గుర్తించిందన్నారు. ఇప్పటివరకూ 40 లక్షల అక్రమ కనెక్షన్లను ఎఎస్‌టిఆర్‌ద్వారా గుర్తించామని, కెవైసి గుర్తింపు పత్రాలనుంచి వీటిని సేకరించినట్లు తెలిపారు.

## మూడు నెలల్లో ఫిట్‌గా మారండి, లేదంటే స్వచ్ఛంద పదవీ విరమణే!

# పోలీసులకు అసోం ప్రభుత్వం వార్నింగ్



**డిస్పూర్, మే 16:** పోలీసు బలగాలకు ఫిట్‌నెస్ ఎంతో కీలకం. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పోలీసు బలగాలను మరింత ఫిట్‌గా మార్చేందుకు అస్సోం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే మూడు నెలల్లోగా ఐపిఎస్‌లతో సహా పోలీసులందరూ తమ శరీరాన్ని ఫిట్‌గా మార్చుకోవాలని సూచించింది. ఈ మేరకు వారి బిఎంఐ లెక్కగట్టనుంది. బరువు తగ్గనివారికి, మరో మూడు నెలలు అవకాశమిచ్చి, అప్పటికే ఫలితం లేకపోతే స్వచ్ఛంద పదవీ విరమణ దిశగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అస్సోం డిజిపి జిపి సింగ్ ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు.' ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఐపిఎస్, ఎపిఎస్ అధికారులతో సహా అన్నిన విభాగాలకు చెందిన పోలీసుల బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) నమోదు చేయాలని నిర్ణయించాం. ఆగస్టు 15 వరకు అందరికి మూడు నెలల సమయం ఇచ్చి ఆ తర్వాత బిఎంఐ లెక్కింపు చేపడతాం. ఊబకాయం కేటగిరీలో ఉన్న వారందరికీ బరువు తగ్గించుకునేందుకు మరో మూడు నెలల గడువు ఇస్తాం. అప్పటికీ ఫిట్‌గా మారకపోతే, థైరాయిడ్ సమస్య తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మినహా మిగతా వారికి స్వచ్ఛంద పదవీ విరమణ ఆప్షన్ ఇస్తాం. అస్సోం డిజిపినే ఆగస్టు 16న మొదటగా బిఎంఐ లెక్కింపునకు హాజరవుతారు' అని పేర్కొన్నారు.

## యుపిఎస్‌సి ఛైర్మన్‌గా మనోజ్‌సోని

**న్యూఢిల్లీ, మే 16:** విద్యావేత్తమనోజ్‌సోని యూపిపిఎస్‌సి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. యుపిపిఎస్‌లో సభ్యునిగా 2017 జూన్ 28వ తేదీ బాధ్యతలుచేపట్టిన సోని యుపిఎస్‌సి ఛైర్మన్‌గా 2022 ఏప్రిల్ ఐదవ తేదీనుంచి కొనసాగుతున్నారు. కమిషన్‌లో సీనియర్‌సభ్యులు స్మితా నాగరాజ్ ఛైర్మన్‌గా మనోజ్‌సోనిచేత ప్రమాణం చేయించారు.యుపిఎస్‌సి సివిల్‌సర్వీస్ అభ్యర్థులకోసం పరీక్షలునిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఐఎఎస్, ఐఎఫ్‌ఎస్, ఐపిఎస్ వంటి సర్వీసుల్లో అభ్యర్థుల నియామకానికిగాను యుపిఎస్‌సి పరీక్షలు నిర్వహించి మౌఖిక ఇంటర్వ్యూల అనంతరం అభ్యర్థులను ఎంపికచేస్తుంది. ఛైర్మన్‌తోపాటు కమిషన్‌లో పది మందిసభ్యులుంటారు. అంతకుముందు సోని మూడుపర్యాయాలు వైస్‌ఛాన్సలర్‌గాపనిచేసారు.

స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అన్నీ మంచి శకునములే'.. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తోపాటు పాటలు కూడ సినిమాపై అంచనాలను పెంచేశాయి.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఈచిత్రానికి సంగీతం అందించిన మిక్కీ. జే. మేయర్ మీడియాతో మాట్లాడారు.



# మెలోడీ అంటేనే ఇష్టం..

**నందిని రెడ్డి కథ చెప్పినపుడు మీ ఆలోచనలు ఎలా ఉన్నాయి? ఏమి షేర్‌చేసుకున్నారు?**

నందినిరెడ్డి గారు కథచెప్పినపుడు మ్యూజిక్ ఎలా ఇవ్వాలనేది అర్ధమైంది.. విక్టోరియా పురం అనే ఊరి కథ కాబట్టిఊరికి తగిన విధంగా మ్యూజిక్ , బ్యాగ్రౌండ్ ఉండాలి.. ఆదే కొత్త ప్రపంచం.. ఎందుకంటే లిటిల్ బిట్ ఆఫ్ బ్రిటీష్ టైప్‌లో ఉంటుంది.. వాటికి ట్యూన్ మ్యాచ్ అయ్యేలా చూసుకున్నాను. పాటలు డిఫరెంట్‌గా పీస్ ఫుల్‌గా ఉంటాయి..

**మూవీ బాగుంటే సంగీత దర్శకులు పెద్దగా స్ట్రగుల్ పడాల్సిన అవసరం లేదుకదా?**

జనరల్‌గా ఏ సినిమాకైనా వందశాతం ఎఫర్ట్ పెడతాం.. ఒకవేళ సినిమా బాగోలేకపోతేన ప్రతిదీ స్పాయిల్ అవుతుంది.. బాగోకపోతే ప్రతి దానికీ విమర్శలు ఎదురవుతాయి.. స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, బాగుంటే మా జాబ్ సక్సెస్ అవుతుంది.

**మహానటి మూవీ తర్వాత వైజయంతి లోపనిచేయటం, ఈ నిర్మాతలతో మీకున్న అనుబంధం ఎలా ఉంది?**

స్వప్న, ప్రియాంక అశ్వనీదత్‌గారు, నాగ్‌అశ్విన్‌తోపనిచేయటం ఒకరకంగా కష్టమైన జాబ్ (నవ్వుతూ).అయినా కంపోజర్స్ ఆలోచనలను వారు గౌరవిస్తారు. నా అభిప్రాయాలకు ఫ్రీడమ్ ఇస్తారు. మహానటి తర్వాత అన్నీ మంచి శకునములే.. లాంటి మంచి ప్రాజెక్టు వచ్చింది నాకు.. ఇది రెండేళ్లనాడే మొదలైంది.. స్వప్నగారు రెగ్యులర్ ఛాటింగ్‌లో మూవీ గురించి అభిప్రాయాలు చెబుతుంటారు.. నేను వారికి షేర్ చేస్తుంటాను.

**ఇందులో ఆరు పాటలు ఉన్నాయి కదా.. ఏ పాట మిమ్మల్ని ఇబ్బంది పెట్టింది?**

పాండమిక్‌కు ముందే వీటి గురించి పనిచేశాం.. ఒక పాట చేశాక ఆరె నెలలు గ్యాప్ వచ్చింది. ఆ తర్వాత కాలానుగుణంగానే అదిబోర్ అవుతుందేమోనని ఫీలింగ్ కలిగింది.. అందుకే అప్పటి నుంచి ప్రతి ట్యూన కోసం స్ట్రగుల్ పడ్డాం.. కొత్తకొత్త ఆలోచనలతో తగినట్టుగా పనిచేశాం..

**మిక్కీగారంటే సెన్సిటివ్ కథలే చేయాలనుకుంటారా? మరి మాస్ సినిమాలు తగ్గించారా?**

నాకు మెలోడీ అంటేనే ఇష్టం.. వాటినే ఎంజాయ్ చేస్తాను.. మిగతావి కొంచెం కష్టమైనవిగా అన్పిస్తాయి.. మాస్ మూవీస్ గద్దలకొండ గణేష్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటిసినిమాల్లో నాబెస్ట్ ఇచ్చాను. కానీ మెలోడీ నేను ఎంజాయ్ చేస్తాను. నేను మూడు గంటలపాటు ట్రావెల్ చేయాల్సి వస్తే.. కొత్త బంగారులోకం,హ్యాపీడేస్ పాటలు వింటూ ఎంజాయ్ చేస్తాను.. దీనికి ప్రత్యేకమైన కారణం ఏమీ లేదు.. అందుకే మెలోడీ ఎక్కువగా చేస్తుంటా.. ఒకరకంగా చెప్పాలంటే మెలోడీ అనేది లాంగ్ టర్మ్ ఉంటుంది.. మాస్ కొద్దికాలం వరకు ఉంటుంది.

**మీ కొత్త సినిమాల గురించి?**

వరుణ్‌తేజ్‌తో ప్రవీణ్ సత్తారు సినిమా ఒకటి.. బాలీవుడ్ దర్శకుడు శక్తితో చేయబోతున్నా.. అందులోనూ వరుణ్‌తేజ్ హీరోనే.. ఆ తర్వాత శ్రీకాంత్ అడ్డాల గారితో చేయబోతున్నా.. దిల్‌రాజు సెల్ఫిష్ మూవీ రన్నింగ్‌లో ఉంది.. స్వప్న సినిమాపై చాంపియన్ సినిమా చేయబోతున్నా.. ఇంకొకటి ఓ చిన్న సినిమా అమెరికన్ డైరెక్టర్‌తో చేయబోతున్నా.

## 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్‌లుక్ డేట్

మాస్ మహారాజా రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావు.. ఈ ఏడాది విడుదల కానున్న కేజీ ప్రాజెక్టుల్లో ఇదొకటి.. కశ్మీర్ ఫైల్స్, కార్తి కేయ 2 వంటి రెండు బ్యాక్‌టుబ్యాక్ బ్లాక్ బస్టర్‌లను అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇది.. తాజాగా మేకర్స్



సినిమా ఫస్ట్‌లుక్ విడుదల తేదీని ప్రకటించారు. మే 24న ఫస్ట్‌లుక్ విడుదల కానుంది.. టైగర్ నాగేశ్వర రావు 1970 నేపథ్యంలోస్టూవర్ట్‌పురం లోని గజదొంగ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతోంది.. ఈ పవర్‌ఫుల్ పాత్ర పోషించేందుకు రవితేజ తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు.. ఇది వరకు ఎన్నడూ చూడని విధంగా సరికొత్త బాడీ లాంగ్వేజ్, యాసతో ఆకట్టుకుం టారు.. ఈ సినిమాలో రవితేజ సరసన నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తు న్నారు.. అత్యున్నత నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఆయన ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. 5 ఎకరాల స్థలంలో సినిమా కోసం సువర్టుపురం గ్రామాన్ని రీక్రియేట్ చేయటానికి భారీ బడ్జెట్‌ను కేటాయించారు.. ఈచిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నా రు.. అక్టోబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## 'మేమ్ ఫేమస్' థర్డ్ సింగిల్ ..

లహరి ఫిలింస్, ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నుంచి వస్తున్నరెండోచిత్రం 'మేం ఫేమస్'.. ఇప్పటికే ప్రామిసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో టీం బజ్ క్రియేట్‌చేసింది. తాజాగా దర్శకుడు తరుణ్ భాస్కర్ ఈచిత్రం నుంచి థర్డ్‌సింగిల్‌ను దోస్తులం..పాటను లాంచ్ చేశారు. దోస్తులం, స్నేహం ఒకరితో ఒకరు మంచిగా ఉండటంలో ఉన్న గొప్పతనాన్ని వివరించే పాట.. గుడ్ టైంను సెలబ్రేట్ చేసుకుని, చెడు సమయాల్లో సహాయాన్ని అందించేది ఫ్రెండ్‌షిప్.. కల్యాణ్ నాయక్ ఈపాటను స్వరపరిచారు.. ఈ పాటలో డిఫరెంట్ లేయర్స్ ఉనానయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈసినిమాను సుమంత్ ప్రభాస్ స్వయంగా రచించి, దర్శకత్వం వహించారు.. అనురాగ్‌రెడ్డి , శరత్‌చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. కాగా బుధవారం క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరగనున్న ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు నాచురల్‌స్టార్ నాని హాజరుకానున్నారు.. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుంది.. మే 26న ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.





న్యూ ఫొటోషూట్
నోరా ఫతేహి

## 'మేజర్' హీరోకి మాజీ రాష్ట్రపతి అభినందన



మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ టైటిల్ పాత్రలో అడివి శేష్ నటించిన పాన్‌ఇండియా మూవీ మేజర్. బ్లాక్‌బస్టర్ కావటమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడ అందుకుంది.. ఆర్మీ సిబ్బంది, రాజకీయనేతలు, సినీప్రేక్షకులు తదితర అన్నివర్గాల ప్రజలను ఈచిత్రం ఆకట్టుకుంది.. ఇదిలా ఉండగా హీరో అడివి శేష్, భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి ఆహ్వానం అందుకున్నారు.. సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్‌ను రూపొందించినందుకు అడివి శేష్‌ను అభినందచారు.. ఈసినిమా అపూర్వ ఇజయం సాధించినందుకు అభినందించి ఆశీర్వదించారు. కాగా ఈ క్షణాన్ని అతిపెద్ద విజయంగా మేకర్స్ భావించారు. ఈచిత్రానికి శశికిరణ్ తిక్క దర్శకత్వం వహించిన సంగతి విదితమే.. జీఎంఇ ఎంటర్‌టైన్‌మెంట్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఎప్లస్‌ఎస్ మూవీస్‌సంయుక్తంగా నిర్మించాయి..

## 'ప్రత్యక్ష దైవం షిర్డిసాయి' గీతావిష్కరణ

దత్త ఫిలింస్ నిర్మాణంలో మచ్చా రామలింగారెడ్డి షిర్డీసాయిగా ప్రధానపాత్రలో నటించిన చిత్రం ప్రత్యక్ష దైవం షిర్డిసాయి.. భానుచందర్, సీత ముఖ్యపాత్రల్లో నటించారు.. ఈచిత్రం ఆడియో, వీడియో ప్రదర్శన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది.. శ్రీభం సాయి ట్రస్టు ఆధ్వర్యంలో విశ్రాంత ఇన్‌కంటాక్స్ చీఫ్ కమిషనర్ నరసింహప్ప అధ్యక్షతన జరిగిన ఈపాటల ఆవిష్కరణలో దర్శకుడు ఓం సాయి ప్రసాద్, రేలంగి నరసింహారావు, ఇన్‌కంటాక్స్ మిషనర్ జీవన్‌లాల్, పాటల రచయిత బిక్కి కృష్ణ, ఎసిపి రామ్ దాస్ తేజ, లయన్ డాక్టర్ విజయ్‌కుమార్, విడి రాజగోపాల్, శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, దీరజ్ అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ,సాయితత్వాన్ని ప్రచారం చేయటానికి తనను కర్ణాటకు పంపించారని, ముచ్చా రామలింగారెడ్డి సాయిపాత్రను ధరించి సాయిబక్తుల అనుభవాలతో చిత్రం తీయటం అభినందనీయమని అన్నారు. దర్శకుడు కొండవీటి సత్యం, నిర్మాతలు వెంకట్, వి.సుబ్బారావు, సంగీత దర్శకుడు కిషన్ కనాడియా తదితరులు పాల్గొన్నారు.



## 'నేను స్టూడెంట్ సార్' నుంచి పాట



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ నేను స్టూడెంట్ సార్ చిత్రంతో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు. ఈచిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహించగా, ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్ సినిమాపై మంచి అంచనాలు నెలకొల్పింది.. ఫస్ట్‌సింగిల్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. తాజాగా ఒకేటే ధ్యాస ..సాంగ్‌ను రామానాయుడు ప్రివ్యూ థియేటర్‌లో యంగ్ ఎనర్జిటిక్ హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. జూన్ 2న సినిమా విడుదల అవుతుందని అన్నారు. కార్యక్రమంలో రచయిత కృష్ణచైతన్య, గీతరచయిత హర్ష, నటి రితిక, దర్శకుడు రాఖీ, నటి అవంతిక, చిత్ర నిర్మాత నాంది సతీష్ వర్మ తదితరులు మాట్లాడారు.

## 'ఓ మంచి ఘోస్ట్'



ప్రపంచాన్ని శాసిస్తున్నది అక్షరాలా డబ్బు మాత్రమే అనే కాన్సెప్ట్‌తో ' ఓ మంచి ఘోస్ట్' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్‌సింగిల్ నెట్టింట్లో రచ్చ చేస్తోంది.. త్వరలో ఈచిత్రం విడుదల కానుంది.. ప్రస్తుతం డబ్బు ప్రాముఖ్యతపై అద్భుతమైన అంతే చమత్కారమైన పాటన రాసి పాడారు సంగీత దర్శకుడు అనూప్‌రూబెన్స్.. ఆయనతోపాటు శ్రీనివాస్ చింతల ఈపాటకు రచయితలుగా పనిచేశారు.. మంచి బీట్‌తో ఉన్న ఈసాంగ్‌కు డాన్స్‌మాస్టర్ బాబా భాస్కర్ కొరియోగ్రఫీ అందించారు. హారర్ కామెడీగా ఈచిత్రం రాబోతోంది.. తాజాగా ఫస్ట్ సింగిల్‌కు సోషల్‌మీడియాలో అనూహ్యస్పందన లభిస్తోంది..

## జూన్ 11న వి.మధుసూదనరావు శతజయంతి వేడుక

తెలుగు సినిమా పుట్టడానికన్నా తొమ్మిది ఏళ్ల ముందే పుట్టిన వ్యక్తి వీరమాచనేని మధుసూదనరావు.. సినిమా కంటే ముందుగా ఆయన పుట్టారని చెప్పటం కాదు.. సినిమాతో సమానంగా ఆ వేగాన్ని అందుకుని ఎప్పటికపుడు తనను అప్‌డేట్ చేసుకుని తన వ్యక్తిగత ఆశయాలను ఏవైనా, ప్రజలను రంజింప చేయటమే తన జీవిత ధ్యేయంగా అత్యధిక చిత్రాలు డైరెక్టు చేసిన మహా దర్శకుడు వి.మధుసూదనరావు ..జూన్ 14, 1923న జన్మించిన ఆయన శతజయంతి ఉత్సవాన్ని జూన్ 11న హోటల్ దస్పల్లాలో నిర్వహించనున్నారు.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.. ఈసందర్భంగా నిర్మాతల మండలి కౌన్సిల్ హాలులోజరిగిన మీడియా సమావేశంలో ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, నటుడు శివాజీరాజా, వి.మధుసూదనరావు కుమార్తె



వాణిదేవి, మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ ప్రసాదరావు, ప్రిన్సిపాల్ డాక్టర్.జి.కుమారస్వామి, యాక్టింగ్ లెక్చరర్ గద్దం ప్రశాంత్, ఆల్‌మండ్ అధినేత మధుసూదనరావు మేనల్లుడు నాని, దర్శకుడు కామేశ్వరరావు, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ, మధుసూదనరావుగారి వంటి మహానుభావుడి వద్ద తాను శిష్యరికం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నేను చదువు మానేసి సినిమా పిచ్చితో మద్రాసు వెళ్లానని, అపుడు పి.చంద్రశేఖరరెడ్డిగారు మధుసూదనరావుగారి వద్ద అసోసియేట్‌గా పనిచేసేవారన్నారు. ఆయన ద్వారా గురువు గారిని కలిసే భాగ్యం, ఆయన వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసే అదృష్టం దక్కాయన్నారు. నా చేతి రాత నచ్చటంతో ఆయన నా తల రాత మార్చేశారన్నారు.. ఇపుడు ఆయన మహానుభావుడి శతజయంతి అంటే చాలా సంతోషంగా ఉందని మనిషిగా ఆయన మన ముందు లేకపోయినా దర్శకుడిగా ఆయన ప్రతిభ మరికొన్ని వందల ఏళ్లు బతికే ఉంటుందన్నారు. మధుసూదనరావు కుమార్తె వాణిదేవి మాట్లాడుతూ, నాన్నగారి శతజయతి సందర్భంగా ఆయన భావాలు కొంతవరకైనా జనాల్లోకి తీసుకెళితే బాగుంటుందని భావించామని అన్నారు. మీడియా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరవ్వాల్సిందిగా కోరతున్నామని, సినీ పరిశ్రమకు మొత్తానికి ఇదే మా ఆహ్వానం అన్నారు. కార్యక్రమంలో మధుసూదనరావు మేనల్లుడు నాని, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కుమారస్వామి తదితరులుమాట్లాడారు.. ఈసందర్భంగా మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులకు దర్శకుడు కోదండ రామిరెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు.

## ఎన్టీఆర్ నేషనల్ లెజెండరీ అవార్డులు

ఫిలిం అండ్ టెలివిజన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దివంగత ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల ముగింపుని పురస్కరించుకుని తెలుగు సినిమా వేదిక సౌజన్యంతో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్‌కర్టెర్ రైజర్ తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆవిష్కరించారు.. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నటుడు మనసైతం' వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్ అతిథిగా పాల్గొన్నారు. ఎఫ్‌టిసిసి అధ్యక్షుడు చైతన్య జంగా, తెలుగు సినిమా వేదిక




అధ్యక్షుడు వీస్ వర్మ పాలకపాటి, అవార్డుల కమిటీ సభ్యులు విశ్వనాథ్, రాంచంద్, నాగార్జునరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణకు గ్లోబల్ మోడల్ అవార్డు విన్నర్ ఐశ్వర్యరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎన్టీఆర్ శతజయంతి ముగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనుండటం పట్ల మంత్రి తలసాని హర్షం వ్యక్తం చేశారు. ఎనిమిది రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన ఈ సినీ సామాజిక పురస్కార సంబర ఈనెల 28న ప్రసాద్ ల్యాబ్స్ ఆడిటోరియంలో జరగనుంది.. సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొననున్నారని జంగా, వీస్ రమ్మ పాలకపాటి తెలిపారు.

## దేశభక్తితో కూడి యాక్షన్ ఎంటర్‌టైనర్

నిఖిల్ సిద్ధార్థ్ రా ఏజెంట్‌గా నటిస్తున్న చిత్రం 'స్పై'.. గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మిస్తున్నారు. సుభాష్‌చంద్రబోస్ జీవిత రహస్యాలపై ఈచిత్రం ఉంటుందని ముందే చెప్పారు. అందుకే తాజాగా న్యూఢిల్లీలోని చంద్రబోస్ విగ్రహం కర్తవ్య పథ్ వద్ద ఈచిత్రం టీజర్‌ను విడుదల



చేశారు.. కాగా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చేసరికి 3మిలియన్ వ్యూస్‌కు చేరుకోవటంతో చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.. అందుకే మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడింది యూనిట్.. నిఖిల్ మాట్లాడుతూ, ఎన్ని హిట్లు ఇచ్చినా ప్రతి సినిమా కొత్త ప్రయత్నమే అన్నారు. స్పై మూవీకి హీరో కథే అన్నారు. ఈ మధ్య ప్రజలు ఇష్టపేడది మంచి కథనేఅన్నారు.. హీరో, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నా కథ అనే సోల్ లేకపోతే బ్లాక్ బస్టర్ అవ్వదు అన్నారు. ఇలాంటి కథను రాజశేఖర్‌రెడ్డిగారు ఇచ్చారన్నారు.. సుభాష్ చంద్రబోస్‌గారి గురించి చాలా విషయాలు మనకు తెలియవు అని,, ఆయన స్థాపించిన ఆజాద్‌హింద్‌ఫౌజ్ దాని పనులుచాలా మందికి తెలియవు అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు దేశానికి తెలియజేయాల్సిన పాయింట్ ఇందులో ఉందన్నారు.. చిత్ర దర్శకుడు , ఎడిటర్ గ్యారీ బిహెచ్ మాట్లాడుతూ, ఈసినిమాకు మొదటి తనను ఎడిటర్‌గా తీసుకున్నారని, ఆతర్వాత ఏమైందో కానీ నువ్వే డైరెక్టర్ అన్నారన్నారు. నా దర్శకత్వంలో తొలి చిత్రం నిఖిల్‌తో చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఆయనతోపనిచేయటం చాలా గొప్పగా ఉందన్నారు. సాన్య, ఐశ్వర్య,లీడ్ రోల్స్ చేశారని అన్నారు. జూన్ 29న సినిమాతో మీకు ముందుకు రాబోతున్నామని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, మరో సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్, సినిమాటోగ్రాఫర్ వంశీ పచ్చిపులుసు, ఫైట్ మాస్టర్ బాబీ, మాస్టర్ రాబిన్ సుబ్బు, నితిన్ మెహతా, నిర్మాత చరణ్‌తేజ్ ఉప్పలపాటి, నటి సాన్యఠాకూర్, ఐశ్వర్య మీనన్, మాటల రచయిత అనిరుధ్ కృష్ణమూర్తి, అభినవ్ గోమటం మాట్లాడారు.

## దీపావళికి 'జిగర్ తండా డబుల్ ఎక్స్'

రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధానపాత్రల్లో నటిస్తున్న యాక్షన్ డ్రామా 'జిగర్ తండా డబుల్ ఎక్స్' దీపావళికి రిలీజ్ కానుంది. ఈచిత్రాన్ని తమిళ, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఈ కార్తికేయన్ నిర్మిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లోనే ఈసినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి శరవేగంగా చిత్రీకరణ పూర్తిచేసుకుంటోంది.. 2014లో విడుదలైన బ్లాక్‌బస్టర్ జిగర్ తండా చిత్రానికి ఇది సీక్వెల్... మూవీ అనౌన్స్‌మెంట్ వచ్చిన రోజు నుంచి ఈసినిమాపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మాట్లాడుతూ, జిగర్ తండా డబుల్స్ ఎక్స్ చిత్రాన్ని ఈఏడాది దీపావళి సందర్భంగా విడుదలచేయనుండటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం కూడ బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని భావిస్తున్నానని అన్నారు.



# వంతెనల నిర్మాణం చేపట్టండి

ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త



నియోజకవర్గ పరిధిలో పిఎంజిఎస్‌వై పథకం కింద సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో 5 వంతెనల నిర్మాణం చేపట్టాలని సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ బాలునాయక్, చీఫ్ ఇంజనీర్ అమర్‌నాధ్‌రెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. బూర్జపాడు,డొంకూరు మధ్య 2 వంతెనలు, బారువ రట్టి మధ్య కంద్రేవు వంతెన, మహేంద్రతనయపై వంతెన నిర్మాణం, అనుమతులు పొందిన వంతెనల నిర్మాణం చేపట్టాలని కోరారు. అరకభద్ర వంతెన నిర్మాణానికి అనుగుణంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.

# యువత మేల్కోనాలి

ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త



యువత మేల్కోనాలని సిఐ ఆర్.ఈశ్వరప్రసాద్ కోరారు. స్థానిక ఆర్.జె ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఎస్పీ ఆర్.రాధిక ఆదేశాల మేరకు జాగృతి యువత కోసం అనే కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాలపట్ల దూరంగా ఉండాలని, మత్తుకు బానిస అవ్వకూడదని అన్నారు. గుట్కా, ఖైని, గంజాయి, సిగరెట్, మద్యపానం పట్ల దూరంగా ఉండాలని కోరారు. పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 400 మందియువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై కె.గోవిందరావు, రూరల్ ఎస్సై రమేష్, జ్ఞానభారతి సెక్రటరీ జోహార్‌ఖాన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు జయపతి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామదేవత స్వేచ్ఛావతి సంబరాలు

ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు ముగిసాయి. గత నెల 17 నుంచి ఈ నెల 15 వరకు నెల రోజుల పాటు నిర్వహించిన సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎట్టకేలకు అమ్మవారు గుడికి చేరుకున్నారు. కాళిక విన్యాసాలు, సాంస్కృతిక నృత్యాలతో మహిళల ఘటాల ఊరేగింపుతో ఉత్సవం సాగింది. వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఫైర్, వైద్యఆరోగ్యశాఖ, తదితర అన్ని విభాగాల సహకారంతో సంబరాలు జరిగాయి. సాంస్కృతికకార్యక్రమాలు 15 రోజుల పాటు అలరించాయి. బాణాసంచా కాల్పులు సుమారు 3గంటల పాటు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

# ఈదురుగాలుల భీభత్సం

ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త



మండలంలో ఈదురుగాలులు భీభత్సం సృష్టించాయి. ఈదుపురం వద్ద చెట్టు నేల కూలింది. సంబరాల కోసం ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం గేటు చిందర వందరగా మారింది. గ్యాస్ ఏజెన్సీ వద్ద ఉన్న లైటింగ్ గేటు నేలకొరిగింది. చెట్లు కొమ్మలు విరిగిపడ్డాయి. సుమారు గంట పాటు భీభత్సం సృష్టించింది. సంబరాల కోసం ఏర్పాటు చేసిన లైటింగ్ వైర్లుచిందర వందరగా తయారయ్యాయి. ఎల్‌మ్యాక్స్ హాలు వద్ద రేకులు నేల కొరిగాయి. తారకేశ్వరవీధిలో రేకు తలకు గుచ్చుకుని పాండవ మోహినిఅనే మహిళకు గాయాలయ్యాయి. తహశీల్దార్ గురుప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఉదయం స్కైడ్రాప్ వద్ద గూడ్సు లారీ బోల్తా పడింది. సంబరాలు ముగిసిన తర్వాత సంఘటన జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే పెద్ద ప్రమాదం సంభవించేంది.

# ఒరియా మీడియం విద్యార్థులకు సౌకర్యాలు కల్పించండి

ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త



కవిటి మండలంలో ఒరియా మీడియం విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు స్కూల్‌ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. 6 నుంచి 10 తరగతులు విద్యార్థులు 76 మంది ఒకే గదిలో ఉండడం వలన అదనపు గదులు,ఆఫీస్‌రూం, వంటగది, టాయ్‌లెట్లు నిర్మాణం చేపట్టాలని కోరారు.

# స్మశానవాటికకు రహదారి సౌకర్యం కల్పించండి

ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో గల క్రిస్టియన్ స్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ జనరల్ ఫండ్‌నిధుల నుంచి రహదారి మరియు శాశ్వత ప్రహరీ నిర్మించాలని, కమ్యూనిటీహాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా పబ్లిక్‌సెల్ అధ్యక్షులు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం6 మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మికి వినతిపత్రంఅందిస్తున్న క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అధిక ఫీజుల వసూలు అరికట్టాలి

నరసన్నపేట, మే 16 ప్రభాతవార్త



ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు, వివిధ ఫండ్స్ రూపంలో అడ్డగోలుగా వసూలు చేయడంపై టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష ఆవేదన వ్యక్తం చేశారు. డీఈఓ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రటరీ గుర్రాల సుమంత్, శ్రీకాకుళం నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రెడ్డి గిరిజ శంకర్, టిఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు అనిల్, రాంబాబు ఉన్నారు.

# ఘనంగా గోదార పోలమ్మతల్లి వారాల పండగ



సంతబొమ్మాళి, మే 16 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీగోదావరి పోలమ్మతల్లి వారాల పండుగ మంగళవారం ఘనంగా జరిగింది.అమ్మవారును పురవీధుల్లో డప్పులు, తప్పేటగుళ్లు, మంగళవాయిద్యాలతో ఊరేగించారు. ఈ అమ్మవారు వెంట చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గ్రామస్తులు అంతా సంఘటితంగా తరలి వెళ్లడం విశేషం. ఇలా ఊరేగింపు అనంతరం గోదావరి పోలమ్మ ఆలయం వద్ద ముగ్రాటలతో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పెద్దలు, యువకులు, మహిళలు ఎక్కువ మంది పాల్గొన్నారు.

# శత జయంత్యుత్సవానికి తరలి రావాలి

## -మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపు

నరసన్నపేట, మే 16 ప్రభాతవార్త



ఈ నెల 17న పార్లమెంట్ పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్న ఎన్‌టిఆర్ శత జయంత్యుత్సవాలు, మినీ మహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పోలాకి మండలంలో నిర్వహించిన సంఘీభావ యాత్ర విజయవంతమైందన్నారు. దీనిని జయప్రదంచేసిన టీడీపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్ పాలన పట్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. విలేకర్ల సమావేశంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్మాన తేజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కత్తెర వెంకటరమణ, సురవరపు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని మహిళకు ఆర్థిక సహాయం

మందస, మే 16 ప్రభాతవార్త



మందస మండలంలో దండాసి వీధిలో ఉంటున్న కొమ్మాన సంతోషి అనే మహిళ ఇల్లు తిత్లీ తుపాను సమయంలో కూలిపోవడం జరిగింది. నాగరాజు అనే సామాజిక కార్యకర్త ఈ విషయాన్ని పలువురు వ్యక్తులకి వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపించారు.వెంటనే స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి, చిన్ని అనే వ్యక్తులు సంతోషికి 10వేల రూపాయల ఆర్థికసాయం చేశారు. దండాసివీధి ప్రజలు చిన్ని మరియు శ్రీనివాస్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# భక్తుల కోసం బోరుబావి ఏర్పాటు



సంతబొమ్మాళి, మే 16 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి శ్రీగోదావరి పోలమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో భక్తుల కోసం గ్రామానికి చెందిన దోని శ్రీరాములు వితరణగా బోరుబావి ఏర్పాటు చేశారు. శ్రీగోదావరి పోలమ్మ తల్లి, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి, శ్రీగారమ్మతల్లి ఆలయాల ప్రాంగణంలో గత కొంత కాలం భక్తులు త్రాగునీటికి ఇబ్బందులు పడేవారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీరాములు తక్షణమే స్పందించి సుమారు లక్షా 50వేల రూపాయలు సమకూర్చి బోరు, మోటారు ఏర్పాటు చేసి భక్తులు కష్టాలు తీర్చారు. ఈ మేరకు మంగళవారం బోరుబావిని ఆలయ కమిటీ, గ్రామపెద్దలు సమక్షంలో శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోరుబావి సొంత నిధులతో ఏర్పాటు చేసిన భక్తుడుకు కమిటీ సభ్యులు గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు దంపతులు, సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, ఎంపీటీసీ ప్రతినిధి దూబ వేణు, కళింగపట్నం నాగరాజు, కమిటీ సభ్యులు కానూరు ఆనందరావు, దాచెట్టి కృష్ణమూర్తి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఇఆర్‌ను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు



రణస్థలం, మే 16 ప్రభాతవార్త

బీజేపీ ఎచ్చెర్ల నియోజకవర్గ కన్వీనర్ నడుకుదిటి ఈశ్వరరావు తండ్రి నడుకుదిటి అప్పలకొండ తన స్వగృహమైన బంటుపల్లి పంచాయతీ నడుకుదిటిపాలేంలో సోమవారం స్వర్గస్తులయ్యారు. ఎన్ఇఆర్‌ను మంగళవారం ఆపార్టీ రాష్ట్ర కన్వీనర్ సోము వీర్రాజు పరామర్శించారు. అప్పలకొండ చిత్రపటానికి నివాళర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా సోము వీర్రాజు ఎన్ఇఆర్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ మాజీ విప్ గద్దే బాబూరావు, విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షరాలు రెడ్డి పావని, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాల్, నెల్లిమర్ల కన్వీనర్ బూర్లే శ్రీధర్, పార్టీ ప్రధాన కార్యదర్శి హరనాధ్, పలువురు నాయకులు ఎన్ఇఆర్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

సారవకోట, మే 16 ప్రభాతవార్త



మండలం ధర్మలక్ష్మిపురం గ్రామదేవత అమ్మవారి పండగ మహోత్సవాలకు హాజరై అమ్మవారిని మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి, రాష్ట్ర బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.వెంకటరమణ, ఎస్.తిరుపతిరావు, డి.జయరాం, పి.ఉమామహేశ్వరరావు,కోన వెంకటేష్, మండలంలో గల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# యువతతోనే బంగారు భవిత



పాతపట్నం, మే 16 ప్రభాతవార్త

యువతతోనే దేశానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, యువత చెడు మార్గం పడితే దేశ భవిష్యత్తు వినాశనం వైపు వెళ్తున్నట్టేనని ఎస్సై ఎస్.కామేశ్వరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం పాతపట్నంలోని కళ్యాణ మండపంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాగృతి యువత కోసం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. కార్యక్రమానికి సుమారు 200 మందియువతీ యువకులు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి ఎస్సై మాట్లాడారు. బాహ్య శత్రువులతో పాటు అంతర్గతంగా ఉన్న యువతను సంస్కరించడం ద్వారా దేశ భద్రత పరిపూర్ణమవుతుందన్నారు. ఇటీవల ఎక్కువగా యువత మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత కూడా తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించాలని, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించి ఎవరూ మోసపోకుండా చూడాలని సూచించారు. చెడు అలవాట్లుకు,చెడు ఆలోచనలకు,చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాంపస్ కాప్స్ ద్వారా ప్రజలకు చేరువ

కోటబొమ్మాళి, మే 16 ప్రభాతవార్త




జిల్లాలో పోలీస్ క్యాంపస్ కాప్స్ అనే కార్యక్రమంతో కళాశాల విద్యార్థులకు శాంతిభద్రతలు, ట్రాఫిక్, నేర నియంత్రణలను బాగాస్వామ్యం చేసి సాధారణ ప్రజలకు చేరువైందని స్థానిక ఎస్సై ఎస్.కె.మహమ్మద్ అలి అన్నారు. మంగళవారం కొత్తపేట లోని ఓ కళ్యాణమండపంలో విద్యార్థులు యువతతో జాగృతి యువతి కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు కొంత మంది యువత సరైన దిశా, నిర్దేశం లోపించి పెడదారులకు పట్టి మత్తు పదార్థాల వైపు నేర సమాజం వైపు ఆకర్షులై భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి యువత శ్రేయస్సు తనవంతు బాధ్యతగా వారికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా దిశ నిర్దేశం చేయడానికి శ్రీకాకుళం జిల్లా పోలీస్ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం జాగృతి యువత కోసం 15 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వయస్సు లోపు యువకులు భాగస్వాములు కండని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి రాము తదితరులు ఉన్నారు.

# చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, మే 16 ప్రభాతవార్త



మండలంలోని చవితిపేట గ్రామ చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికపోలీసులు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందజేయగలరని వారు కోరారు.

# మంత్రి అప్పలరాజుకు సవాల్ విసిరిన మాజీ మంత్రి గౌతు శివాజీ



పలాస, మే 16 ప్రభాతవార్త

పలాస నియోజక వర్గంలో జరిగిన అక్రమాలపై ఆధారాలతో అధికారులు వద్దకు రావడానికి సిద్ధమా? అంటూ మాజీమంత్రి గౌతు శివాజీ మంత్రి అప్పలరాజుకు సవాల్ విసిరారు. యువ నాయకుడు నారా లోకేష్ యువగళంతో వస్తున్నాడు బల్ల గుద్ది నువ్వు ఆపగలవా ప్రశ్నించారు. నా రాజకీయ చరిత్రలో ఎవరి పొట్ట కొట్టలేదు, నువ్వు ఎంత మంది పొట్టకొట్టావో తెలుసా అని అడిగారు. నీ అక్రమ ఆస్తి చిట్టా సిద్ధంగా ఉంది, మీకు ధైర్యం ఉంటే వస్తున్న యువగళం యాత్ర ఆపగలవా అన్నారు. నువ్వు రాష్ట్రానికి మంత్రివి, కాని ఇప్పటి వరకు అన్ని జిల్లాలు పర్యటించావా అని అన్నారు. ధర్మానికి అధర్మానికి యుద్ధం జరుగుతుంది ప్రజలు గమనించాలని అన్నారు. త్వరలో రాష్ట్ర ప్రజలు సిఎం జగన్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# జిల్లా ఎస్‌పి ఆధ్వర్యంలో జాగృతి కార్యక్రమం

సారవకోట, మే 16 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి ఆధ్వర్యంలో జాగృతి కార్యక్రమం మంగళవారం పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతకి సైబర్ నేరాలు పట్ల దిశా అప్లికేషన్ ఉపయోగం, ఎటువంటి గొడవలలో పాల్గొనకుండా ఉండడం, పోలీస్ విధులు కోసం మరియు ఉద్యోగాల సంపాదన మొదలగు వాటి కోసం అవగాహన కల్పించారు. మండలంలో చాలా మంది యువత ఈ కార్యక్రమంకు హాజరయ్యారు. స్థానిక ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.





# అభిషేక్‌కు చెప్పి మరీ సిక్స్‌కొట్టా!

## ఐపిఎల్‌లో సెంచరీ హీరో శుభ్‌మన్‌గిల్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్‌తోజరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ 58 బంతుల్లో 13 ఫోర్లుసిక్స్‌లో 101 పరుగులుచేసాడు. సెంచరీ నమోదుచేసిన గిల్‌కుఐపిఎల్‌లో ఇదే తొలిశతకం. తన సెంచరీతో గుజరాత్ విజయంలో కీలకపాత్రపోషించిన గిల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు.అవార్డు అందుకున్న సమయంలో తన ఇన్నింగ్స్‌పై గిల్ కొన్ని కామెంట్స్‌చేసాడు. ఎస్సార్‌హెచ్ టీమ్‌తో మ్యాచ్ ఆడితే తనకు పూనకాలు వస్తాయన్నాడు. సన్‌రైజర్స్‌తోనే ఐపిఎల్ అరంగేట్రం చేసిన తాను ఇపుడు సెంచరీకూడా అందుకున్నట్లు తెలిపాడు. భవిష్యత్తులో మరిన్ని సెంచరీలుచేస్తానన్నాడు. అభిషేక్‌శర్మ బౌలింగ్‌లోకొట్టిన సిక్స్ హ్యాపీ అనిపించింది. ఎందుకంటే ఆతనికి ముందే చెప్పాను. నువ్వు బౌలింగ్‌చేస్తే సిక్స్‌కొడతానని చెప్పినట్లే సిక్స్ కొట్టాను. దేశవాళీ క్రికెట్‌లో అభిషేక్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ పంజాబ్‌కుఓపెనర్లుగా ఉంటారు. ఈ చనువుతోనే గిల్ ఈ వ్యాఖ్యలుచేసాడు. తనకు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ ఆరాధ్య క్రికెటర్లని చెప్పినగిల్ వారివల్లనే తానుక్రికెటర్ అయ్యానన్నాడు. తనకు క్రికెట్ అర్థమైనప్పటినుంచి కోహ్లీ నాకు హీరో అన్నాడు. ఆటపై ఆతడికి ఉన్న పిచ్చి, అంకితభావం, ఎనర్జీ నన్ను చాలా ప్రోత్సహించాయన్నాడు. ఆటపై ఎంతో మక్కువచూపేలా చేసాయని శుభ్‌మన్‌గిల్‌చెప్పాడు.

ఆట



## అర్జున్ టెండూల్కర్‌కు కుక్కకాటు

**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ ప్లేయర్ సచిన్‌తనయుడు అర్జున్ టెండూల్కర్‌ను కుక్కకరిచిందని తెలిపాడు. లక్నోసూపర్‌ఝెయింట్స్ ఒచుకున్న ఒక విడియోలోనే ఈ ఆసక్తికర సమాచారం వెల్లడి అయింది. యుధ్వీర్‌సింగ్; మోసిన్‌ఖాన్‌తో మాట్లాడుతూ అర్జున్ టెండూల్కర్ తనను కుక్కకరిచిన విషయం బయటపెట్టాడు. ఎలా ఉన్నావ్ అని యుద్వీర్‌సింగ్ అడగ్గా కుక్కకరిచిందని అర్జున్ వెల్లడించాడు.
దీనితో ఒక్కసారిగా షాక్ అయిన యుధ్వీర్ ఎప్పుడు అని అడిగాడు.
ఒకరోజు ముందు అని అర్జున్ టెండూల్కర్ బదులిచ్చాడు. ఈ విడియో ఇపుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనితో ఆతని ఫ్యాన్స్ గెట్‌వెల్‌సూన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.
కాగ ఆముంబయి ఇండియన్స్ మ్యాచ్‌తో ఈఐపిఎల్‌లో మంచి ఫామ్‌లోకి రావాలని అర్జున్ తహతహలాడుతున్నాడు. కొన్ని మ్యాచ్‌ల్లో అరంగేట్రంచేసినా ఫామ్‌లో మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతో ఉంది.


## ఆరెంజ్ ఆర్మీ పతనానికి ఆ మూడే కారణం!



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్ ఆరెంజ్ ఆర్మీకి కలిసిరాలేదు. జట్టుసభ్యులు మారినా, కెప్టెన్‌ను మార్చినా, కోట్లఖర్చుతో స్టార్ బ్యాటర్లను కొనుగోలుచేసినా జట్టుతీరు మారలేదు. రెండుసీజన్ల మాదిరిగానే పేలవమైన ప్రదర్శనతో కనీసం ప్లే ఆఫ్స్‌చేరకుండానే నిష్క్రమించింది. 12 మ్యాచుల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో తొమ్మిదోస్థానంలో నిలిచింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా సన్‌రైజర్స్‌కు మేలు లేదు. వేలంలో స్టార్ ఆటగాళ్లను కొనుగోలుచేసి కోచ్, కెప్టెన్లను మార్చినా ఆరెంజ్ ఆర్మీ దశమారలేదు. వికెట్‌కీపర్ హెన్రిచ్‌క్లాసెన్ మినహా జట్టులోని ఓవర్‌సీస్ ఆటగాళ్లు విఫలం అయ్యారు. హ్యారీబ్రూక్ పేలవంగా ఆడాడు.
కెకెఆర్‌పై సెంచరీ మినహా ప్రతిమ్యాచ్‌లోను విఫలం అయ్యాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ కూడా మారలేదు. గ్లెన్‌ఫిలిప్స్ సైతం ఆకట్టుకోలేదు.ఈ వైఫల్యాలు హెన్రిచ్‌పై ఎఫెక్ట్‌చూపాయి. స్టార్ బ్యాటర్లు రాహుల్‌త్రిపాఠి,మయాంక్ అగర్వాల్‌లవైఫల్యం ఆరెంజ్ ఆర్మీ కొంపముంచింది. బౌలింగ్‌లోకూడా ఏమాత్రం మెరుగుపడలేదు. సాధారణంగానే కనిపించింది. భువనేశ్వర్ మినహా మార్కోజాన్సన్, నటరాజన్; ఉమ్రాన్ మాలిక్, ఫజల్‌హక్, ఫరూఖీలు దారుణంగా విఫలం అయ్యారు. మయాంక్ మార్కొండే ఒక్కడే పదిమ్యాచ్‌ల్లో 12 వికెట్లుతీసాడు.
సులువుగా గెలిచే మ్యాచ్‌ల్లోకూడా ఓడిపోయారు. ఢిల్లీకేపిటల్స్, లక్నోసూపర్‌జెయింట్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో విజయం చివరినిమిషంలో వెనక్కుపోయింది. ఢిల్లీకేపిటల్స్‌తో 145పరుగుల స్వల్పలక్ష్యాన్ని కూడా ఛేదించలేకపోయింది. చేతిలో ఐదు వికెట్లు ఉన్నా చివరి 30 బంతుల్లో 30 పరుగులుచేయలేక ఓటమికి తలవంచింది. ఈమూడు మ్యాచ్‌లు గెలిచి ఉంటే సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్‌రేసులో నిలిచి ఉండేది.

## గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్‌పై కోచ్ సీరియస్

**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్‌నెహ్రా ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌లో జట్టు బ్యాటింగ్‌తీరుపైఆగ్రహం వ్యక్తంచేసాడు. మ్యాచ్లఓ గిల్‌సెంచరీచేసినా గుజరాత్ గెలిచినా నెహ్రా మొహంలో మాత్రం సంతోషం కనిపించలేదు. అందుకు కారణం గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ చివరిలో కుప్పకూలడమేనట. తొలి విన్నింగ్స్ అనంతరం కెప్టెన్ పాండ్యాతో ఆశిష్‌నెహ్రాడగౌట్‌లో నిలిచి సీరియస్‌గా చర్చించడం కనిపించింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వాస్తవానికి ఎస్సార్‌హెచ్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. సాహా డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో గిల్ సాయికిషోర్‌లు వేగంగా ఆడుతో రెండో వికెట్‌కు 14 ఓవర్లలోనే 147 పరుగులు తెచ్చారు. వీరి దూకుడుచూసి గుజరాత్ స్కోరు సులువుగా 220 లేదా 240 మధ్య ముగుస్తుందని అంతా భావించారు. కానీ సీన్ రివర్స్ అయింది.సెంచరీకోసం గిల్ మెల్లగా ఆడటం, అదేసమయంలో చివరి ఆరువోర్లలో కేవలం 41పరుగులుమాత్రమేచేసి ఎనిమిది వికెట్లు నష్టపోయింది. అందులో నాలుగు వికెట్లు చివరి ఓవర్‌లో నష్టపోవడం గుజరాత్ వీక్‌నెస్ బయటపెట్టింది. ఇదే ఆశిష్‌నెహ్రా కోపానికి కారణం అయింది. గిల్‌సెంచరీచేసినఅ భినందించకపోవడం కెమేరాలకు చిక్కింది. సాయికిశోర్, పాండ్యాలు ఔట్ అయ్యాక గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్ దెబ్బతినడంపై నెహ్రా సీరియస్ అయ్యాడు. బ్యాటింగ్ విఫలంపై పాండ్యాతో చాలాసేపు చర్చించాడు. ప్లే ఆఫ్స్ చేరే క్రమంలో ప్రతి మ్యాచ్ మరీముఖ్యం. అందునా ఎస్ఆర్ హెచ్ ఎప్పుడు ఎలా ఆడుతుందో తెలియదు కాబట్టే నెహ్రా అంత ఆగ్రహానికి లోనయ్యాడు.



## నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ లేదు!

### రవిశాస్త్రితో గుజరాత్ బౌలర్ మహ్మద్‌షమీ

**న్యూఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ మరో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెలరేగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 34పరుగుల తేడాతో గెలిచి ప్లే ఆఫ్స్‌లోకి వెళ్లిన తొలిజట్టుగా నిలతిచింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ సెచరీతో వీరవిహారంచేస్తే బంతితో షమీ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. మ్యాచ్ అనంతరం ఎలాంటి డైట్ పాటిస్తావు అని కామెంటేటర్ రవిశాస్త్రి మాట్లాడితే దానికి షమీ సరదా సమాధానం ఇచ్చాడు.
నేను గుజరాత్‌లో ఉన్నానని,నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ దొరడంలేదు. అయితేనేను గుజరాత్ వంటకాలను ఆస్వాదిస్తున్నట్లు చెప్పాడు. ఈమ్యాచ్‌లో షమీ నాలుగు వికెట్లు తీసిన మరో సీనియర్ బౌలర్ మోహిత్‌శర్మపై ప్రశంసలు కురిపించాడు. నేను నా బలాలపై దృష్టిపెడతాను. ఎప్పుడూ గుడ్ ఏరియాస్‌లో బంతులు సంధించేందుకే కృషిచేస్తానని రవిశాస్త్రికి చెప్పాడు. మిడిల్‌ఓవర్లలో మోహిత్‌శర్మలాంటిపేసర్ ఉండటంజట్టుకు ఎంతో కలిసివస్తోంది. ఆతడు తెలివిగా వైవిధ్యాన్ని జోడించి బంతులు వేస్తుంటాడని షమీ అన్నాడు. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌లోకి చేరడంతో గుజరాత్ తన తర్వాత మ్యాచ్‌లో పలువురు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి నివ్వనున్నట్లు సమాచారం. బెంగళూరు ఆర్సీబితో ఈనెల 21న గుజరాత్ తన చివరిలీగ్‌మ్యాచ్ జరగనుంది.

## ఐర్లాండ్‌తో సింగిల్‌మ్యాచ్‌కు లండన్ టీమ్!

**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరగనున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. జూన్ ఒనటిన లండన్ వేదికగా ఈ టెస్టుమ్యాచ్‌ప్రారంభం కానుంది. ఈ టెస్టుమ్యాచ్‌కు ఇంగ్లండ్ స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా దూరం అయ్యాడు. అదేవిధంగా కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడుతూ గాయపడ్డ ఆ జట్టు వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పూర్తి ఫిట్‌నెస్‌సాధించాడు. దీనితో ఆతడికి ఐర్లాండ్‌తో టెస్టు జట్టులో చోటుదక్కింది.



మరోవైపు కాలిగాయం కారణంగా సుమారు ఏడాదినుంచి జట్టుకు దూరంగా ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టోకూడా ఈ టెస్టుతో మైదానంలోకి వస్తున్నాడు. ఇక టెస్టుల్లో ఇంగ్లండ్ వైస్ కెప్టెన్‌గా ఆలీపోప్‌ను సెలక్షన్‌కమిటీ నియమించింది. ఇక జట్టుపరంగా కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్, జేమ్‌స ఆండర్సన్, జోనాథన్ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలే, బెన్‌డకెట్, డాన్ లారెన్స్, జాక్‌లీచ్, ఆలీపోప్, మాత్యూపాట్స్ ఆలిరాబిన్సన్, జోరూట్ క్రిస్‌వోక్స్, మార్క్‌వుడ్‌లు జట్టుసభ్యులుగా ఉన్నారు.

## విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 16:** చమురు మార్కెటింగ్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. పెట్రోలియం క్రూడాయిల్‌పై విధించే విండ్‌ఫాల్ పన్నును కేంద్రం రద్దు చేసింది. విడ్‌ఫాల్ టాక్స్ రద్దు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకారం ఈ సమాచారం అందింది. గత యేడాది జులైలో తొలిసారిగా ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ టాక్స్‌ను విధించింది. అప్పటి నుంచి ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై విండ్ ఫాల్ టాక్స్ లేదు. ప్రతి 15 రోజులకు చమురు ధరల హెచ్చుతగ్గుల ఆధారంగా, ప్రభుత్వం చమురుపై విండ్‌ఫాల్ పన్నును సమీక్షించి మారుస్తుంటుంది. మే 1న ప్రభుత్వం పెట్రోలియం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్‌ను టన్నుకు రూ.4100కి తగ్గించింది. దీనిని డాలర్ రూపంలో టన్నుకు 50.14డాలర్లుగా ఉంచారు. ఏప్రిల్ 19న క్రూడాయిల్‌పై రూ.6400 లేవీ పెంచారు. ఏప్రిల్ 4న ప్రభుత్వం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ పన్నును టన్నుకు రూ.3500 నుంచి పూర్తిగా తగ్గించింది. వాస్తవానికి ప్రైవేట్ రిఫైనరీలు ఈ పెట్రోలియం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ లాభం పొందుతున్నాయి. దేశీయ మార్కెట్‌కు బదులుగా చమురు ఉత్పత్తులను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని తగ్గించడానికి ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ పన్ను విధించింది. అంతేకాకుండా రష్యా నుంచి తక్కువ ధరకు చమురును దిగుమతి చేసుకుని ఎక్కువ ధరకు విదేశాలకు విక్రయించి లాభాలు పొందుతున్నారు. అయితే విండ్ ఫాల్ టాక్స్ తగ్గించడం వల్ల చమురు మార్కెటింగ్ సంస్థలకు లాభమని, ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం ఉండదని కొందరు చెబుతున్నారు.




## శాంటియాగో మార్టిన్‌పై ఇడి నజర్

**ముంబై, మే 16:** ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2002 మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ రూ.457 కోట్ల విలువైన చర, స్థిరాస్తులను స్తంభింప చేసింది. లాటరీ రారాజు నివాసాలు, కార్యాలయాల్లో మే 11, 12 తేదీల్లో సోదాలు జరిగాయి. మార్టిన్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ఈడీ ఆరోపించింది. మార్టిన్, ఇతరులపై పిఎంఎల్ఎ కింద కేసు నమోదు చేశారు. కోయంబత్తూరులోని ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ రిజిస్టర్డ్ ఆఫీస్ ప్రాంగణాన్ని, సిక్కిం లాటరీల మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ శాంటియాగో మార్టిన్ నివాస ప్రాంగణాన్నే కాకుండా చెన్నైలోని అతని కుటుంబసభ్యుల వ్యాపారం, నివాసాల్లో ఈడీ సోదా చేసింది. కేరళ రాష్ట్రంలో సిక్కిం ప్రభుత్వ లాటరీల విక్రయాలకు సంబంధించి వివిధ శిక్షార్హమైన నేరాలకు సంబంధించి సిబిఐ తుది నివేదిక ఆధారంగా మనీలాండరింగ్ దర్యాప్తు ప్రారంభించింది. పిఎంఎల్ఎ పరిశోధనల నుంచి ఎస్.మార్టిన్, అతని అసోసియేట్ కంపెనీలు అండ్ సంస్థలు సిక్కిం ప్రభుత్వానికి ప్రైజ్-విజేత టిక్కెట్ల క్లెయిమ్‌ను పెంచి రూ.910 కోట్ల మేరకు చట్టవిరుద్ధంగా లాభపడ్డాయని కనుగొన్నారు. విలువైన చరాస్తులను స్తంభింపచేయడానికి పిఎంఎల్ఎ కింద ఆదేశాలు జారీచేశారు. ఫిక్స్‌డ్‌డిపాజిట్లు, మ్యూచువల్‌ఫండ్స్‌తో సహా రూ.157.7 కోట్లు, రూ.299.16 కోట్లు విలువైన స్థిరాస్తి పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



## సెల్లర్ ఫీజులతో అమెజాన్ బాదుడు

**ముంబై, మే 16:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కొన్ని కేటగిరీ వస్తువులకు సెల్లర్ ఫీజును పెంచింది. దుస్తులు, బ్యూటీ, కిరాణా, ఔషధాలు వంటి వివిధ రకాల వస్తువులపై విధించే సెల్లర్ ఫీజును సవరించింది. మే 31 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ ఫీజు పెంచడం వల్ల ఆ భారాన్ని విక్రేతలు వినియోగదారుల నుంచి వసూలు చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెజాన్‌తో తమ వస్తువులను విక్రయించినందుకుగానూ విక్రేతల నుంచి కొంత మొత్తాన్ని అమెజాన్ వసూలు చేస్తుంది. ఇది ప్రతి కేటగిరీలో ఒక్కోలా ఉంటుంది. అమెజాన్ ప్రస్తుతం రూ.300 లోపు ఉన్న హెయిర్‌కేర్, బాత్, బ్యూటీ, షవర్ ఐటమ్స్‌కు 7శాతంగా ఉన్న ఫీజును 22.5 శాతానికి పెంచుతున్నట్లు అమెజాన్ ప్రకటించింది. మూలికలు, మసాలా దినుసులపై తక్కువ మొత్తంలో కొనుగోళ్లకు ఫీజును తగ్గించింది. అదే ఎక్కువ మొత్తంలో కొనుగోళ్లపై మాత్రం ఫీజును పెంచింది. కస్టమర్లకు చేసే తిరిగి చెల్లింపుల ఫీజును కూడా కొన్ని సందర్భాల్లో 40శాతం వరకు సెల్లర్లు చెల్లించాల్సి ఉంటుంది.



## కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించిన గూగుల్

**న్యూఢిల్లీ, మే 16:** ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం కారణంగా దిగ్గజ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా గూగుల్ కూడా ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ చేపట్టింది. యూట్యూబ్ వివిధ సేవలకు మద్దతిచ్చే దాని కాంట్రాక్ట్ వర్క్ ఫోర్స్‌ను గూగుల్ తగ్గిస్తోంది. బిజినెస్ ఇన్‌సైడర్ ప్రకారం ప్రభావితమయ్యే కార్మికులు ప్రధానంగా యూట్యూబ్‌కి పనిచేసేవారే అని తెలుస్తోంది. వీరంతా యూట్యూబ్ సోషల్ మీడియా ఖాతాలకు సంబంధించిన పనులను నిర్వహిస్తారు. గూగుల్ జనవరి నెలలో కంపెనీ పేరోల్‌లో ఉన్న తన ఉద్యోగులను తొలగించడం ప్రారంభించింది. సెర్చ్ దిగ్గజం దాదాపు 12వేల మంది ఉద్యోగుల ఉద్యోగాలను తొలగించింది. కాగ్నిజెంట్ తన మొత్తం శ్రామిక శక్తిలో దాదాపు ఒక శాతం ఉన్న 3,500 మంది ఉద్యోగులను రెండేళ్ల వ్యవధిలో తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఐటి కంపెనీ పొదుపును పెంచుకోవడానికి కార్యాలయ స్థలాన్ని కూడా ఆప్టిమైజ్ చేస్తుంది.



## వాణిజ్యం

## వొడాఫోన్‌లో 11వేల మంది ఇంటికి..


**ముంబై, మే 16:** అంతర్జాతీయ కంపెనీలు వరుసగా ఉద్యోగాలకు కోతలు పెడుతున్నాయి. అమెజాన్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 18వేల మందిని తొలగించగా, మరో 9వేల మందిని కూడా ఇంటికి పంపించనున్నట్లు తాజాగా ప్రకటిం చింది. ఇందులో భారత్ నుంచే 500 మంది ఉన్నారు. దీనికి తోడు ఇప్పుడు బ్రిటిష్ టెలికం జెయింట్ వొడాఫోన్ కూడా 11వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. కంపెనీ షేరు ధర రెండు దశాబ్దాల కనిష్ట స్థాయికి పడిపోయిన సమయంలో ఈ నిర్ణయం వెలువడడం విశేషం. పోటీతత్వాన్ని పెంచుకునేం దుకు, కస్టమర్ల సేవల అనుభవాన్ని పెంచేందుకు పునర్ నిర్మాణంపై దృష్టిపెడతామని వొడాఫోన్ ప్రకటించింది. కంపెనీ వ్యయాలను పెద్ద మొత్తంలో తగ్గించుకోవడం ఉద్యోగుల తొలగింపునకు కారణంగా ఉంది. సులభంగా, చురుగ్గా సంస్థ నిర్మాణం ఉండాలని కోరుకుంటున్నట్లు వొడాఫోన్ నూతన సిఇఒ మార్గరిటా డెల్లా వల్లే తెలిపారు. ఆమె గత నెలలో వొడాఫోన్ కొత్త సిఇఒగా నియమితులయ్యారు. 'నా ప్రాధాన్యం కస్టమర్లు, సులభత్వరం, వృద్ధి. సంస్థను మరింత సరళంగా మార్చేస్తాం. సంక్లిష్టతలను తగ్గించి పోటీతత్వాన్ని పెంచుతాం. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడంపై వనరులను వినియోగిస్తాం అని ప్రకటించారు. 11వేల మందిని తొలగించడం అనేది వొడాఫోన్ చరిత్రలోనే అతిపెద్ద కోత కావడం విశేషం. వొడాఫోన్ నిర్ణయం భారత్‌లోని వొడాఫోన్ ఐడియా ఉద్యోగులపై ఎలాంటి ప్రభావం పడదు.



ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. భారత్‌లోని తనకున్న వివిధ వ్యాపారాల్లో 500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నివేదిక ప్రకారం తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్, మానవ వనరులు, సపోర్ట్ ఫంక్షన్ల నుంచి ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ తాజా తొలగింపులు మార్చి 2023లో చేసిన 9వేల ఉద్యోగాల కోత ప్రకటనలో భాగమని అమెజాన్ తెలిపినట్లు తెలిసింది. మార్చిలో అమెజాన్ తన క్లౌడ్ సేవలు, ప్రకటనలు, ట్విచ్ యూనిట్ల నుంచి మాంద్యం భయాల కారణంగా దాదాపు 9వేల ఉద్యోగాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత కంపెనీ సుమారు 18వేల మంది ఉద్యోగులను తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా కంపెనీ గణనీయమైన మొత్తంలో ఉద్యోగుల్ని తీసుకుంది. అయితే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థతో ఉద్యోగుల కోత తప్పలేదని కంపెనీ తెలిపింది. 'మేము నివసించే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థ, సమీప భవిష్యత్తులో ఉన్న అనిశ్చితి కారణంగా మేము మా ఖర్చులు, హెడ్‌కౌంట్‌లో మరింత క్రమబద్ధీకరించాలని ఎంచుకున్నాము' అని సిఇఒ ఆండీ జాస్సీ ఉద్యోగులకు జారీచేసిన మెమోలో పేర్కొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ సూచీలకు కొనుగోళ్ల మద్దతు దొరకలేదు. చివరికి సెన్సెక్స్ 413.24 పాయింట్లు క్షీణించి 61,932.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 131.95 పాయింట్లు నష్టపోయి 18,266.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.21 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్‌కంపెనీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్ ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నాలుగవ త్రైమాసికంలో వెసువియస్ ఇండియా ఫలితాలు ఇన్వెస్టర్లను మెప్పించడంతో మంగళవారం ఈ షేరు 20శాతానికిపైగా పెరిగి రూ.2,268.80 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుపై ఎంపిఎస్ లిమిటెడ్ రూ.20 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఈ షేరు 20శాతం ర్యాలీ తీసి 1082 రూపాయల వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.